
కూచిపూడి నాట్య విశిష్టత
రచన
డా. చింతా రామనాథం
BH.R.K.Sarma



కూచిపూడి




ప్రాచ్య సంస్కృతుల



ది. 2-10-93

# కూచిపూడి నాట్య విశిష్టత

గ్రంథ కర్త :
డా॥ చింతా రామనాథం, యం. ఎ., పిహెచ్. డి., డి. ఓ.,

వ్రాత ప్రతుల ప్రచురణ ప్రోత్సాహక పథము క్రింద తెలుగు విశ్వవిద్యాలయం వారిచే ఉత్తమ పరిశోధక గ్రంథంగా బహుమతి పొంది ప్రచురింపబడినది.

# కూచిపూడి నాట్య చరిత్రపుటలు

భారతదేశం భిన్న వేషభాషలు భిన్న శీతోష్ణస్థితి గతులకు నిలయమైనట్లుగనే భిన్న నాట్య సంప్రదాయాలకును నెలవైనది. వానిలో ఆంధ్రదేశములోని కూచిపూడి నాట్యం, తమిళనాడులోని భరతనాట్యం, కేరళలోని కథాకళి, మోహినీ ఆట్టం, మణిపురి, ఉత్తర హిందూస్థానములోని కథక్ నాట్య సంప్రదాయాలు ప్రసిద్ధమైనాయి. ఒకనాటి కూచిపూడి కుగ్రామం నేడు భారతదేశంలోనేకాక ప్రపంచంలోనే నాట్యానికి పేరు పొందింది. ఇట్టి ప్రఖ్యాత కూచిపూడి నాట్య సంప్రదాయానికి చరిత్రపుటల్లోగల స్థానాన్ని, పురాతనతత్వాన్ని తెలుపవలసియున్నది.

పైన పేర్కొనబడిన భారతదేశంలోని నాట్య సంప్రదాయాలన్నింటి లోను మిన్నయైనది ప్రాచీనమైనది కూచిపూడి నాట్యం. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా మొవ్వ మండలంలో ఉంది. కూచిపూడి గ్రామం పేరుతో ఈ నాట్య సంప్రదాయం రూపును సంతరించుకొంది. ప్రచారమైంది. ప్రవర్ధమానమైంది. ప్రపంచంలో పేరుపొందింది. కూచిపూడి నాట్యకళ ఆరుకోట్ల ఆంధ్రుల జాతీయ శాస్త్రీయ నాట్యకళగ భాసిల్లుతోంది. అసలు ఆంధ్రదేశంలో క్రీస్తు పూర్వమే నాట్యకళ ప్రచారంలో వున్నట్లు హాలుని 'గాథాసప్తశతి' తెలుపుతోంది.

భారతీయులకు తొలి లక్షణ గ్రంథము భరతముని "నాట్యశాస్త్రం". దీనిలో భరతుడు ఆంధ్రులు బహునృత్త, గీత, వాద్య ప్రియులని తెలిపినాడు. కూచిపూడి నాట్యానికి భరతుని నాట్యశాస్త్రంతో పాటు నందికేశ్వరుని అభినయ దర్పణం ఒక ప్రమాణ గ్రంథం. ఈ అభినయదర్పణపు ప్రతులు తెలుగు లిపిలో నుండుట యొక విశేషం. అసలీ నందికేశ్వరుడు ఆంధ్రుడని విశ్వసింప బడుచున్నాడు.

జాయప సేనాని క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందినవాడు. ఇతను 'నృత్త రత్నావళి' అను గ్రంథాన్ని రచించినాడు. ఆంధ్రుల నృత్య కళౌన్నత్యమునకు ఇది నికషోపలం. అంతేకాదు. అనేకమంది రాజులు సంగీత నృత్య గ్రంధాలను రచించారు. ఈ విధంగా ఆంధ్రదేశం నటరాజుకు అర్చన నొసగు ఆదిపీఠమై అలరారుతోంది.

ఆంధ్రదేశంలోని పాలంపేటలోని రామప్ప దేవాలయం, ఓరుగల్లు నందలి వేయిస్తంభాల గుడి బహునృత్త భంగిమలతో అలరారు తున్నవి. ఈ భంగిమలన్ని శాస్త్ర సమ్మతములే. రామప్ప దేవాలయంపై 'నాగిని' శిల్పం ఆనాటి నాట్యకళా వైభవానికొక మచ్చుతునక. అంతేకాదు. అమరావతి, ఘంటసాల, జగ్గయ్యపేట, గుడివాడలలో లభించిన బౌద్ధ స్థూపాలకు ఆంధ్రుల నాట్య కళకు అవినాభావ సంబంధం ఉన్నది. అంతేకాదు ఇవి లక్షణములకు లక్ష్యములుగ నుండుట ఒక విశేషం.

ఇక ప్రకృతమైన కూచిపూడి నాట్య చరిత్ర గురించి ముచ్చటిస్తాను. భౌగోళికముగ కూచిపూడి ప్రస్తుతం కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలంలో ఉన్నది. ఇది కృష్ణా మండలానికి ముఖ్య పట్టణమైన మచిలీపట్టణానికి సుమారు ఇరవై రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇందు సుమారు ఒక వంద బ్రహ్మణ కుటుంబాలున్నాయి. బ్రాహ్మణులు నివసించు గ్రామం కావున నిది అగ్రహారమైంది. ఈ బ్రాహ్మణులందరు వెలనాటి వైదికశాఖకు చెందినవారే. వీరు వేదాధ్యయనపరులు నిష్ఠాగరిష్ఠులు. ఈ గ్రామమునందు సుమారు ఇరవై ముప్పై ఇండ్ల పేర్లుగల వారుండేవారు. వీరిలో భాగవతులవారు ప్రధానంగా పేర్కొనదగినవారు. నేటికి ఈ అగ్రహారంలో వీరిదే అగ్ర తాంబూలం. ఈ 'భాగవతుల' వారికే 'బాగోతుల' వారనియు వ్యవహారం కలదు. 'భాగోతుల బుచ్చిగాడు' ఈ వంశానికి చెందినవాడే. 18వ శతాబ్దంలోని కూచిమంచి జగ్గకవి 'చంద్రరేఖా విలాసం'లో "ఆడు భాగవతుని జూడ గడ్డము, మూతి నున్నగా గొరిగించుకొన్న వాడు." పేర్కొన్నాడు. ఈ శతాబ్దం వాడే తురగా రామకవి 'భాగోతుల బుచ్చిగానిని' స్త్రీ పాత్రధారునిగా పేర్కొన్నాడు. దీనినిబట్టి భాగవతులు స్త్రీ భూమికలను నిర్వహించుటలో ప్రసిద్ధులుగనున్నారు. ఈ భాగవతులవారి తొల్లింటిపేరు సువాణంవారు. వీరు భారత భాగవత రామాయణాది ఇతివృత్తాలుకల రచనలను నాట్యీకరించి ప్రదర్శించుటచే భాగవతులైరి. ఆనాడీ రచనలు సంస్కృతము నుండుట వేరొక విశేషం. ఈ భాగవతులు నివశించు గ్రామమగుటచే కూచిపూడియే భాగవతుల కూచిపూడి అయింది.

ఈ భాగవతులనేది పౌరుషనామమైంది. ఇంకా ఈ గ్రామమందున్న మిగిలినవారి యింటిపేర్లు :-

| | | | |
|---|---|---|---|
| యేలేశ్వరపువారు, | హరివారు, | మహంకాళివారు | పోలేపెద్దివారు |
| వల్లభజోస్యులవారు | పసుమర్తివారు | వేమువారు | వేదాంతంవారు |
| పెద్దిభట్లవారు | జోస్యులవారు | బొక్కావారు | దర్భావారు |
| వెంపటివారు | మానేకిన్నివారు | బీరకాయలవారు | చింతావారు |
| ఇంగువవారు | అయాచితులవారు | చల్లావారు | తూములూరివారు |
| తాడేపల్లివారు | సోమయాజులవారు | కాశీభట్లవారు | జొన్నలగడ్డవారు |
| నిమ్మగడ్డవారు | పిల్లలమఱ్ఱివారు | | |

కూచిపూడి నాట్య కళారాధకులలో లభించినంతవరకు వంశ వృక్షములను అనుబంధములలో నిచ్చితిని

కూచిపూడి గ్రామంలో పూర్వమొక వేణుగోపాల స్వామి ఆలయముండేది. అది శిథిలమై భూగర్భంలో కలిసి పోయింది. 1958లో శ్రీ పెనుమూడి సత్యనారాయణగారు తమ స్థలాన్ని త్రవ్వుచుండగా వేణుగోపాలస్వామి విగ్రహం లభించింది. దానిని వారు శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రంవారికిచ్చారు. వారు దానిని పదిలపరిచారు.

ప్రస్తుత మొక శివాలయమున్నది. ఈ ఆలయమందలి ఆరాధ్యదైవం బాలాత్రిపుర సుందరీ సహిత రామలింగేశ్వర స్వామి. స్వామి వారి కభిముఖంగా దాసాంజనేయ స్వామి ప్రతిష్ఠింపబడిరి. అయ్యవారికి దక్షిణ భాగాన వీరభద్రస్వామి అమ్మవారికి వామభాగాన నవగ్రహములు కలవు.

దేవాలయము తూర్పుముఖంగా ఉంది. దేవాలయానికి వెనుక భాగమున నొక తటాకం ఉంది. దక్షిణమున నొక మంచినీటి బావి కలదు. గ్రామానికి దక్షిణ దిశన పసుమర్తి వారి చెరువు, పశ్చిమదిశ పొలిమేరలో వెంపటివారి చెరువు కలవు. శ్రీ రామలింగేశ్వర స్వామివారి పేర ఆలయమునకు చేరువలో నొక ధర్మ సత్రం; దాని పైభాగాన ఒక గ్రంధాలయం కలవు. ఈ గ్రంథాలయ భవనానికి చల్లపల్లి జమీందారులు శ్రీమంతు రాజాయార్లగడ్డ శివరామ ప్రసాద్‌గారు భూరి విరాళ మొసంగిరి. 1960లో కూచిపూడి నాట్యకళ నభ్యసించుటకు శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం నిర్మించబడింది. అందు కూచిపూడి నాట్యం, సంగీతం, సంస్కృతం అధ్యయన విషయాలు.

ఆంధ్రదేశంలోని పాలంపేటలోని రామప్ప దేవాలయం, ఓరుగల్లు నందలి వేయిస్తంభాల గుడి బహునృత్త భంగిమలతో అలరారు తున్నవి. ఈ భంగిమలన్ని శాస్త్ర సమ్మతములే. రామప్ప దేవాలయంపై 'నాగిని' శిల్పం ఆనాటి నాట్యకళా వైభవానికొక మచ్చుతునక. అంతేకాదు. అమరావతి, ఘంటసాల, జగ్గయ్యపేట, గుడివాడలలో లభించిన బౌద్ధ స్థూపాలకు ఆంధ్రుల నాట్య కళకు అవినాభావ సంబంధం ఉన్నది. అంతేకాదు ఇవి లక్షణములకు లక్ష్యములుగ నుండుట ఒక విశేషం.

ఇక ప్రకృతమైన కూచిపూడి నాట్య చరిత్ర గురించి ముచ్చటిస్తాను. భౌగోళికముగ కూచిపూడి ప్రస్తుతం కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలంలో ఉన్నది. ఇది కృష్ణా మండలానికి ముఖ్య పట్టణమైన మచిలీపట్టణానికి సుమారు ఇరవై రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇందు సుమారు ఒక వంద బ్రహ్మణ కుటుంబాలున్నాయి. బ్రాహ్మణులు నివసించు గ్రామం కావున నిది అగ్రహారమైంది. ఈ బ్రాహ్మణులందరు వెలనాటి వైదికశాఖకు చెందినవారే. వీరు వేదాధ్యయనపరులు నిష్ఠాగరిష్ఠులు. ఈ గ్రామమునందు సుమారు ఇరవై ముప్పై ఇండ్ల పేర్లుగల వారుండేవారు. వీరిలో భాగవతులవారు ప్రధానంగా పేర్కొనదగినవారు. నేటికి ఈ అగ్రహారంలో వీరిదే అగ్ర తాంబూలం. ఈ 'భాగవతుల' వారికే 'బాగోతుల' వారనియు వ్యవహారం కలదు. 'భాగోతుల బుచ్చిగాడు' ఈ వంశానికి చెందినవాడే. 18వ శతాబ్దంలోని కూచిమంచి జగ్గకవి 'చంద్రరేఖా విలాసం'లో "ఆడు భాగవతుని జూడ గడ్డము, మూతి నున్నగా గొరిగించుకొన్న వాడు." పేర్కొన్నాడు. ఈ శతాబ్దం వాడే తురగా రామకవి 'భాగోతుల బుచ్చిగానిని' స్త్రీ పాత్రధారునిగా పేర్కొన్నాడు. దీనినిబట్టి భాగవతులు స్త్రీ భూమికలను నిర్వహించుటలో ప్రసిద్ధులుగనున్నారు. ఈ భాగవతులవారి తొల్లింటిపేరు సువాణంవారు. వీరు భారత భాగవత రామాయణాది ఇతివృత్తాలుకల రచనలను నాట్యీకరించి ప్రదర్శించుటచే భాగవతులైరి. ఆనాడీ రచనలు సంస్కృతము నుండుట వేరొక విశేషం. ఈ భాగవతులు నివశించు గ్రామమగుటచే కూచిపూడియే భాగవతుల కూచిపూడి అయింది.

ఈ భాగవతులనేది పౌరుషనామమైంది. ఇంకా ఈ గ్రామమందున్న మిగిలినవారి యింటిపేర్లు :-

| | | | |
|---|---|---|---|
| యేలేశ్వరపువారు, | హరివారు, | మహంకాళివారు | పోలేపెద్దివారు |
| వల్లభజోస్యులవారు | పసుమర్తివారు | వేమువారు | వేదాంతంవారు |
| పెద్దిభట్లవారు | జోస్యులవారు | బొక్కావారు | దర్భావారు |
| వెంపటివారు | మానేకిన్నివారు | బీరకాయలవారు | చింతావారు |
| ఇంగువవారు | అయాచితులవారు | చల్లావారు | తూములూరివారు |
| తాడేపల్లివారు | సోమయాజులవారు | కాశీభట్లవారు | జొన్నలగడ్డవారు |
| నిమ్మగడ్డవారు | పిల్లలమఱ్ఱివారు | | |

కూచిపూడి నాట్య కళారాధకులలో లభించినంతవరకు వంశవృక్షములను అనుబంధములలో నిచ్చితిని

కూచిపూడి గ్రామంలో పూర్వమొక వేణుగోపాల స్వామి ఆలయముండేది. అది శిథిలమై భూగర్భంలో కలిసి పోయింది. 1958లో శ్రీ పెనుమూడి సత్యనారాయణగారు తమ స్థలాన్ని త్రవ్వుచుండగా వేణుగోపాలస్వామి విగ్రహం లభించింది. దానిని వారు శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రంవారికిచ్చారు. వారు దానిని పదిలపరిచారు.

ప్రస్తుత మొక శివాలయమున్నది. ఈ ఆలయమందలి ఆరాధ్యదైవం బాలాత్రిపుర సుందరీ సహిత రామలింగేశ్వర స్వామి. స్వామి వారి కభిముఖంగా దాసాంజనేయ స్వామి ప్రతిష్ఠింపబడిరి. అయ్యవారికి దక్షిణ భాగాన వీరభద్రస్వామి అమ్మవారికి వామభాగాన నవగ్రహములు కలవు.

దేవాలయము తూర్పుముఖంగా ఉంది. దేవాలయానికి వెనుక భాగమున నొక తటాకం ఉంది. దక్షిణమున నొక మంచినీటి బావి కలదు. గ్రామానికి దక్షిణ దిశన పసుమర్తి వారి చెరువు, పశ్చిమదిశ పొలిమేరలో వెంపటివారి చెరువు కలవు. శ్రీ రామలింగేశ్వర స్వామివారి పేర ఆలయమునకు చేరువలో నొక ధర్మ సత్రం; దాని పైభాగాన ఒక గ్రంథాలయం కలవు. ఈ గ్రంథాలయ భవనానికి చల్లపల్లి జమీందారులు శ్రీమంతు రాజాయార్లగడ్డ శివరామ ప్రసాద్‌గారు భూరి విరాళ మొసంగిరి. 1960లో కూచిపూడి నాట్యకళ నభ్యసించుటకు శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం నిర్మించబడింది. అందు కూచిపూడి నాట్యం, సంగీతం, సంస్కృతం అధ్యయన విషయాలు.

శ్రీ బొక్కా కుమారస్వామిగారు స్వరరచనచేసిన క్షేత్రయ్య పదములు గ్రంథమున 'గ్రంథపరిచయ' వాక్యాలలో శ్రీ ముక్తేవి రాధాకృష్ణ ప్రసాద్ 'కూచెన్నపూడి'[1] యని పేర్కొనినారు.

ఇక 'కూచిపూడి' నామాన్నిగూర్చి భాషా విషయకంగా చూస్తే - అసలు 'కూచి' అనగా చిన్నది అని అర్థం. 'పూడి' 'పూండి' శబ్దభావం. 'పూడి' పాటిమన్నుగల ప్రాంతానికి వ్యవహృతం. సామాన్యంగా 'కూచి' పూర్వం 'పెద్దది' ఒకటి ఉంటుంది. కూచిపూడి ముందుగానే 'పెదపూడి' అను గ్రామం కలదు. ఈ రెండు గ్రామాలు ఇంచుమించుగ కలిసి ఉంటాయి. గుంటూరు జిల్లాలోను 'కూచిపూడి' 'పెదపూడు'లు కలవు. కృష్ణా మండలము నందే 'కురు - మద్దాలి, 'పెద్ద - మద్దాలి' కలవు. 'కురు' అనగా చిన్నది, 'పెద' అనగా పెద్దది అని అర్థం. అంతేకాదు. చిరుశబ్దంకూడ చిన్నదను అర్థంలో వ్యవహృతం. ఈ మండలంలోనే. (చిఱు + ఊర్పు) = చిట్టూర్పు అను గ్రామం కలదు. పేరుకు తగినట్లు ఇదియు చిన్న గ్రామమే. దీనిని బట్టి చూచిన కూచిపూడి, కుచేలపురం, కుశీలవపురి, కూచెన్నపూడి కాక 'కూచిపూడి' అని ఉండుటయే ఉచితం ఇది భాషా శాస్త్రవేత్తల కభిమతం.

మాచుపల్లి కైఫీయత్తు (క్రీ.శ. 1505 - 1509) నందు కూచిపూడి యని పేర్కొనబడుట గమనార్హం. అబుల్ హసన్ తానాషా ఒసంగిన అగ్రహారపు ఫర్మానాలో 'కూచిపూడి' అనియే పేర్కొనబడినది. ఈ విషయమును ఆ ఫర్మానాను చూచిన శ్రీ మహాకాళి లక్ష్మీనరసింహశాస్త్రిగారు తెల్పిరి. వీరు సహస్రమాసాధిక వృద్ధులు.

కూచిపూడివారి అంబ ప్రార్థన అందు[2]

"..... మూడు మూర్తులకు మూలమైన

'కూచిపూడి'లో వెలసిన బాలపరాకు...." అని కూచిపూడి భాగవతుల పగటి వేషములలోని శారదవేషంలో[3]

---

1. క్షేత్రయ్య పదములు - శ్రీ బొక్కా కుమారస్వామి
2. కూచిపూడివారి అంబ ప్రార్థన.
3. శారద వేషం - కూచిపూడి భాగవతుల పగటి వేషం.

"..... 'మాది కూచిపూడి' అగ్రహారం....." అని శ్రీ సిద్ధేంద్రుని భామా కలాప పూరణకర్త శ్రీ వేదాంతం పార్వతీశం తమ పూరణలో

కం॥ "శ్రీ సిద్ధేంద్ర మనః ప్రియ
భాసుర నాట్యాధినేత భామకలాపా
భ్యాసాది "కూచిపూడి"ని
వాసా శ్రీ రాజగోపబాలా కృష్ణా" [1]

శ్రీ మహాకాళి లక్ష్మీనరసింహశాస్త్రి విరచితమైన "అర్ధనారీశ్వర" అందు

తే.గీ. "పుడమిజెన్నొందు 'శ్రీ కూచిపూడి' పురని
వాసు, బాలాత్రిపుర సుందరీ సమేత
రామలింగేశ్వరస్వామి! రహిభజింతు
లీకృతికి సార్థకతను గల్పించుకొఱకు" [2] అని పేర్కొనెను.

---

1 కూచిపూడివారి భామా కలాపం - శ్రీ వేదాంతం పార్వతీశం.

2 అర్ధనారీశ్వర - శ్రీ మహాకాళి లక్ష్మీనరసింహశాస్త్రి.

# కూచిపూడి నాట్యకళ - ప్రాచీనత

"..... Further a critical Examination of the elaborate description of the various types of Dances given by Palkuriki Somanatha in 'Pandi-taradhya Charitra' shows that an indigneous system of the art was prevalent in Andhra country during the Kakateeya period - the 12th and 13th centuries....

It can therefore, be safely assumed that a tradition of classical dance flourished at Kuchipudi during this period." [1]

దీనిని పరిశీలిస్తే కూచిపూడి నాట్యం 12, 13 శతాబ్దాలకే అభివృద్ధి యందున్నట్లు తెలుస్తోంది. కాని ఇందులకు వారే ఆధారాలు చూచి వ్రాశారో తెలుపలేదు. మనకా ఆధారాలు అలభ్యాలు.

".... విజయనగర సామ్రాజ్యములో వీధి నాటక ప్రదర్శనమును తాను చూచినానని క్రీ.శ. 1443లో హిందూదేశమునకు రాయబారిగా వచ్చిన అబ్దుల్ రజాక్ "ఇలియట్సు - ఇండియా" అను పుస్తకము నాల్గవ సంపుటములో వ్రాసి యున్నాడు...."[2]

ఈ వీధి నాటక ప్రదర్శన కూచిపూడి భాగవతులదేనని అస్మదాదుల అభిప్రాయం.

కాని, ఈ గ్రామ ప్రస్తకి మాచుపల్లి కైఫియత్ నందు ప్రధమంగా యిట్లు పేర్కొనబడింది. ఇదియే కూచిపూడి చరిత్రకు లభించిన ప్రధమాధారం.

కూచిపూడివారు క్రీ. శ. 1505 - 1509 వరకు పరిపాలించిన విజయనగర ప్రభువు వీర నరసింహరాయలు సమక్షంలో ఒక కేళికను ప్రదర్శించినట్లు స్పష్టమౌతోంది. మాచుపల్లి కైఫియత్తులోని కొంతభాగమును డాక్టరు శ్రీ నేలటూరి వెంకట రమణయ్యగారు తమ విజయనగర సామ్రాజ్యపు మూడవ రాజవంశచరిత్రకు ఒక అనుబంధముగ జేర్చిరి.

(Studies in the History of the third Dynasty of VIJAYANAGARA - P.P. H. 62-63)

---

1. కూచిపూడి నాట్య సదస్సు ఉత్సవ సంచిక 1959 శ్రీ విస్సా అప్పారావు.

2. కృష్ణా స్రవంతి - దీవి నరసింహాచార్యులు.

"ఆయన(సంబెట గురువ రాజు) చాలా దినములు జీవించి ప్రభుత్వము చేసినందున ఆయనను తాత గురవరాజని చెప్పుకునేవారు... ఆ గురువరాజు ప్రభుత్వములో ప్రజలకు అతిదారుణ శిక్ష చేయిస్తూ వుండే వారు. ప్రజలవద్ద ద్రవ్య ఆకర్షణ చేసే యెడల త్వరగా సొమ్ము యివ్వకపోతే స్త్రీలను తీసుకవచ్చి స్తనాలకు చిరుతలు పట్టించేవారు.

ఆలాగంటి దినములలో వినుకొండ తట్టున కూచిపూడి అనే గ్రామంనుంచి బ్రాహ్మణులు భాగవతులు అనే వేషధారులు కీర్తన నిమిత్తమై యీ స్థలమునకు (మాచుపల్లికి దక్షిణ భాగమందలి కోటకు) వచ్చి వుండి సంబెట గురువరాజుగారియొక్క దారుణ ప్రభుత్వం చూచి యిక్కడి నుండి లేచిపోయి విద్యానగరమునకు పోయి అక్కడ వీర నరసింహరాయలు రాజ్యపాలనము చేస్తూ వుండగా భాగివతులు దర్శనం అయి కేళిక(ఆట) అడుగగా శలవు యిచ్చినారు. కూచిపూడి మేళం వాండ్లు చాలా విద్యావంతులని ప్రసిద్ధిగా వినికిడి వున్నందున రాయలువారు స్త్రీలు సహా చూడవలెనని నగర్లవద్ద దివాణములో కీర్తనకు శలవు యిచ్చినారు. అక్కడ కీర్తన వినికిడి చేసేటప్పుడు సంబెట గురువరాజు వేషం వేసికొని ఒకడు యిద్దరు బంట్రోతుల వేషం వేసుకొని సంబెట గురువరాజు వలెనే ఆ వేషగాడు కూర్చుండి రాయలు సమక్షమందు ఆ స్త్రీ యొక్క స్తనాలకు చిరుతలు పట్టించి సొమ్ము యివ్వమని తహశీలు చేసినట్లు వినికి చేసినారు.

అప్పుడు రాయలువారు చూచి అది ఏమి అని అడుగగా ముఖస్తులయినవారు భాగవతుల ముఖతా ఆ వర్తమానము తెలిసి సిద్ధవటం సీమలో సంబెట గురువరాజు అనే ఆయన ప్రజలవద్ద నుంచి ద్రవ్యాకర్షణచేసే యెడల స్త్రీలను తీసుకపోయి యీ విధముగనే తహశీలు చేస్తున్నారు. కనుక యేలినవారికి తేటపడేటందుకై యీ ప్రకారం వేషములు కట్టి వినికి చేసినారని విన్నపం చేయగా చాలా తీక్షణంచేసి మరునాడు ఉదయమందు ఆ సంగతి తిరుగా జ్ఞాపకం సేయమని ముఖస్థులైన వారికి ఆజ్ఞనిచ్చినారు. ఆ రాత్రి కీర్తన ఆసాంతమయిన వెనుక తెల్లవారిన పిమ్మట రాయలువారు. కాలోచిత కృత్యములు తీర్చుకొని ఆస్థానమునకు వచ్చి పేరోలగమున నుండి తమవద్ద కార్యభారకులు వచ్చి సంబెట గురువరాజుగారి వర్తమానం జ్ఞాపకం చేయగా విని ప్రధానులను సేనా నాయకులను పిలిపించి యుహిమంకు (ఒక ముఖ్య కార్యమునకు) సైన్యము

సిద్ధము చేయించవలసినదని శెలవు యివ్వగా ఆస్థాన పంజరములో చిలుక జయం జయం జయం అని మూడు సార్లు పలికనది. ఆ పలుకులు మహారాజు విని యిదే మనకు శకునము. అని అప్పుడే పేసుఖానే బయట వేయించి, కోట పశ్చిమ ద్వారము వెలుపల భానుజండా వేయించి శిబ్బందీబట్టు వాడాలుగ చేయించి సైన్యంయావత్తుకు ఖర్చు వెచ్చములకు యిప్పించి ఆముహిముకు, రాయల కొమారుడు అనిపించుకొనివున్న యిసుమాలు ఖానుడనే తురక సర్దారుడుగా మొకర్రరు (నిర్ణయము) చేసి అతనిని పిలిపించి సమక్షమందు వలసిన బుద్ధిమతులు శలవు యిచ్చి, తాంబూలం యివ్వగా ఆ సరదారుడు తాంబూలం అందుకొని, సంబెట గురువరాజు తలతెస్తున్నానని ప్రతిజ్ఞ పలికి, సైన్యమును, వెంటబెట్టుక వచ్చి గురువరాజుగారు ఉన్న కోటకు పశ్చిమ వైపున వున్న బండ్ల కనమ మీద లడాయి చేసి, కనుమపై వున్న చౌకి విరగ బొడిచి, కనుమపారు అయివచ్చి కోటకు పశ్చిమ భాగమందు దిగివుండి, ఆ దినం రాత్రి కోటకు పశ్చిమవైపున వున్న గుండ్ల కట్ట అనే సన్నకొండమీదను దమదమాలు యెత్తి, మొహర్జాలు (ఫిరింగిపెట్టేదిబ్బ) ఖాయంచేసి, కోట మీద లడాయి సురువు చేసినంతట శక్తివున్నంత మట్టుకు కోటలో నుంచిన్నీ, వేటు వారు జవాబు యిచ్చినారు. అంతట కోటలోని భావు చేయలేక కౌలుమీద(అభ యంపొంది) కోట యివ్వగా అప్పుడా గురువరాజును పట్టుకొని తల తీసుకొని పోయినారు. కోటలో స్త్రీలు, బాలురు అందరు దేహత్యాగము చేసినారు." [1]

ఈ కైఫీయత్తును పరిశీలిస్తే క్రీ.శ. 1505కు పూర్వమే కూచిపూడి భాగవతులు భరత విద్యా దురంధరులుగ ప్రసిద్ధికెక్కినట్లు విదితమౌతోంది. వీరు తమ నాట్యకళను సాధనంగా చేసికొని ఒక సాంఘిక ప్రయోజనాన్ని సాధించారు. వీరికి పూర్వమే పాల్కురికి సోమనాథుడు కవిత్వాన్ని శైవమత ప్రచారానికి సాధనంగా ఉపయోగించుకొన్నాడుగదా! కనుక లలిత కళలు లౌకికాలౌకిక ఆనందదాయకాలని మరొకసారి ఋజువైంది.

వీర నరసింహరాయల తరువాత సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీ కృష్ణదేవరాయలు క్రీ. శ. 1509 ఉత్తరార్థంలో విజయనగర సామ్రాజ్యాధిపతి అయినాడు.

---

1. మాచుపల్లి కైఫీయత్తు

క్రీ. శ. 15, 16 శతాబ్దములలో శ్రీ కృష్ణదేవరాయలవారు తాను శ్రీకాకుళమునకు వచ్చినపుడు యీ కూచిపూడివారి నాట్య నాటక కళల కచ్చెరువంది తనతో కొంతమంది విద్వాంసులను తీసికొనివెళ్ళి హంపీలో నొక రంగస్థలమును నిర్మాణము చేయించి నాటకము లాడించు చుండేడివారని హంపీ చరిత్రయందు పేర్కొనబడి యున్నది."[1]

"విజయనగర సామ్రాజ్యమున శ్రీ కృష్ణదేవరాయలు కాలమున కూచిపూడి భాగవతులక్కడకు పోయి ఆ రాజుచే సత్కరింప బడినట్లు 'తాయికొండ' నాటక ప్రదర్శనమునకై చేయబడిన దాన శాసనము కూడ వెలుపుచున్నది."[2]

వీనిని చూస్తే శ్రీకృష్ణ దేవరాయలు కూచిపూడి భాగవతుల నాట్య కళాకౌశలాన్ని తిలకించినట్లు స్పష్టమౌతోంది. అందువలననే కాబోలు ఈతను తన 'ఆముక్తమాల్యద'లో విష్ణుచిత్తుని సాగనంపవచ్చిన పాండ్యనగరి దొరలు విల్లుపుత్తూరులో

మ॥ ఉలుపాల్పట్టిన యిండ్ల మజ్జన నృపార్హోదార భుక్తి క్రియోజ్జ్వలులై,
రేహరి కొల్యునన్ వివిధ లాస్య స్పర్ధి సుభ్రూభుకుంసుల వాదుల్ సరిజేర్చి పుచ్చి,
మణి వాసా భూషణ గ్రామముల్ జలజాతాక్షునకున్ సమర్పణము నిష్ఠంజేసి,
యవ్వేకువన్.

ఈ పద్యంలో 'భ్రుకుంసులు' అనే పదం ప్రయోగించాడు.

భ్రుకుంసులు : స్త్రీవేషములు వేసి ఆడేడు పురుషులు (శబ్దరత్నాకరము)

ఈ స్త్రీ వేషాలు వేసి ఆడే పురుషులు కూచిపూడి భాగవతులై ఉండుటకు అవకాశం వుంది.

కర్ణాటాంధ్రక్షమా వల్లభుడు, సంగీత సారస్వత ప్రియుడు భాషాపాషాణ దురంధరుడు, మూరు రాయడ గండాది బిరుదాంచితుడు, తిరుమలాంబ మనోవల్లభుడు, అష్టదిగ్గజకవి భూషితుడు, మహేంద్ర సార్వభౌముడు అయిన శ్రీకృష్ణదేవరాయలను రసమయ జగత్తునకు గొంపోయిన కొద్దిమంది కూచిపూడి కళాకారులలో కేశవభట్టు ఒకడు. అంతేకాదు. రాయలచే ఘనముగ సన్మానింపబడినాడు.

---

1. కృష్ణాస్రవంతి – శ్రీ దీవి నరసింహాచార్యులు
2. *Andhra Dramatic Art P.P.- 32 Sri S. Rama Krishna Sastry.*

"ఒక భటుడు ప్రవేశించెను. సభాస్తారులెల్ల నతనివైపే చూచుచుండిరి. వినయ వినమితాంగుడై "దేవా! గోదావరి నివాసియట, ఒక బ్రాహ్మణుడు సభా ప్రవేశ మర్థించుచున్నాడు. దేవరవారి యాజ్ఞ" అని భటుడనగా "వెంటనే ప్రవేశపెట్టు" మని రాయలనెను. సేవకుడు వెళ్లి ఆ బ్రాహ్మణుని సభలోనికి బ్రవేశపెట్టెను.

రాయలా బ్రాహ్మణునకు మోకరిల్లి యుచితాసనాసీనుని గావించి, మహానుభావా! తమ నివాస స్థలమెద్ది? తమకేయే విద్యలభ్యస్తములు? తమ రాకకు గల కారణమేమి?" అని ప్రశ్నించెను.

దివ్య తేజోద్దీప్తమైన యా బ్రాహ్మణుని ముఖము, స్ఫురద్రూపము, సభ్యులను కలవర పెట్టెను. పండితులు, కవులు, గాయకులు ఆతని గూర్చి తెలిసికొనుటకు ఆతురపడుచుండిరి ఆ బ్రాహ్మణుడు నమస్కరించి ఆంధ్ర సార్వభౌమ నేను గోదావరీ ప్రాంతమునందుగల ముంగొండ నివాసిని రాజుల దర్శించుచు తమ దర్శనార్థమై వచ్చినాడను. మీ యాస్థానము కళలకు కాణాచి. పండితాదరమునకు ప్రసిద్ధి. నేను శాస్త్రోక్తమైన నాట్య సంగీతముల గొంతవరకు బేరెన్నికగన్న విద్వాంసుడను. నా కళాకౌశలము జూడ వేడికోలు అనుగ్రహింపుడు. అని వినయ విధేయతలు పలుకుల దళుకొత్త బ్రార్థించెను. "అంతట మహాభాగ్యము కలిగినందులకు మేమెంతయో సంతోషించుచున్నాము. ఎదురుగనున్న ప్రదర్శనశాలలో వేషాది పరికరములన్నవి. తామందు బ్రవేశించి, త్వరలో మా కనులపండువుగావింతురని తలంతును" అని కృష్ణదేవరాయులు పలికెను. ఒక సేవకుడా బ్రాహ్మణుని ప్రదర్శనశాలలోనికి గొనిపోయెను.

+ + +

యవనిక తొలగింప బడినది. రాధ వేషము జయదేవుని గీత గోవిందములోని యష్టపదితో నాట్యము ప్రారంభమైనది. ఆ కనుల కదలికలో, పెదవుల వణకులో, శిరఃకంపనములో ముఖములో ప్రతిఫలించు హావ భావములలో, హస్తసంకేతములలో పాదముల లయా ప్రస్తారములలో నద్భుత నాట్య కళా ప్రభావము ముప్పిరిగొన్నది. భరతుని శాస్త్రమున కీతడే వ్యాఖ్యాతయని చెప్ప దగినట్లు శాస్త్రోక్త నాట్య భంగిమ లాయనలో సాక్షాత్కరించినవి. సభ్యులు శృంగార రసములో నైక్యమైనారు.

కొంతకాలము యవనికజారి, మరల యెత్తబడినది ఆ భయంకరాకారమే రసావిర్భావము కలిగించినదనవచ్చును. అది కలి తాండవము. హాహాకారములు సభలో సంచలనము కలిగించినవి. కలిలో కనుపించు హింస, దౌర్జన్యము, మాయ ద్వేషాదులా నృత్యములో ప్రస్ఫుటించు చుండెను. చూపఱ శరీరములు పులకరించినవి అద్భుత రసమందరిని ముగ్ధులను గావించెను. అంతఃపుర కాంతలవెంబడి జూడవచ్చిన శిశువు లాభయంకరా కారమున కాక్రందించిరి. రాయలు ముక్కు మీద వ్రేలిడుకొనే. యవనికజారుట తోడనే సభలో మరల కలకలములు.

శ్రీకృష్ణ దేవరాయలు నటుని సన్మానింప నాయత్తపఱచెను. కొన్ని నిముసములలో నా బ్రాహ్మణుడు యథాపూర్వ వేషమున రాయల సన్నిధి కేతెంచుచుండగా నెదురేగి యభినందన మాచరించి, తన సింహాసనము చెంతకు దీసికొని పోయి కూర్చుండబెట్టి "నాట్య కళాధురీణా! నేటికి నా జన్మధన్యమైనది. ఇట్టి నాట్యము నా జీవితములో నదృష్టపూర్వము మీ గ్రామమును మీ వంశపారం పర్యముగ ననుభవించుటకు నగ్రహార మొసంగితిని. అంతకన్న నుత్తమ బహుమానమీయవలయునని నా తలంపు. రాయచూరు దుర్గ విజయానంతరము ప్రజలు నాకొసగిన వీర కంకణమును తమకు బహూకరించుచున్నాను. ఇయ్యది నవరత్న ఖచితము. స్వీకరించి నా కళా ప్రియత్వమును సార్థకముగావింపుడు." అని తన చేతనున్న కంకణము నొసంగెను. ఆ బ్రాహ్మణుడు సంతోషితాంత రంగుడై "తను కళాపోషకత్వము యుగ యుగముల కాదర్శమగు గాక! నన్ను బహూకరించవలసిన దాని కంటే నెక్కువగనే బహూకరించితిరి. అంతియె చాలు తమవంటి మహారాజులే లేకున్న నాంధ్రదేశములో కళాసంపదకు నిలువ నీడయుండునా? సమస్త కళలు మీ ఆదరాభిమానములచేతనే దిన దినాభివృద్ధి నొందుచున్నవి. మహాప్రసాదము." అని వీరకంకణము కన్నులకొత్తుకొనెను. "నేటికి సభ సమాప్తమైనది" అని రాయలనగా సభ్యులెల్ల రుత్థితులై యా బ్రాహ్మణుని వైపు తదేక దృష్టితో జూచుచు వెళ్లిపోయిరి.

+ + +

రాయలు కేశవ భట్టున కొసంగిన అగ్రహారమును గూర్చిన రాజశాసన పత్రమును నా యుద్యోగి నిట్లు చదివెను.

"మహారు రాయర గండాది బిరుదాంకితుడు, నాంధ్ర కర్ణాటసామ్రాజ్య సార్వభౌముడు, కళాప్రియుడునైన శ్రీకృష్ణదేవరాయలుం గారు ముంగొండలోని సమస్త ప్రజానీకమునకును జేయు విజ్ఞాపన మేమనగా మీ గ్రామములో జన్మించి, భరత నాట్యమున నఖండ ప్రావీణ్యమును సంపాదించి మా ఆస్థానమునకేతెంచి, తమ కళాకౌశల్యముచే మమ్ముల నానందింపజేసి మా మెప్పును బొందిన కేశవభట్టునకు ముంగొండ గ్రామమును సర్వాధికారములననుభవించుటకు నగ్రహారముగా నొసంగుచున్నాను. ప్రజలీ శాసనము నతిక్రమింప గూడదని రాయలుంగారి యభిప్రాయము.

కేశవభట్టు, మహాలక్ష్మి అను పుణ్యదంపతుల నోముల ఫలముపేరు భట్టు. పేరుభట్టు శ్రీ లక్ష్మలకడుపు పంటయే జగన్నాథ పండిత రాయలు"[1]

ఈ ఆధారమునుజూచి శ్రీ పి. యస్. ఆర్. అప్పారావుగారు తమ తెలుగు నాటక వికాసమున జగన్నాథ పండితరాయల తాత కేశవభట్టు కూచిపూడి నాట్యవేత్త అనియు కృష్ణరాయలను మెప్పించి 'ముంగొండ' అనెడి గ్రామమును అగ్రహారముగా పొందెననియు ఒక గాథ కలదట."[2]

"వేములవాడ భీమకవి శాపముచే రాజ కళింగ గంగు రాజ్యభ్రష్టుడై తిరుగాడుచు తిరిగి శాపవిముక్తిని బొందిన తరువాత పరరాజులను జయించుటకై కూచిపూడి భాగవతులతో కలిసి "కళింగ గంగు రాజ్యచ్యుతి" యను నాటకము నాడి తిరిగి వేషధారణలో నున్న కళింగ గంగే శత్రురాజును సంహరించి రాజ్యమును చేసికొనినట్లు చరిత్రలు చెప్పుచున్నవి."

---

1. *వీరకంకణము.*

2. *తెలుగు నాటక వికాసము - పుట - 117 శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు.*

# కూచిపూడి కళాకారుల వలస

క్రీ. శ. 1565లో వచ్చిన తళ్లికోట యుద్ధానంతరం విజయనగర సామ్రాజ్యం పతనమైంది. ఇప్పట్టున తంజావూరు నాయక రాజులు శక్తి సంపన్నులయ్యారు. క్రమంగా విజయనగర సామ్రాజ్య వైభవం తంజావూరులో అడుగు పెట్టింది. నాయక రాజుల ఆస్థానాలు లలిత కళలకు పట్టు కొమ్ములైనాయి.

"After the fall of Vijayanagara Empire some of the Natyacharyas and Artists of Kuchipudi migrated to Tanjore. They were Patronized by Achyutapa Naik, and established themselves at Achyutapuram - the modern Metaltur" [2]

"వచ్చి అచ్యుత పురములో బహుముచ్చలై నవ మండపంబున నిండు కొలువున నుండెను.[3]

"ఆంధ్రదేశము నుండియే యక్షగానములు తంజాపురాది దక్షిణ ప్రాంతములకును నిటు తెలంగాణామునకును విస్తరిల్లినది" [4]

"తంజావూరు రాజ్యమున నాకాలమున వలసపోయిన యాంధ్రులలో కూచిపూడి వంశమునకు జెందిన మేలత్తూరు వేంకట రామశాస్త్రి యొకడక్కడ స్థిరనివాస మేర్పరచుకొని యా మండల మందలి దేవాలయములలో ప్రదర్శించుటకు 1750 - 1775 ప్రాంతమున తెలుగులో ప్రహ్లాద, రుక్మాంగద, మార్కండేయ, ఉషా పరిణయాది యక్షగానములను రచించెను." [5]

One of the Kuchipudi Bhagata families migrated to Kotakonda in the Kurnool District some two hundred years back Sri Challa Bharata Sastry, Lakshmayya of Kotakonda who is now sixty years old rights, that

---

1. కృష్ణా స్రవంతి - దీవి నరసింహాచార్యులు.
2. కూచిపూడి నాట్య సదస్సు ఉత్సవ సంచిక - శ్రీ విస్సా అప్పారావు.
3. ప్రహ్లాద పట్టాభిషేకం - కూచిపూడి నృత్యాంశం.
4. ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్ర - పుట - శ్రీ యస్వీ. జోగారావు.
5. *Andhra Dramatic Art* - శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రి

he can enact the part of Satya Bhama and rendered taragas in Nritya and Kshetrayya Padas in abhinaya."[1]

భాగవత కళను రాయలసీమలో విరివిగా ప్రచారము చేయించవలెనన్న తలంపుతో క్రీ.శ. 1700 - 1750 ప్రాంతంలో బనగానపల్లి నవాబుగారు కూచిపూడి నుండి కొందరు కళావేత్తల కుటుంబాలను ఆహ్వానించి కోటకొండ, కపట్రాలవద్ద వారికి భూములు పుట్రాలిచ్చి వారిచే కర్నూలు జిల్లాలో భాగవత కళా ప్రచారాన్ని ప్రోత్సహించారు. అప్పటిలో కూచిపూడి నుండి తరలివెళ్లిన కుటుంబాలలో చల్లావారొకరు. వీరు వెలనాటి బ్రహ్మణ కుటుంబమునకు చెందినవారు. వీరిలో ప్రధములు చల్లా భాగవతులు - దాసం బొట్లు"[2]

ఈ విధంగా కూచిపూడి గ్రామం నుండి నాట్యాచార్యులు తంజాపురానికి, కర్నూలు మండలానికి వలసపోయారు. మిగిలిన కళాకారులు కూచిపూడి కళాజ్యోతిని యథాశక్తి ప్రజ్వలింపజేస్తున్నారు.

ఈ సమయంలో కృష్ణా మండలం గోల్కొండ నవాబైన అబుల్ హసన్ తానాషా (క్రీ.శ. 1672 - 87) వారి పాలన క్రిందకు వచ్చింది.

---

*1.* కూచిపూడి నాట్య సదస్సు - శ్రీ విస్సా అప్పారావు.

*2.* ఆంధ్ర నాటకరంగ చరిత్ర - శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.

# అగ్రహారోత్పత్తి

1685 సంవత్సరంలో అబుల్ హసన్ తానీషా మచిలీపట్టణానికి పయనిస్తూ మార్గమధ్యంలోని కూచిపూడిలో మజిలీ చేశాడు. తానీషా రసిక శేఖరుడుగా, కళావేత్తగా, ఆశ్రితపక్షపాతిగా, ఉదార స్వభావుడుగా, పరమత సహిష్ణుగా తెలుసుకొన్న కూచిపూడి భాగవతులు తమ నోములు ఫలించాయని భావించి తానీషాను దర్శించి అతని అనుమతిమేరకు నాట్య ప్రయోగం ఒకదానిని ఏర్పాటు చేశారు. ఆనాటి కూచిపూడి భాగవతుల్లో భాగవతుల యజ్ఞన్న, నరసన్న, సూరన్నలు ప్రముఖులు. వీరు తానీషా సమక్షంలో సమాహార కళాఖండంగా సముభాసించే సిద్ధేంద్ర విరచిత భామాకలాపమనే 'వడగట్టిన అలంకార భరత శాస్త్రాన్ని, చాక్షుషక్రతువును నయనానందంగా ప్రదర్శించి తానాషాను ఆనందసాగర ఉత్తుంగ తరంగాలలో ఓలలాడించారు. అతని ఆనందానికి అవధులు లేవు. బాహ్యస్మృతిని వీడినాడు. తన రాజ్యం ఇంతటి గొప్ప కళారాధకులకు కాణాచి అయినందున గర్వాన్ని పొందాడు. కళాకారుల్ని సముచితరీతిలో సన్మానించ దలచాడు. ఆ సన్మాన సత్కార్యంవల్ల తాను కూచిపూడి భాగవతులపరంగా శాశ్వతకీర్తిని పొందదలచాడు. అందువల్ల సుమారు ఆరువందల ఎకరాల విస్తీర్ణంవున్న మాగాణిని కూచిపూడి భాగవతులు యధేచ్ఛగా దాన విక్రయ హక్కు భుక్తాలతో వంశపారంపర్యంగా అనుభవించేటట్లు కూచిపూడి అగ్రహారాన్ని ఒసంగుతూ సనదునిచ్చాడు. దీనినే అగ్రహారపు ఫర్మానా అంటారు. ఈ ఫర్మానా భాగవతుల నరసన్న పేర ఇవ్వబడింది. ఇది కూచిపూడి అగ్రహారోదంతం. ఈ విషయంలో చాలా మంది విమర్శకాగ్రేసరులు, ధీమంతులు ప్రమాదంలో పడ్డారు. కారణం, వారికందిన సమాచారం అదేనని భావించాలి. ఎవరెవరు ఏ ఏ విధంగా ప్రమాదంలో పడ్డాలో చూద్దాం.

కూచిపూడి భాగవతుల నుండి సమాచారం సేకరించి శ్రీ యం. ఎ. నాయుడుగారు 'ది కూచిపూడి క్లాసికల్ డాన్స్' అనే గ్రంథంలో ఈ విషయాన్ని యించుమించు పైన నే తెలిపిన భావాన్నే వ్యక్తీకరించారు.

"ఆ కూచిపూడి భాగవతుల కులపతులలో సుప్రసిద్ధుడు సిద్ధేంద్రయోగి. ఇతడే భామాకలాప సృష్టి ప్రతిష్ఠామహితుడు. తన నాయకత్వమున గోల్కొండ

నవాబు (క్రీ. శ. 1672 - 1685) తానాషా యెదుట నొక భాగవత ప్రదర్శన మిచ్చి యతనిని మెప్పించి యతనిచే దమమేళము వారికి కూచిపూడి యగ్రహారము దాన శాసనము వేయించినాడు." ●

"..... Further, he (Siddhendrayogi) was responsible for the issue of a copper plate grant of the village of Kuchipudi by Abdul Hasan Qutub Shah, Nawab of Golconda (A.D. 1672 - 1687) as an Agraharam to the families which consectrated their lives to this classical art and through the art, to religious propaganda." [1]

"సిద్ధేంద్రులవారు" "భామాకలాపము" కూచిపూడి వారిచే అభ్యసింపజేసి, గోల్కొండ పాదుషా నుండి కూచిపూడి అగ్రహారము వారికి దానముగా యిప్పించి, ఆర్థిక చింత లేకుండా ఆ కళాకారులు కళారాధన చేయుటకు అవకాశము కల్పించినారు." [2]

ఇది ఇట్లా ఉండగా "సిద్ధేంద్రులవారి కాలములోనే నూజివీటి ప్రభువులు కూచిపూడి అగ్రహారముచేసి యిచ్చిరి"[3] వీరు సిద్ధేంద్ర యోగి కాలము 1555 - 1620 అని చెప్పినారు. ఇది ఒక వినూత్న విషయం. "... తరువాత కడవకొల్లు తిమ్మన్నారావు బుచ్చన్నారావుగార్లును, శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రభువులను వీరి కళా వైదుష్యమునకు మెచ్చి అనేక యినాములిచ్చిరి" [4] కాని అగ్రహార వృత్తాంతం ఈ క్రింది విధంగా ఉంది.

ఈ అగ్రహారోత్పత్తిని గురించి ఖండకావ్యంగా 'భాగవతుల కూచిపూడి' అనే శీర్షికలో శ్రీ వేదాంతం పార్వతీశంగారు ఇట్లు రచించారు.

---

● ఆంధ్ర యక్షగాన వాఙ్మయచరిత్ర - డా॥ యస్వీ. జోగారావు.

1. *నాట్యకళ. కూచిపూడి నాట్యసదస్సు ఉత్సవ సంచిక - విస్సా అప్పారావు 1959.*
2. *నాట్యకళ. భామాకలాపము 1968 జూన్ - నటరాజ రామకృష్ణ..*
3. *కృష్ణా స్రవంతి - పండిత దీవి నరసింహాచార్యులు 1959.*
4. *కృష్ణా స్రవంతి - పండిత - దీవి నరసింహాచార్యులు 1959.*

# అగ్రహారోత్పత్తి

ఇట్టి కథయున్న రోజులనీ ప్రదేశ
మెల్ల బాలించు తానీష యుల్లమందు
దలచె బందరు కోటకు తాను వెడల
నంత సైన్యసకుతుడై యరుగుదెంచె
అంచెలంచెల మజిలీల నచటనచట
నుండి తన యేలుబడి క్రింద నుండు భూము
లెల్ల నజమాయిషీల్ జేసి యేగుచుండ
కూచిపూడికి రాగానె క్రుంకె పొద్దు
తనదు ప్రియురాలు విరహాగ్ని తప్తయౌట
అల్లపవనుండి తెల్పిన యుల్లి మలరి
పింజ మబ్బుల తెరదీసి సంజవేళ
చెట్ల చాటుగ తిలకించే శీతకరుడు
అకట! యిది యేమటంచును ముకుళ పద్మ
కన్య, తన నాథుకై యేడ్వ, కలువకన్నె
వికసితోజ్వల వదనయై వెక్కిరించె
తనదు పతిరాక చూచుక మనసుపొంది
అలసిపోయిన పరివారములను జూజి
పయన మాపగ సుల్తాను భటుల హెచ్చ
రింపడేరాల వేసి నారేయి నిదుర
నుండ రెండవ జామేగు చుండినంత
మధుర మధుర స్వనంబులు, మృదుల ధ్వనులు
మారు బిల్కొడి మద్దెలల్, మరపురాని
చిఱుత గజ్జెల మ్రోత విశేషములను
వినియె సుల్తాను డవ్యక్త విధిని నపుడు

దిగ్గనను లేచి పరికించి, తిమిర తతుల
గాంచి తెలవార దంచు యోచించి మదిని
మరల శయనింప బోనంత మారుమ్రోగు
ధ్వనులు తన్పిల్చుచున్నట్లు దలచి లేచి
భటుల లేపుక తానంత పయనమాయె
తనకు వినబడుచుండిన ధ్వనుల కొరకు
యెవరి కర్మంబు గాలెనో నిపుడటంచు
కాగడాల్ బట్టి భటులును కదలినడువ.
కొంత దవ్వేగ కన్పట్టె కోల వెలుగు.
నాటపాటలు చతురోక్తుల మిత జన స
మూహ కోలాహలం బతి ముమ్మరముగ
వినబడుంగను వేమరు వింతబడిరి.
భూత భేతాళ గణమేమొ భూన భోంత
రాళ మదరంగ నాడు సీరాత్రి, మనదు
పీకెలే నొక్కు నంచును బెదిరి చెదరి
చేయునది లేక భటులెల్ల చేరిరటకు
బరిశ డాల్ కత్తి బట్టిన భటుల జూచి
బందిపోటు లటంచును భ్రమసి మదిని
గుంపు గుంపులుగా లేచి గుండెలదర
పరుగులిడు ప్రేక్షకుల తోడపలికె గురుడు
ఏలలేచియు పరుగెత్త నిపుడు మీరు
నిలుడు శత్రుల నిర్జింపగలము మనము
భీరువుల వోలె బారిన యూరిపేరు
దక్కునే కూచిపూడియు మొక్కవోదె
అంచు జనముల నదలించు కొంచు గురుడు
కాసె బిగియించి రోష సంకాశుడగుచు

నిజము నారసి యతడు తానీష గాగ
ప్రభువు ప్రభువంచు యెలుగెత్తి ప్రకట పరచ
తమ యపోహకు సిగ్గిలి తమకు తామే
వెను తిరిగి వచ్చి ప్రభు భక్తి వెల్లడించి
రెల్లవారును గురుడంత యుల్లమలర
ప్రభువునిన్ దోడుకుని చని పందిరికిని
కోరినను రాని తమ యట్టి వారలిటకు
దయను వేంచేయ మాసుకృతంబు గాదె
కృష్ణుడే మిమ్ము రప్పించె క్రీడ జూప
మా యదృష్టంబు పండెనో మాన్యచరిత
కృష్ణపరమాత్ముడితడు రుక్మిణియు సత్య
భామ మున్నగు వారష్ట భార్యలంద్రు
వీరి సిద్ధేంద్రు గురు కృపా వీక్షణమున
యక్షగానంబు నాడింతు ననుచు తాను
కేలతాళము బట్టి సంకీర్ణ గతుల
తీరికల నిచ్చి 'యెందుబోతి' వను దర్వు
భామ నాట్యంబు సేయ స్వభావయుక్తి
కనుల విందుగ సుల్తాను గాంచి గాంచి
కటిక నేలను నాడంగ కందిపోవు
మావి చివురుల తొలి కారు తీవి దెలుపు
వీరి పదములు పరుపులన్ వేగదెచ్చి
పరుచుడన రాజభటులును భద్రపడిరి
పట్టుపరుపుల వేయంగ, భావగతిని
రాగ తాళాను యుక్త సరాగగాన
మాలపించుచు నాట్యంబు నాడదొడగి
రంత సుల్తాను హృద్వన మింత బూని
భామ యలిగిన తను దానె పరితపించు

విరహమొందిన తానెంతో వెరపు చెందు
దూతికను కడ తనమది తోడు పంపు
నవరసాకృతి దాల్చె తన్మయతనొంది
ప్రణయ కలహంబు జూచి తా ప్రణుతి సేయు
మోకరించ కృష్ణుడు తా ముదమునందు
నిటుల నానందసాగర మీది యీది
సాగు కెరటాల నూయెలలు దూగి తూగి
కోరికలు దీర్తువో సత్య కోపముడుగు
మనుచు కృష్ణుండు వేడుగహత్తి కౌగి
లించి సత్య నీరాజనం బిచ్చు చుండ
ముదము జెందుచు సుల్తాను మ్రొక్క గృష్ణ
వయసు ముదిరిన వాడవు - బల్కు శబ్దములును
బురడించు నురుము సమ్మోద పడితి
నిపుడు నాచార్య బిరుదుకు నీవెదగుదు
భరత కళ నీదు హృదయాన పాదుకొనియ
పిన్నవారలు వయసున నెన్న మీకు
నీడు జోడుగ కళలందు నిపుడ వారి
తేరి నారలు - మెచ్చితి, తీసికొనుడు
అగ్రహారంబు మీకిత్తు నంకితముగ
అనుచు సుల్తాను ప్రకటించి, యపుడు తాను
సనదు వ్రాయించి తెప్పించి సంతకంబు
జేసి యిప్పించె నాచార్య చేతికపుడె
నాల్గు దిక్కుల విహరించె నాట్యలక్ష్మి
నాటి నుండియు నేటికి నాట్యలక్ష్మి
వేయి కిరణాల కాంతులు విస్తరిల్ల
వాడవాడల తమ కళా వాహినులను
పొంగులూరింతురీ కూచిపూడి బుధులు..."[1]

1. కూచిపూడి - భాగవతులు - అగ్రహారోత్పత్తి - శ్రీ వేదాంతం పార్వతీశం.

ఇందులో అగ్రహారోత్పత్తి ఉదంతాన్ని కవితా ధోరణిలో కొంచెం కల్పనలతో శ్రీ వేదాంతం పార్వతీశంగారు చిత్రీకరించారు.

కూచిపూడి భాగవతులు తమ కళను ఆధారంగా చేసుకుని సాంఘిక ప్రయోజనాన్ని సాధించటం యిది రెండో పర్యాయం. ఈ కాలంలో కూచిపూడి అగ్రహారంలో తొమ్మిది కుటుంబాల వారు నివసించేవారు. ఈ అగ్రహారపు సనదు భాగవతుల నరసన్న - యజ్ఞన్న, సూరన్నగారల పేర రాయబడింది. బహుశః నాటి ప్రదర్శనాన్ని వీరి ముగ్గురితో కూడిన మేళంవారు నిర్వహించి వుంటారు.

కొంతకాలం గడచిన తరువాత కూచిపూడి భాగవతులలో మరికొన్ని కుటుంబాలవారు వచ్చి చేరారు. క్రీ.శ. 1763లో భాగవతుల కుటుంబాలలో అగ్రహార పంపిణి విషయంలో అభిప్రాయ భేదాలు కలిగాయి. ఈ సమయంలో వీరు మచిలీపట్టణ కాపురస్థులైన శ్రీ కాంద్రేగుల జోగిపంతులు, శ్రీ మొసలికంటి కామోజీ పంతులు గార్ల మధ్యవర్తిత్వంలో అగ్రహారంగా పొందిన ఆరు వందల ఎకరాల విస్తీర్ణం గల మాగాణిని సమానంగా పంచుకొని ఒక 'పంపిణీ పత్రం' వ్రాసుకున్నారు. కాని పునః క్రీ.శ. 1766లో భాగవతులలో కలహాలు చెలరేగగా పూర్వపు మధ్యవర్తుల సమక్షంలోనే ఈ సమస్యను పరిష్కరించుకుని వేరొక పంపిణీ పత్రాన్ని వ్రాసుకున్నారు. ఈ పంపిణీయే నేటివరకు అమలులో వుంది. పంపిణీ పత్రం అనుబంధంలో చేర్చబడింది.

19వ శతాబ్దం నుంచి కూచిపూడి భాగవతులు చేసిన, చేస్తున్న కళాసేవ - ప్రచారం అందరికీ తెలిసిందే.

# కూచిపూడి – పరిసర కళాపీఠాలు

భారతదేశంలోని ఆంధ్రరాష్ట్రంలో కృష్ణా మండలంలో దివితాలూకాలో కూచిపూడి అనే గ్రామం వుంది. ఈ గ్రామం కృష్ణా జిల్లాకు ముఖ్య పట్టణం అయిన మచిలీపట్నానికి సుమారు పదహారు మైళ్ళ దూరంలో వుంది. అంతేకాదు కృష్ణాతీరంలో వుండటం మరో విశేషం. ఎన్నో శతాబ్దాల నుండి కళలకు కాణాచి కూచిపూడి. ఇది పూర్వోక్తం.

ఇక కూచిపూడి పరిసర గ్రామాలైన మొవ్వ, ఘంటసాల, శ్రీకాకుళం, గడ్డిపాడు / హనుమంతరాయపురం / సుప్రసిద్ధ కళారంగాలై చారిత్రక ప్రాముఖ్యాన్ని కలిగినట్టివే. మొవ్వ కూచిపూడికి దక్షిణంగా సుమారొక క్రోసెడు దూరంలోనూ, ఘంటసాల నాలుగు క్రోసుల దూరంలోనూ, శ్రీకాకుళం అయిదు క్రోసుల దూరంలోను వున్నాయి. ఈ గ్రామాలన్నీ కూచిపూడికి పరిసర కళారంగాలై సుస్థిర చరిత్రను సృష్టించుకున్నాయి.

శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్య హృదయం విష్ణు ర్విష్ణోశ్చ హృదయగ్ం శివః ॥
యధా శివమయోర్విష్ణు రేవం విష్ణు మయశ్శివః
యధాన్తరం నపశ్యామి తథామే స్వస్తిరాయుషి ॥

అన్న ఆర్యోక్తికి దీటుగా ఆంధ్రదేశంలో విష్ణ్వాలయం వున్న ప్రతి గ్రామంలోనూ శివాలయం వుంది. అంతేకాదు ఆ విష్ణ్వాలయాల కన్నా పురాతనమయిన చరిత్రను కలిగినట్టివి శివాలయాలు. అందుకు కారణం వైష్ణవం కన్నా శైవమే ఆంధ్రదేశంలో ముందు అడుగిడటమే. కాని సామాన్యంగా ప్రతి గ్రామంలో విష్ణ్వాలయాలకే శోభ ఎక్కువ కారణం అవి శ్రీనివాసాలవటమే. మరి యివి భస్మవాసాలు కదా॥

## మొవ్వ :

మొవ్వ గ్రామంలోకూడా పైన పేర్కొన్నట్లుగా విష్ణు, శివాలయాలు రెండూ వున్నాయి. ఇక ఈ గ్రామానికి ఈ పేరు ఎలా కలిగిందని విచారింపగా తెలియవచ్చిన సమాచార మేమంటే మౌద్గల్య మహర్షిచే శివలింగ ప్రతిష్ఠ చేయబడిన గ్రామం అవటమేనని మొవ్వ గ్రామ కాపురస్తులు, విప్రవరేణ్యులు కర్మిష్ఠి అయిన శ్రీ మంత్రాల నారాయణమూర్తిగారు చెప్పారు.

అంతేకాదు. వేరొక ఐతిహ్యం వినబడుతోంది. విద్యాధికుల వ్రాతల్లో కనపడేదేమంటే, నటరాజు ఆనందాతిరేకంతో తాండవం సేయగా ఆ స్వామి పాదారవిందాలలోని మువ్వలలో ఒక మువ్వ పతనమొందిన పవిత్ర స్థలం అవటంచే ఈ గ్రామానికి 'మువ్వ' అని నామం ఏర్పడింది.

ఈ గ్రామంలోనే సుమారు ఏడెనిమిది వందల సంవత్సరాలకు పూర్వం నిర్మించబడ్డ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వుంది. ఈ స్వామినే సేవించి పదములు రచించి అంకితం చేసి తరించినవాడు మహాకవి క్షేత్రయ్య.

ఇది ఇటులుండగా యిక్కడ వున్న వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహములలో 'మవ్వ' అని చెక్కబడి వుంది కనుక ఈ గ్రామనామం ఈ క్రింది విధంగా మార్పు చెందివుండవచ్చు.

## మువ్వ - మవ్వ - మొవ్వ

ఏది ఏమైనా నేడీ గ్రామం మొవ్వగానే వ్యవహరింపబడుతోంది. వేణుగోపాలస్వామి మూలవిరాట్టును, ఉత్సవ విగ్రహములను పరిశీలించిన తర్వాత ఆ స్వామిని వేణుగోపాలస్వామి అనేకన్నా మువ్వగోపాలస్వామి అనటమే ఉచితమని నా అభిప్రాయం. క్షేత్రయ్య కూడా 'మువ్వగోపాల', 'మవ్వగోపాల', అనే ప్రయోగించాడు. అలాగే ఉదహరించాడు. సంబోధించాడు. కానీ 'వేణుగోపాలా' అని ప్రయోగించినట్లు కనపడదు. అంటే క్షేత్రయ్య మువ్వలు ధరించి నర్తించే బాలగోపాలుని ఆరాధించి వుంటాడు. తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్ద భార్య తిమ్మక్క 'సుభద్రా కళ్యాణము' రచించింది. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు దీనిని పరిష్కరించి పీఠిక వ్రాశారు. అందులో శ్రీ శాస్త్రిగారి అభిప్రాయం యిలా వుంది '..... మువ్వ గోపాల అని కలదు గాని అది మువ్వపురి గోపాలుని పేర్కొనుటదియని కాదు. క్షేత్రయ్య మువ్వపురిగోపాలాయని చెప్పెను గానయది యట్లే యనవలెను. ఇక్కడ మువ్వలు దాల్చిన బాలగోపాలుడని యర్థము కావచ్చును....'

## క్షేత్రయ్య పదాలు :

ప్రపంచంలో సాహిత్య ప్రక్రియలన్నింటిలో మొట్టమొదటిది పద కవిత. చరిత్రకందినంత వరకూ తెలుగు వాఙ్మయంలో ఈ పదకవితలకు పితామహుడు;

ప్రథమాంధ్ర సంకీర్తనాచార్యుడు అన్నమాచార్యుడు. ఇతని కృతులు కీర్తనలు అయినా చరిత్రకారులు, విమర్శకావతంసులు అన్నమాచార్యునికి ఆంధ్రవాఙ్మయంలో పదకర్త పితామహునిగా ఉన్నత స్థానమిచ్చారు.

ఏది ఏమైనా అసలైన సిసలైన పదకర్త క్షేత్రయ్య అనటం నిర్వివాదాంశం. ఇక క్షేత్రయ్య పూర్వాశ్రమాన్ని గురించి స్థూలంగా తెలుపుతాను.

వేంకట రమణమ్మ వేంకటాచలం అను పుణ్య దంపతుల గర్భశుక్తి ముక్తా ఫలం క్షేత్రయ్య. క్షేత్రయ్య పూర్వాశ్రమంలో వరదయ్య వరదం అని వ్యవహరింపబడేవాడు. ఈతని గృహనామం మొవ్వ. ఈతడు క్రీ.శ. 1600 - 1700 మధ్య కాలంలో మొవ్వ గ్రామంలో ఉదయించాడు. ఈతని జీవిత చరిత్ర విద్యాభ్యాసాదుల గురించి భిన్న అభిప్రాయాలను చిత్ర విచిత్ర రీతులలో పరిశోధకులు వెలిబుచ్చారు. ఏది ఏమైన వరదయ్య పదకర్త యగుటకు పూర్వం సంగీత సాహిత్యాలతోపాటు నృత్యాన్ని కూడనేర్చి వుండాలి. ఆ తరువాత అతనికి భగవదనుగ్రహం తోడై వుండును. ఈతని పూర్వమే కూచిపూడి అగ్రహారంలోని బ్రాహ్మణులు భరత విద్యా దురంధరులగుటయే గాక సంగీత, సాహిత్య, మంత్ర శాస్త్రాలలోకూడా చక్కని చిక్కని ప్రావీణ్యాన్ని కలిగి లబ్ధ ప్రతిష్ఠులై ఉన్నారనుట చారిత్రక సత్యం కదా! ఇట్టి సందర్భంలో వరదయ్యను కూచిపూడి భాగవతులు అయస్కాంతంలా ఆకర్షించి వుంటారు. అంతేకాదు. కూచిపూడి మొవ్వ ప్రక్క ప్రక్క గ్రామాలు. కనుక ఆ కాలం నాటికే నాట్య శాస్త్ర విశారదులుగా పేరుగాంచిన కూచిపూడి భాగవతుల గురుత్వంలో క్షేత్రయ్య అభినయ విద్య నేర్చి వుంటాడు.

"…. ఆ వూరికి చేరువనే కూచిపూడియను గ్రామమున్నది. ఆ వూరి వారందరు భాగవతములాడుదురు. … పై రెండు గ్రామములు చేరువగా వుండుట చేత ఆ వూరి వారి విద్య ఈ వూరువారికి ఈ వూరు వారి విద్య ఆ వూరు వారికి అంటుతూ కూడ వుండేవట పూర్వకాలమున…" అని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీవిస్సా అప్పారావుగారిచే సంకలనం కావింపబడ్డ క్షేత్రయ్య పదాల గ్రంథానికి కరుణకమునందు తెల్పారు.

ఇంచుమించుగ యిదే అభిప్రాయాన్ని ఆచార్య శ్రీ విస్సా అప్పారావుగారు తమ సంకలన గ్రంథం క్షేత్రయ్య పదాల పీఠికయందు '…. మువ్వకు రెండు

మైళ్ళలోపుననే కూచిపూడి యను అగ్రహార మున్నది. అచ్చటి వారు సంగీత సాహిత్య నాట్య అలంకార విద్యలయందు ఆరితేరిన వారని ప్రసిద్ధి కెక్కినారు. 1502 క్రీ.శ. నాటికే వీరు ప్రసిద్ధులుగా వుండిరని మాచుపల్లి కైఫియత్తులో యున్నది. విద్యానగరమును నాడేలుచున్న నరసింహరాయలును మెప్పించి బహుమానం బడసిరట. కూచిపూడి బ్రాహ్మణులలోని మగవారందరు సంస్కృతము, తెలుగు, భరత నాట్యశాస్త్రము, నందికేశ్వరుని అభినయ దర్పణము, అలంకార శాస్త్రము, మంత్ర శాస్త్రము మొదలగు విద్యల నేర్చి, సత్యభామ వేషమును ధరించి పారిజాత నాటకమాడు చుండెడివారు. వీరికి కూచిపూడి భాగవతులని పేరు. ఈ సంప్రదాయము నేటికినీ కలదు. అందుచేత మువ్వ వరదయ్య యివన్నియు బాగుగా నభ్యసించియుండును. అనగా దీని భావం వరదయ్య కూచిపూడివారి నుండి సంస్కృతం, తెలుగు, అలంకార శాస్త్రం, భరతనాట్య శాస్త్రం, అభినయ దర్పణం, మంత్ర శాస్త్రాల్ని కూచిపూడిలో అభ్యసించి వుంటాడనే గదా! కనుక వరదయ్యకు కూచిపూడి భాగవతులు గురువులనుట సాహసం కాదనుకొంటాను.

ఈ విషయాన్నే శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు తమ 'మువ్వగోపాల' ఆకాశవాణి నాటికల సంపుటి గ్రంథంలో వెలిబుచ్చారు.

వరదయ్య నాట్య సంగీతాలభ్యసించి వాటి యందు ప్రావీణ్యం సముపార్జించనిచో పదాలను అభినయానికంత అనువుగ రచించి వుండేవాడు కాదేమో! అందువలననే క్షేత్రయ్యను కేవలం పదకర్తగానే గాక ఉత్తమ అభినయాచార్యునిగ, సంగీత కళా నిధిగ శ్రీ ఆరుద్రగారు, 'మహాకవి క్షేత్రయ్య' చలన చిత్రమునందు తీర్చిదిద్దారు. కాని శ్రీ ఆరుద్రగారు క్షేత్రయ్య సిద్ధేంద్రయోగి శిష్యులుగ చిత్రీకరించారు. ఇది చరిత్రకు పొసగని విషయం. పరిశోధనకు నిలువని విషయం. ఆధార శూన్యం. ఈ గురుశిష్య సంబంధం కేవలం కల్పనగ కనబడుతోంది. మా కూచిపూడిలో ఇంతవరకెవరూ చెప్పని విషయం. ఇందువలన క్షేత్రయ్య సిద్ధేంద్రులు సమకాలికులగుదురు. అలా అయిన క్షేత్రయ్య చరిత్రకు లభించిన ఆధారాలు సిద్ధేంద్రయోగి చరిత్రకూ లభించేవే గదా! అంతేగాక భామాకలాప కర్త శ్రీ సిద్ధేంద్ర యోగియే తనకు గురువైన ఎక్కడో అక్కడ ఏదో ఒక్క సందర్భంలోనైనా క్షేత్రయ్య చెప్పేవాడేగదా! క్షేత్రయ్య సిద్ధేంద్రయోగివద్దకాక మరే యితర నాట్యాచార్యుని దగ్గరో అభినయ విద్యనభ్యసించి వుంటాడు.

వరదయ్య మువ్వగోపాలుని కరుణాకటాక్ష వీక్షణాల వలన గాని మరే యితర ప్రేరణం వలనగాని పదాలు వ్రాయనారంభించాడు. ఈతడు తేట తెలుగులో తేనెలు జాలువారేట్లు మృదుమధురంగ, మధుర భక్తి ప్రతిపాదితంగ, శృంగార రస గుళికలుగ, మువ్వ గోపాలుని కంకితంగ పద నవరసాలను వెలయించాడు. అంతటితో తృప్తి చెందలేదు. బహుదేశాటనం, బహుబుధులతో సంభాషణం చేయదలంచాడు. ముందుగ నానారాజ సందర్శనానికి సంకల్పించాడు. మధుర కెళ్ళాడు. కాని రాజాస్థానాలలో ప్రవేశ మంత సులభం కాదని గ్రహించాడు. అంతటితో నిరాశ నిస్పృహల చెందక దక్షిణ దేశంలోని పుణ్యక్షేత్రాలను సేవింపదలచాడు. నానా క్షేత్రాలను సందర్శించి వరదయ్య క్షేత్రజ్ఞ అన్వర్ధనామధేయుడయ్యాడు. తాను సందర్శించిన ప్రతి దేవుని మీద పదాలు చెప్పాడు. ఎట్టకేలకు రాజాస్థానంలో స్థానం సంపాదించాడు. ఈ సందర్భంలో ఒక చాటు వుంది.

క్షేత్రయ్య రఘునాధ నాయకుని ఆస్థానానికి వెళ్ళగ రఘునాథ నాయకుడు మిమ్మల్ని ఎవరు రమ్మన్నారని ప్రశ్నించాడట. అంత క్షేత్రయ్య

కం॥ "తము దామెవత్తురర్థులు
క్రమమెఱిగిన దాత కడకు రమ్మన్నారా
కమలంబులున్న చోటికి
భ్రమరంబుల నచ్యుతేంద్ర రఘునాధ నృపా"

అని సమాధానమిచ్చాడుట. క్షేత్రజ్ఞుడు మధుర తిరుమల నాయకుని, విజయరాఘవ నాయకుని, రఘునాథ నాయకుని, గోల్కొండ నవాబు అబ్దుల్లా కుతుబ్‌షాలను దర్శించి వారి ఆస్థానాల్లోస్థానం సంపాదించి దివి నుండిభువికి దిగి వచ్చిన గాన గంధర్వ సార్వభౌముడా, అభినవ భరతాచార్యుడా అనేట్లు తన పద రచనతో, గాన నృత్యాభినయాలతో దక్షిణాపధాన్ని ఉయ్యాల జంపాల లూగించి, అసంఖ్యాక సన్మానాలను పొంది పదకర్తృత్వ విషయంలో, పదాభినయంలో తదనంతర తరం వారికి మార్గదర్శి అయ్యాడు.

క్షేత్రయ్య తన పద రచనలతో యిటు ఆంధ్ర వాఙ్మయానికీ, అటు కర్ణాట సంగీతానికీ,ఇటు కూచిపూడి వారి భరతానికి పుష్టిని, తుష్టిని చేకూర్చాడు. ఇటువంటిమహాకవిని, అభినయాచార్యుని మన కొసంగిన మొవ్వ గ్రామం సదా ప్రశంసనీయం కదా!

## హరిరామయ్య :

శహాజీ ఆస్థాన గాయకుడు. మొవ్వ గ్రామ నివాసి. వెలనాటి వైదిక బ్రాహ్మణుడు. త్యాగరాజు తాత గిరిరాజు కవి, శొంఠి సుబ్బయ్యగార్లు ఈయనకు కొద్ది సంవత్సరాల ముందు ఆస్థాన గాయకులుగా నియమింపబడ్డారు. రామయ్యగారి పాండిత్య ప్రకర్ష గాంచి శొంఠి సుబ్బయ్యగారు తమ కుమారుని సంగీత శిక్షణకు పంపారు. దీన్నిబట్టి శ్రీ హరిరామయ్య త్యాగయ్యకు పరమ గురువులు. ఆనాటి తంజావూరు ఆస్థానంలోని మూడు వందలమంది గాయకులలో శ్రీ హరిరామయ్యగారు గాయకమణి. వీరు 'వర్షఫణి' రాగాన్ని పాడి వర్షాన్ని కురిపించారని ప్రతీతి.

## ఘంటసాల :

అపురూపాలైన బౌద్ధ శిల్పానికి కాణాచి ఘంటసాల. ఆంధ్రదేశంలో ఓడరేవు ప్రాంతమై ప్రముఖ వాణిజ్య కేంద్రంగా ప్రశస్తి పొందింది. అంతేకాదు, ఆంధ్ర దేశ చరిత్రకు ఆధారాల నొసగేదీ ఘంటసాల. ఘంటసాలలో లభించే బౌద్ధ చిహ్నాలకు, ఓడరేవుకు అవినాభావ సంబంధం వుంది. నాడు ఘంటసాల ప్రముఖ విదేశ వాణిజ్య కేంద్రం అవడం చేతనూ, బౌద్ధమతాన్ని విదేశాలలో ప్రచారం చేయటానికి రాకపోకలకు అనువగు స్థానమవటం చేతనూ, బౌద్ధులు ఘంటసాలను తమ కర్మ క్షేత్రంగా ఎన్నుకున్నారు. అప్పటికే విదేశాలలోని వారిని బౌద్ధమతం ఆకర్షిస్తూ పునాదులు వేసుకుంటోంది.

ఇక ఘంటసాల బౌద్ధుల కాశ్రయం యివ్వడం గురించి ఆలోచన చేద్దాం. బౌద్ధ మతానికి జన్మనిచ్చింది ఉత్తర హిందూస్థానమైనా, పెంచి పెద్ద చేసింది దక్షిణాంధ్రమే. అందువల్లనే ఘంటసాల, అమరావతి, భట్టిప్రోలు, జగ్గయ్యపేట, గుడివాడ, ఇత్యాదులు బౌద్ధకాలం నాటి శిల్పానికి శిల్ప అవశేషాలకి ఆలవాలమై నాటి చరిత్రకు నేటి ఆధారాలనిస్తోంది. సాక్షాత్తూ బుద్ధ భగవానుని పాదస్పర్శచే పవిత్ర్యాన్ని పొందలేక పోయినా బౌద్ధ స్వీకారంలో ఆంధ్రదేశంలో అందరికంటే ముందడుగు వేసి 'బుద్ధం శరణం గచ్ఛామి" అన్నది ఘంటసాల. ఇందుకు కారణం లేకపోలేదు. ఆంధ్రులు ఎప్పుడూ వైవిధ్యాన్ని, నిత్య నూతనత్వాన్ని కోరేవారటం చేతనూ, సహజంగా జీవకారుణ్యం, విశ్వప్రేమ, విశ్వమానవ సౌభ్రాతృత్వం కల్గినవారవటం చేత, 'అహింసా పరమో ధర్మః అనుసూక్తి ప్రధానంగా కల్గిన బౌద్ధమతానికి ఆశ్రయమిచ్చి, ఆదరించి, అవలంబించి వుంటారు.

## బౌద్ధము – శిల్పకళ :

బౌద్ధమత ప్రవక్తల ప్రబోధనల కన్నా, ఆ మత ప్రచారానికి మిన్నగా ఆలంబనమైంది శిల్పకళ. భాషకన్నా భావం మిన్న అనే యదార్థ విషయం ఈ శిల్పాల వల్ల తెలుస్తుంది. ఈ శిల్పములు సజీవ శిల్పములు. ప్రాణులుగాని ప్రాణులు. జీవులు కాని జీవాలు. అనిర్వచనీయ ఆనందదాయకాలు. శాంతి, అహింస, ప్రేమాదులు ఈ శిల్పంలో గోచరిస్తూ వుంటాయి. ఇలాంటి శిల్పశైలి ఆంధ్రదేశంలో ప్రఖ్యాతమైన 'అమరావతి శైలి' అగుట ఆంధ్రులకు గర్వకారణం. శిల్పకళను సాధనంగా ఉపయోగించుకుని బౌద్ధులు తమ మత ప్రచారాన్ని చేశారు. లలిత కళలను సాధనంగా ఉపయోగించుకుని తమ తమ అభీష్టాలను నెరవేర్చుకొనుట కద్దు. కాదు సంప్రదాయం. పాల్కురికి సోమనాథుడు కవిత్వాన్ని సాధనంగా జేసికొని వీరశైవాన్ని ప్రచారం చేశాడు. కూచిపూడి భాగవతులు ప్రజలకు, ప్రభువులకు సామంతుల దుష్కృత్యాలను ఎత్తిచూపుటకు నాట్యకళను సాధనంగా చేసికొన్నారనుట పూర్వోక్తం.

ఈ విధంగ ఘంటసాల బౌద్ధ శిల్పాలకు నెలవై చరిత్రకారులకు ఆధారాలనిస్తూ సుప్రసిద్ధమైన చరిత్రను సృష్టించుకొంటూ శిల్ప కళాక్షేత్రంగా, బౌద్ధమత కేంద్రంగా విరాజిల్లింది.

## శ్రీకాకుళం :

పూర్వం నిశుంభుడనే లోకకంటకుని పీడ నుండి ఆంధ్రప్రాంతాన్ని విముక్తి చేసిన ఒక శాతవాహన ఆంధ్రరాజునే తదనంతరకాలంలో దైవంగా భావించి కొలిచే వారని ఒక గాథ వుంది. ఆ రాజు ఆంధ్రనాయక స్వామి అనే తెలుగు వల్లభుడని, తెలుగు రాయడని, ఆంధ్ర విష్ణువని వ్యవహరిస్తారు. ఆంధ్రులకు రాజధానియై ఆంధ్ర మహా విష్ణువనబడు శ్రీకాకుళేశ్వరస్వామికి నివాసమైంది శ్రీకాకుళం. ఈ దేవాలయం దేవదాసీల ఆరాధనా నృత్యానికి తావైంది. స్వామి తిరునాళ్ళసమయంలోనేకాక ప్రతినిత్యం దేవదాసీలు స్వామిని తమ నృత్యంతో ఆరాధించేవారని చరిత్ర చెప్తోంది. నేటికి కొందరు దేవదాసీలు శ్రీకాకుళంలో వున్నారు. సశాస్త్రీయ దెవదాసీ నృత్య సంప్రదాయానికి పీఠమైంది శ్రీకాకుళ దేవాలయం. అంతేకాదు. లీలాశుకులు, శ్రీ కాసుల పురుషోత్తం కవులకు

జన్మస్థలమైంది శ్రీకాకుళం. పవిత్ర కృష్ణవేణీ ప్రవాహ తరంగములతో పావిత్ర్యాన్ని కలిగి నూటఎనిమిది తిరుపతులలోను ప్రఖ్యాతమైన మహాపుణ్య క్షేత్రంగా భాసిల్లుతోంది శ్రీకాకుళం. ఒకనాటి ఆంధ్రుల రాజధానియైన శ్రీకాకుళం నేడొక కుగ్రామంగా మిగిలి వుంది. కాని శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయం చెక్కు చెదరకనాటి రాజుల ఆలయ నిర్మాణానికి ఉదాహరణగా వుంది. ఈ స్వామికి కోదండరామన్న దేశాహిగారు సుమారేడెనిమిది వందల ఎకరాల భూమినిచ్చారు. దీనికి చల్లపల్లి జమీందార్లు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్‌గారు ధర్మకర్తలు. ఇందు ముక్కోటి, వైశాఖ పూర్ణిమ మహోత్సవాలు ఆనందదాయకాలు, పుణ్యప్రదాలు. ఈ మహోత్సవాలలో స్థానిక దేవదాసీల నృత్య ప్రదర్శనలే కాక కూచిపూడి భాగవతుల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ వుంటారు.

ఈ విధంగా శ్రీకాకుళం చరిత్ర ప్రసిద్ధమై దేవదాసీ నృత్య సంప్రదాయానికి ప్రతీకగా నిలిచింది.

## గడ్డిపాడు (హనుమంతరాయపురం)

సంగీత నృత్య యక్ష గానాలకు కూచిపూడి ఏ విధంగా ప్రసిద్ధమైందో గడ్డిపాడు అలా. పగటి వేషాలకి ప్రఖ్యాతమైంది. ఈ గ్రామం కూచిపూడికి పశ్చిమ దిశగా నాలుగు కోసుల దూరంలో వుంది. ఇది పూర్వోక్తం. ఇందలి బ్రాహ్మణులంతా వేదాధ్యయన సంపన్నులు ఈ గ్రామంలో కణుపూరువారు, కవులవారు, కూచివారు, పల్లావఝులవారు, బాపట్లవారు, బెల్లంకొండవారు, శ్రీకారం వారు యిత్యాది గృహనామాలు కలవారుండేవారు. వీరందరు బ్రాహ్మణ భాగవతులగుటచే వీరు నివశించు గ్రామం గడ్డిపాడు అగ్రహారం అయింది. ప్రస్తుతం పైన తెల్పిన వంశస్థులలో ఒకరో, యిద్దరో మినహా మిగిలిన వారంతా ఊరు విడిచి పోయారు. గడ్డిపాడులో ప్రస్తుతంవున్న వారుకూడా ఈ పగటి వేషాలు (బహురూప ప్రదర్శన) లిచ్చుటలేదు. ఈ గ్రామీణుల గ్రామ నామాన్ని మార్పు చేశారు. ప్రస్తుతం గడ్డిపాడు హనుమంతరాయపురంగా మార్పు చెందింది.

గడ్డిపాడు పగటివేష భాగవతులకు గురువులు. శ్రీ పల్లావఝుల వెంకటరామయ్య. వీరు మైసూరు ప్రాంతం నుండి వచ్చి గుంటూరు మండలంలోని రేపల్లెలో స్థిర నివాసం ఏర్పరచుకుని ఈ పగటి వేషాలను నేర్పి కీర్తి గడించారని కొందరంటారు.

కాని గడ్డిపాడు వారీ పగటి వేషాలను కూచిపూడి భాగవతుల నుండి నేర్చారని మరికొందరంటారు.

కూచిపూడి యక్షగాన విద్యలో ప్రవీణులుకాని వారు, సామాన్యమైన ప్రజ్ఞ కల్గినవారు ఈ బహురూపక కళను చేపట్టారు. కూచిపూడి భాగవతుల కేనాడీ భాగవత కళ అబ్బిందో ఆనాటి నుండే పగటి వేషాలు ప్రచారంలోకి వచ్చాయి. కూచిపూడిలో భాగవత మేళాలవలె పగటి వేష మేళాలు వుండేవి. "ఈ పగటి వేషాలను కూచిపూడివారు ప్రారంభం నుండి ధరించలేదు. వారి వీధి భాగవతాలకూ, యక్షగానాలకూ కొంత ప్రచారం తగ్గిన తరువాత భాగవతులలో చీలికలువచ్చి ఎవరికి వారై ఏదో రకంగా వుదర పోషణార్థం ఈ విచిత్ర వేషాలను ప్రారంభించారు".[1] అను ఆంధ్ర నాటక రంగ చరిత్రకారులు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారి వాక్యాలు విచారించవలసినవి. ఏది ఏమైన గడ్డిపాడు పగటి వేషాలకు పట్టం గట్టిన పూరనుట నిర్వివాదాంశం.

ఈ విధంగా కూచిపూడికి పరిసర కళారంగాలైన మొవ్వ, ఘంటసాల, శ్రీకాకుళం, గడ్డిపాడు అన్ని వూళ్ళు సుమారు పదిమైళ్ళ దూరంలో కేంద్రీకృతమై దివిసీమను దివ్యసీమగా భాసిల్లేందుకు కారణమైనాయి. ఇట్టి మహద్భాగ్యం ఒక్క దివిసీమకే దక్కినదంటే అతిశయోక్తి కాదు. ఈ కళా పీఠాలన్నింటికి కేంద్ర స్థానమై రాజధాని వలె కూచిపూడి విరాజిల్లుతోంది. పైన పేర్కొనబడిన పరిసర గ్రామాలలో లబ్ధప్రతిష్టుల సంఖ్య స్వల్పం. వీరి కళాసేవ కూడా స్వల్పమే. వీరి కళలలో వైవిధ్యం తక్కువ. కాని కూచిపూడి నట్టువోజులు శతాబ్దాల నుండి నాట్య కళ నారాధిస్తు దేశాంతరాలకు తీసికెళ్ళి ప్రతిష్ఠించి ప్రచారం చేస్తున్నారు. దక్షిణాదిలోని మేలట్టూరు నాట్యకళా సంప్రదాయం కూచిపూడి వారసత్వాన్ని కల్గిందే.

కూచిపూడి భాగవతులు కొందరు కళా ప్రచారం తమిళనాడులోని తంజావురానికి వెళ్ళి అక్కడ స్థిరపడ్డారు. కర్నూలు మండలంలోని బనగానపల్లి నవాబు కోరికపై అక్కడకు పోయారు. కళ ద్వారా పరమానందాన్ని అందించుటే కాక విజయనగర సామ్రాట్టు వీరనరసింహ రాయల కాలంలో సంబెట్ట గురువరాజు దుష్కృత్యాలను అవాంతర కేళికగ ప్రదర్శించి యేలినవారి మన్ననలు పొంది

1. ఆంధ్రనాటక రంగ చరిత్ర పుట 229 శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.

కళతో ఒక సాంఘిక ప్రయోజనాన్ని సాధించారు. ఈ విషయంలో కూచిపూడి కులపతులు శ్లాఘనీయులు గదా! నేడిపరిసర కళారంగాలకే కాక ఆంధ్రదేశ జాతీయ శాస్త్రీయ నాట్య కళకు పుట్టినిల్లై తన కళాసౌరభాల్ని ఖండ ఖండాంతరాలకు విరాజిల్లుతోంది కూచిపూడి కళాక్షేత్రం.

పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ నృత్య రూపక మహోత్సవంలో శ్రీమతి ఇంద్రాణి రహమాన్, శ్రీ కోరాడ నరసింహారావు ప్రభృతులు ప్రదర్శించిన కూచిపూడి యక్షగానం ప్రథమ పురస్కారం పొందుట. కూచిపూడి కళాకారులకు కళాభిమానులకు ఆంధ్రులకు గర్వకారణం.

# కూచిపూడి నాట్య పరిణామం

భరతుని నాట్య శాస్త్రంలో భారతీయ నాట్య కళ స్వరూపం సమగ్రంగా రూపు సంతరించుకుంది. భారతదేశంలోని నాట్య కళాకోవిదులందరికి భరతుని నాట్యశాస్త్రం ప్రామాణిక గ్రంథం శిరోధార్యం. ప్రాంతీయతా విభేదాలతో భారతదేశంలో శాస్త్రీయనాట్య కళ అనేక రూపాల్ని పొందింది. ఉత్తర హిందూస్థానంలో లక్నో నవాబు కథక్ నృత్యాన్ని రూపొందించాడు. కేరళలోని తిరువాన్కూరు, కొచ్చిన్, మహారాజులు కాలికట్ జామోరి కథాకళికి రూపాన్నిచ్చారు. భువనేశ్వర్‌లోని దేవాలయ శిల్పాల నుండి గ్రహింపబడింది ఒడిస్సి. ఉత్కళలోని దేవదాసీలభ్యసించి తొలుత ప్రచారం చేశారు. తమిళనాడులోని తంజావూరు ఆస్థాన విద్వాంసులు చిన్నయ్య, పొన్నయ్య, శివానందం, వడివేలు అను నాట్యాచార్య చతుష్టయం భరతనాట్యాన్ని ఒక నిర్దుష్ట మార్గంలో నడిపించారు. కాని భరత నాట్యానికి మాతృక నట్టువ మేళ దేవదాసి సంప్రదాయమనుట మరువరానిది. ఆరుకోట్ల ఆంధ్రుల జాతీయ శాస్త్రీయ నాట్యకళ కూచిపూడి నాట్యం. ఇది ఆంధ్రదేశానికి చెందింది. ఇది అచ్చమైన ఆంధ్ర నాట్య కళా స్వరూపం.

ఆంధ్రదేశంలో శాస్త్రీయ నాట్యకళ ఉద్భవించి క్రమ పరిణామం చెందిన రీతిని పరిశోధకులు రెండు విధాల విభజించారు. ఒకటినట్టువ మేళం, రెండు నాట్యమేళం.

ఈ నట్టువ మేళ మందు కేవలం స్త్రీలు ఉపయుక్తులు. గురువులు, ప్రయోక్తలు పురుషులు. బ్రాహ్మణులు, తొలుత ఈ నట్టువ మేళాలు దేవాలయాలలో తరువాత రాజ దర్బారులలో అటు పిమ్మట కళ్యాణ మండపమేజువాణీలలో ఆలంబనం పొందాయి. ఇందు ప్రదర్శకులు దేవదాసీలు. ఈ నట్టువ మేళ నాట్యం లాస్యాభినయ సమన్వితం. భక్తి, శృంగార రసస్ఫోరకం.

నట్టువ మేళ నాట్యాలు ప్రథమతః దేవాలయాలలో ఆరంభమైనాయి. ఇక్కడ చేయు నృత్యాలను ఆరాధనా నృత్యాలు లేక పూజా నృత్యాలుగ రెండు కేళికానృత్యాలుగా విభజించారు. ఈ ఆరాధనా లేక పూజా నృత్యాలు దేవాలయాలలో దేవతా విగ్రహ సాన్నిధ్యంలో బలిపీఠం వేదికగ జరిగేవి. అర్చకులు 'నృత్యం దర్శయామి' 'గీతం శ్రావయామి' అనినపుడు ఆయా

దేవాలయాలలో ఆయా దేవుళ్లకు సంబంధించిన ఇతి వృత్తాలు కల అంశాలను బలిపీఠంపై ప్రదర్శించేవారు. గీతాలు పాడేవారు. అంతేకాదు. కళ్యాణోత్సవాలు, తిరుణాళ్ళు, శివరాత్రి జాగరణల సమయాలలో కూడా ఈ దేవదాసీలు భక్తి తత్పరతతో నృత్యం చేసేవారు.

కృష్ణాతీరంలోని శ్రీకాకుళ మందలి ఆంధ్ర మహావిష్ణువనే శ్రీకాకుళేశ్వర స్వామి ఆలయానికి సుమారు మూడు వందల మంది దేవదాసీలు స్వామివారి సేవకై నియమింపబడ్డారు. రోజుకొకరు చొప్పున నివాళులెత్తేవారట. కాకతి గణపతి దేవుని గజసేనాధ్యక్షుని బావమరిది 'నృత్త రత్నావళి' కర్త అయిన జాయప సేనాని గుంటూరు జిల్లా చేబ్రోలులో కపోతీశ్వరాలయము నిర్మించి మూడు వందల మంది దేవదాసీలను స్వామిసేవకై ఏర్పరచిరట. వారి జీవనభృతికి మోదుకూరు గ్రామం ఈనాంగ యిచ్చారు. దేవాలయాలలో బలిపీఠంపై నృత్యం చేయు దేవదాసీలను దివ్య దాసీలనేవారు. ఆనాటి దేవదాసీ వ్యవస్థ చాలా పవిత్రమైంది. ఈ దేవదాసీ సంప్రదాయం వారి కుటుంబాలకు వారసత్వమైంది. దేవాలయాలలో ప్రాచీన కాలంలో ఈ నట్టువ మేళాలు ఉచ్ఛదశలో అత్యంత వైభవోపేతంగా వుండేవి. ఆనాడు సమాజం దేవదాసీలను చాలా పవిత్ర భావంతో చూసేవారు. దేవదాసీలు భగవంతుని సేవలో జన్మకు చరితార్థతను పొందేవారు.

దేవదాసీలలో పావిత్ర్యం తగ్గింది. దేవదాసీల నాట్యం క్రమేణ రాజదర్బారులలో అడుగిడింది. దాసీలు రాజదర్బారులలో రాజ నర్తకులయ్యారు. రాజుల కళాపోషణలో ఆంధ్రదేశంలో నాట్యకళ వృద్ధి చెందింది. కాకతీయుల ఆస్థానంలో 'మాచలదేవి, కుమార గిరిరెడ్డి ఆస్థానంలో లకుమాదేవి, విజయనగర రాయల ఆస్థానంలో రంజకం కుప్పాయి, తంజావూరు విజయరాఘవుని ఆస్థానంలో రంగాజమ్మ ప్రభృతులు చరిత్ర ప్రసిద్ధ రాజనర్తకులు. ప్రఖ్యాత విదుషీమణులు.

దేవదాసీ వ్యవస్థ దేవాలయాల నుండి రాజదర్బారుల లోనికి అక్కడ నుండి కళ్యాణ మండపాలలో మేజువాణి మేళాలుగ మారినాయి. మేజువాణి మేళాలలోని నర్తకీమణులంటే అందరికీ చిన్న చూపేర్పడింది. దేవదాసీలు విషయలోలురై పతనావస్థ పొందారు.

ఇక నాట్యమేళం. ఈ నాట్యమేళంలో గురువులు ప్రయోక్తలు, ప్రదర్శకులు అందరూ పురుషులే. కూచిపూడి భాగవతుల మేళాలు ఈ నాట్యమేళానికి సంబంధించినవే.

## కూచిపూడి భాగవతులు – సంస్కృత రూపకాలు :

కూచిపూడి కళాకారులు రంగస్థలం ప్రవేశించు సమయానికి రంగస్థలం సంస్కృత రూపకాలతో అలరారుతోంది. కూచిపూడి కళాకారులు ఛండకౌశికం, ఉత్తర రామచరితం, వేణీసంహారం, మృచ్ఛకటికం, శాకుంతలం, విక్రమోర్వశీయం మొదలగు సంస్కృత రూపకాలను భావరాగ తాళ లయాభిజ్ఞమైన భరతంతో పరిష్కరించి ప్రయోగించి ప్రచారంచేసి కూచిపూడి భాగవతులయ్యారు.

## సిద్దేంద్ర యోగి – భామాకలాపం :

క్రీ.శ. 13, 14 శతాబ్దాలలో సిద్దేంద్రుని భామాకలాపం ఆవిర్భవించింది. సిద్దేంద్రుని భామాకలాపం భావజ్ఞానానికి, రాగజ్ఞానానికి, తాళ జ్ఞానానికి తావు. భరతుని నాట్య శాస్త్రానికి లక్ష్యం. అందువలననే విశ్వనాథ వారు తమ ఏకవీరలో "భామాకలాపం వడగట్టిన యలంకార భరత శాస్త్రము"ని నొక్కి వక్కాణించారు. అంతేకాదు భామా కలాపమొక ప్రకృష్ట బంధం. సిద్దేంద్ర యోగి భామాకలాపాన్ని రచించి ఆడిపాడి భరత విద్యలో ఆరితేరిన స్వగ్రామ వాసులకు నేర్పి అన్వర్థ కులపతియైనాడు. సంస్కృత రూపక మర్యాదలను, భరత లక్షణాన్ని జీర్ణించుకున్న కూచిపూడి భాగవతులు భామాకలాప ప్రయోగంతో పతాకస్థాయి చేరారు.

భామా కలాపాన్ని సిద్దేంద్రయోగి ముచ్చటగా మూడు పాత్రలతో ముగించాడు. అవి సత్యభామ, శ్రీకృష్ణుడు, మాధవి. భామాకలాపం అలౌకిక ఆనందప్రదాయి. అదొక అపూర్వ కలాప ప్రక్రియ ప్రభేదం. అదొక శృంగార హాస్యరస ప్రకృష్ట బంధం. ప్రబంధం. అది అద్వితీయ కలాపం.

## గొల్ల కలాపం – భాగవతుల రామయ్య :

కూచిపూడి భాగవతులు భామాకలాపం తరువాత 'గొల్లకలాపాన్ని' ప్రదర్శించనారంభించారు. ఈ గొల్లకలాపానికి ఆయువుపట్టు 'యజ్ఞపట్టు'. దీనిని శ్రీ భాగవతుల రామయ్యగారు రచించి గొల్లకలాపంలో ప్రక్షిప్తం చేశారు. ఇదొక వేదాంత దృశ్య కావ్యకళా ఖండం. ఇందు గొల్లభామ, బ్రాహ్మణుడు ముఖ్యపాత్రలు. ఈ గొల్లభామ బ్రాహ్మణులకు కుల వ్యవస్థపై కొంత వాదోపవాదాలు జరుగుతాయి. కడకు కుల వ్యవస్థ అనర్థం అని తేలుస్తారు. శ్రీ భాగవతుల రామయ్యగారు ఈ గొల్లకలాపంలో 'యజ్ఞపట్టు'లో జీవుడు గర్భంలో ప్రవేశించినది

మొదలుకొని పడే వేదన - జీవుని - వేదన అత్యద్భుత ఘట్టం. యజ్ఞపట్టు అనటంకన్నా 'యజ్ఞఘట్టం' అంటే భాషా ప్రియులందరికి ఆనందం. కాని కూచిపూడి వారెందుకనో యజ్ఞపట్టు అంటారు. బ్రహ్మ జ్ఞానాన్ని సామాన్య జనానికి దృశ్య రూపంలో అందించే ప్రయత్నం అద్భుతం. ఈ ప్రయత్నంలో కూచిపూడి భాగవతులు సఫలీకృతులయ్యారు.

## కూచిపూడి యక్ష గానం - చింతా వెంకటరామయ్య :

కూచిపూడిలో ఈ భాగవత కళను ప్రచారం చేస్తూ మనుగడ సాగించు కళాకారుల సంఖ్య కాలక్రమంగా పెరిగింది. కళాకారుల మనుగడ కష్టం కాజొచ్చింది. దీనితో శ్రీ చింతా వెంకటరామయ్య నూతన ప్రక్రియను ప్రవేశపెట్టాలని ఆలోచించి యక్షగానాన్ని ప్రవేశపెట్టారు.

కూచిపూడి యాక్షగాన సరస్వతీ సమారంభం శ్రీ చింతా వెంకటరామయ్యతో ఆరంభమైంది. శ్రీ చింతా వెంకటరామయ్య అసమాన శేముషీ ప్రజ్ఞాదురంధరుడు, ప్రతిభాశాలి. సంగీత సాహిత్య నాట్య కళావిద్యావేత్త, చతుర వచోవిలాసుడు.

శ్రీ చింతా వెంకట రామయ్య దేశీయమైన యక్షగానాన్ని తీసికొని భరతుని భావరాగ తాళ నాట్యాలతో పరిష్కరించి ప్రయోగించ ప్రారంభించాడు. ఆంధ్రదేశంలో కూచిపూడి యక్షగానం నేటికి సజీవంగా ఉన్నదంటే శ్రీ చింతా వెంకటరామయ్యే కారణం. కూచిపూడి యక్షగానాన్ని చతుర్విధాభినయ సమాహార కళాస్వరూపంగా శ్రీ చింతా వెంకటరామయ్య తీర్చిదిద్దాడు.

శ్రీ చింతా వెంకటరామయ్య మొలుత ప్రహ్లాద, ఉషాపరిణయం, రామనాటకం, శశిరేఖా పరిణయం, గయ నాటకం, విరాట పర్వనాటకాలంకారం, సత్యహరిశ్చంద్రీయం, రామ నాటకం, రుక్మిణీ పరిణయం, రుక్మాంగద చరిత్ర మొదలగు యక్షగానాలకు సంగీత నాట్య ప్రదర్శ బాణీలనేర్పరచారు. యక్షగానాలకు సందర్భోచితంగా,పాత్రోచితంగా రసోచితంగా బాణీలు' కట్టారు. అవి శ్రవణానందకరంగా వుండుటచే ఆంధ్రావళి హృదయాలలో కూచిపూడి యక్షగానం తిష్ఠవేసింది. శ్రీ చింతా వెంకటరామయ్య తన సొంత మేళంలోని నట్టవోజులకు పాత్రధారణ విషయంలో శిక్షణనిచ్చి తాను కీలకమైన సూత్రధారునిగ

వ్యవహరించేవారు. అంతేకాదు. తాను తన దేహదారుఢ్యానికి తగ్గట్లు వాల్మీకి, నారదుడు, ఇత్యాది ఋషి పాత్రలను పోషించేవారు. శ్రీ చింతా వెంకటరామయ్య యక్షగానాలతో కూచిపూడి నాట్యాన్ని సుసంపన్నం చేశాడు. అంతేకాదు. కూచిపూడి యక్షగానాల్ని తమిళ, కేరళ, కర్నాటక రాష్ట్రాలలో ప్రదర్శించి, ప్రచారంచేసి, కూచిపూడి నాట్యకళకు అఖండఖ్యాతి నార్జించారు.

## యక్షగానం – శ్రీ చింతా కృష్ణమూర్తి :

శ్రీ చింతా వెంకటరామయ్య తరువాత కూచిపూడి యక్షగాన వైశిష్ట్యాన్ని భారతదేశమంతటా ప్రచారం చేసిన ఘనత "భరత కళాప్రపూర్ణ" శ్రీ చింతా కృష్ణమూర్తిగారికి దక్కుతుంది.

## యక్షగానం – వేదాంతం సత్యనారాయణ శర్మ :

'పద్మ శ్రీ' వేదాంతం సత్యనారాయణ శర్మ శ్రీ చింతా కృష్ణమూర్తి ప్రియ శిష్యుడు. శ్రీ సత్యనారాయణ శర్మ, శ్రీ చింతా కృష్ణమూర్తిని శుశ్రూషించి ఉష, భామా, మోహిని యిత్యాది యక్షగాన నాయిక పాత్రలను నేర్చుకుని శ్రీ చింతా కృష్ణమూర్తి గారి మేళంలో భారతదేశమంతా యక్షగానాల్ని ప్రచారం చేసి భారతదేశ ప్రభుత్వంచే 'పద్మ శ్రీ' బిరుదాంచితులయ్యారు.

## ఏకపాత్ర కేళికలు – 'నాట్య కళానిధి' శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి :

శ్రీ చింతా వెంకటరామయ్య సమకాలీనులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు. శ్రీ శాస్త్రిగారు ఏక పాత్ర కేళికలను పెంచి వాటికి చక్కని రూపమిచ్చి నేర్పి ప్రచారం గావించారు. శ్రీ శాస్త్రిగారు అష్టపదులు, జావళీలు, తరంగాలు, కీర్తనలు, శ్లోకాభినయం మొదలగు కూచిపూడి వ్యష్ఠ నాట్యాంశాలకు రమణీయ రూపకల్పనచేసి ప్రచారం చేశారు. జతికట్టు, జతిస్వరం, అడ్డీలు, స్వరపల్లవులు, కౌత్తాలు, తిల్లానాలు మొదలగు నృత్తాంశాలను నయనానందకరంగా నర్తన నేర్పారు. ఈనాడు ఆంధ్రదేశంలో ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులందరు ప్రత్యక్షంగానో పరోక్షంగానో శ్రీ శాస్త్రిగారి శిష్య ప్రశిష్యులే. నేడు ప్రదర్శించు వ్యష్ఠ నాట్యాంశాలన్నీ శ్రీ శాస్త్రిగారి అనుసరణలే మానస పుత్రికలే!

## నృత్య నాటకాలు - డా॥ వెంపటి చినసత్యం :

కూచిపూడి కళాక్షేత్రంలో యక్షగానం ఏకపాత్ర కేళికల తరువాత ప్రముఖ స్థానం ఆక్రమించేవి కూచిపూడి శ్రీ వెంపటివారి నృత్య నాటకాలు. ఈ నృత్య నాటక ప్రక్రియ, యక్షగానానికి మానసపుత్రికే. ఈ నృత్య నాటిక ప్రపంచ పరమేష్ఠి డా॥ వెంపటి చినసత్యం. శ్రీ చినసత్యం నృత్య నాటక ప్రయోక్త. వీరు క్రొత్త పాతల మేలు కలయికలతో క్షీరసాగర మధనంచేసి ఆంధ్రావళికి అమృతాన్ని పంచారు. తరువాత శ్రీ కృష్ణపారిజాత పరిమళాలను పరివ్యాప్తం చేశారు. 'విప్రనారాయణ', చండాలిక, కళ్యాణ రుక్మిణి, శాకుంతలం, మేనకా విశ్వామిత్ర, శ్రీనివాస కళ్యాణం, హరవిలసాలకు చక్కని నాట్యీకరణంచేసి ప్రపంచమంతటా ప్రచారం చేస్తున్నారు.

ఈ విధంగా కూచిపూడి నాట్యకళ సంస్కృత రూపకాలతో ఆరంభమై, సిద్ధేంద్రుని భామాకలాప పారిజాత పరిమళాలను వెదజల్లుతూ, భాగవతుల రామయ్యగారి గొల్లకలాపంతో జ్ఞానప్రదాయియై, శ్రీ చింతా వెంకటరామయ్య యక్షగానాలతో నూరేళ్లు నిండి పండి, శ్రీ శాస్త్రిగారి ఏకపాత్ర కేళికలతో కూచిపూడి నాట్యఖేలలు రసలీలలై, డా॥ వెంపటి చినసత్యం నృత్య నాటకాలతో కూచిపూడి నాట్య యశశ్చంద్రికలు ప్రపంచ పరివ్యాప్తం అగుట కూచిపూడి కళాకారులకు, ఆరు కోట్ల ఆంధ్రులకు ఆనందదాయకమైన విషయం. గర్వకారణం అయిన విషయం.

# కూచిపూడి నాట్య విశిష్టత

భారతదేశంలోని ప్రాచీన శాస్త్రీయ నాట్య సంప్రదాయాలన్నింటిలోకి కూచిపూడి నాట్యం పురాతనమైందని చారిత్రకాధారాలు చెబుతున్నాయి. భారతీయ శాస్త్రీయ నాట్య సంప్రదాయాలకు లక్షణ గ్రంథం నాట్య శాస్త్రం. ఇది భరతుని విరచితం. ఈ నాట్య శాస్త్రానికి కూచిపూడి నాట్యం అన్ని విధాల లక్ష్యభూతమైంది. నాట్యశాస్త్రం తరువాత కూచిపూడి నాట్యానికి ప్రామాణిక గ్రంథం నందికేశ్వరుని అభినయదర్పణం. అభినయదర్పణ ఆది మధ్యమాంతలకు లక్ష్యోదాహరణంగా కూచిపూడి నాట్యం నిలుస్తుంది. ఇక కూచిపూడి నాట్య ప్రయోగ సరణి భరతుని సంప్రదాయానుసరణం. సంగీతానికి కూచిపూడి వారికి శారఙ్గ దేవుని సంగీత రత్నాకరం ప్రామాణిక గ్రంథాలలో ఒకటి. ఆహార్యాభినయం భరత మతానుసారమే. సాత్త్వికాభినయంగూర్చి వేరే చెప్పపనిలేదు.

"ఆంగికో వాచికశ్చైవ హ్యాహార్యః సాత్వికాస్తధా
చత్వారోఽభినయాహ్యేతే విజ్ఞేయా నాట్యసంశ్రయాః" *

అన్న భరతుని ఆంగిక వాచిక. ఆహార్య సాత్త్వికాభినయాలలో కూచిపూడి వారు తూచా తప్పకుండా పాటిస్తారు. అసలు కూచిపూడి నాట్యంలో అశాస్త్రీయమే కనబడదు. చతుర్విధాభినయ సంశోభితమైంది కూచిపూడి నాట్యం.

అందుకనే కూచిపూడి నాట్యం భావ, రాగ, తాళలయాభిజ్ఞమైన భరతంగా శోభిల్లుతోంది. కూచిపూడి నాట్యంలో రససిద్ధి నాట్యసిద్ధి ప్రధానంగా కన్పడుతుంది. అంతేకాదు.

"వేద విద్యేతి హాసానా
మాఖ్యాన పరికల్పనమ్
వినోద కరణం లోకే
నాట్యమే తద్భవిష్యతి" [1]

---

*. నాట్య శాస్త్రం (అనువాదం) పుట 194 శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావు.

1. నాట్య శాస్త్రం (అనువాదం) పుట 194 శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావు.

కూచిపూడి నాట్యంలో సంస్కృత రూపకాలు, కలాపాలు, యక్షగానాలు, వ్యస్థ నృత్యాంశాలు (ఏక పాత్ర కేళికలు) నృత్య నాటకాలు ప్రదర్శనకు చోటు చేసుకున్నాయి. ఈ ప్రక్రియపై భేదాలన్ని ప్రయోగంలో శాస్త్రీయాలే.

ఇక కూచిపూడివారు ప్రదర్శించు నాట్యానికి వేద వేదాంగాలు, రామాయణ, భాగవత, భారతాది ఇతిహాసిక ఇతివృత్తాలే పాఠ్యాలు. అవి కూచిపూడి నాట్యానికి శరీరమైతే రసం ఆత్మ ఔతుంది. ఈ ఇతిహాస కథలను సామాన్యజనానికి నాట్య వ్యాఖ్యాన రూపంలో కూచిపూడివారు పరికల్పనం చేశారు. భారతదేశంలో వేదవేదాంగాలు ఇతిహాసాలు ఉన్నంతకాలం, గౌరవం పొందుతున్నంత కాలం కూచిపూడి నాట్యం గౌరవంగా మనుగడ సాగిస్తుంది.

కాల ప్రవాహంలో భారతదేశంలో ఎన్ని మతాలు వచ్చినా హిందూ మతం నిలద్రొక్కుకుని చెక్కు చెదరకుండా ఎలా వుందో అలాగే భారతదేశంలో కూచిపూడి నాట్యం తరువాత ఎన్ని శాస్త్రీయ నృత్యాలు వచ్చినా కూచిపూడి నాట్యం మాత్రం చెక్కు చెదరలేదు. చెక్కు చెదరదు. అంతేకాదు. అన్నిటికన్నా మిన్నయై వైశిష్ట్యం కలిగి పండిత పామర జనంచే గుర్తింపు పొందుతోంది. ఆనందింపబడుతోంది.

"దుఃఖార్తానాం శ్రమార్తానాం
శోకార్తానాం తపస్వినాం
విశ్రాంతి జననే కాలే
నాట్యమే తద్భవిష్యతి" [1]

అని భరతుడు తన నాట్యశాస్త్రంలో నాట్య ప్రయోజనాన్ని ప్రవచించాడు. కూచిపూడి నాట్యం పుట్టిన నాటి నుండి నేటి వరకు దుఃఖార్తులకు, శ్రమార్తులకు, శోకార్తులకు, తపస్వి జనులకు విశ్రాంతి కలుగజేస్తోంది. బ్రహ్మానంద సహోదరమైన ఆనందాన్ని అందిస్తోంది. ఇదే కూచిపూడి నాట్య వైశిష్ట్యం. ఇదే కూచిపూడి నాట్య పరమ ప్రయోజనం.

గట్టిగా బోధించటానికి ఆంగ్లంవలె, ఆంధ్రంవలె, హిందీవలె, సైన్సువలె నాట్యం ఒక బోధన విషయం కాదు. ఇది నిత్య జీవితంలో ఒక భాగం అనుటకన్నా జీవితమే నాట్యం అంటే బాగుంటుందేమో! అందుకనే

---

1. నాట్య శాస్త్రం (అనువాదం) పుట 15 శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావు.

# కూచిపూడి నాట్యం - నాట్య శాస్త్రానుశీలనం

శ్లో॥ ప్రణమ్య శిరసాదేవౌ।
పితామహమహేశ్వరౌ॥
నాట్యశాస్త్రం ప్రవక్ష్యామి।
బ్రహ్మణాయదుదాహృతమ్॥

అని భరతుడు నాట్యశాస్త్ర ప్రవచనమునకు పూనుకొనినాడు. భరతుని నాట్యశాస్త్రమున శ్లోకముల సంఖ్య వివాదగ్రస్తము. కాని నాట్యశాస్త్రకర్త భరతముని అనుటలో ఎట్టి విప్రతిపత్తియు లేదు. భారతీయ ఆలంకారిక శాస్త్ర గ్రంథములలో నాట్యశాస్త్రము ప్రథమమైనది, ప్రధానమైనది. భారత దేశములోని భాషావేత్తలకు, సాహిత్య కోవిదులకు, అందరికినీ శిరోధార్యము అయిన గ్రంథముగా భరతుని నాట్య శాస్త్రము భాసిల్లుచున్నది. భరతుని కాలము, నాట్యశాస్త్ర గ్రంథ రచనాకాలము వివాదగ్రస్తము. ప్రస్తుతమునకు మనకు అవి అప్రస్తుతములు. భరతుడు తన నాట్యశాస్త్రమును ఒక మహోన్నత ఆలంకారిక శాస్త్ర గ్రంథముగా రచించవలెననెడి సంకల్పము సిద్ధించినది. ఇది భారతీయుల భావన.

పైన తెల్పిన భరతుని ప్రార్థనా శ్లోకమే కూచిపూడి నాట్యాభ్యాసమున ప్రార్థనా శ్లోకమైనది.

భరతుడు ఈ నాట్యశాస్త్రమును ముప్పది ఆరు అధ్యాయముల గ్రంథముగా బృహత్ ప్రణాళికను యేర్పరచినాడు. సహజముగ నాట్యశాస్త్ర గ్రంథము తలపునకు రాగానే సామాన్యులందరు ఇది నాట్య గ్రంథమను కొందురు. కాని, భరతుడు ఈ గ్రంథమున నాట్యేతరములైన సాహిత్య విషయములనెన్నింటినో ప్రవచించెను. కాని, ముఖ్యముగా ఇందు

శ్లో॥ రసాభావాహ్యభినయాః।
ధర్మవృత్తి ప్రవృత్తయః॥
సిద్ధిస్వరాః తథాతోద్యం।
గానం రంగశ్చ సంగ్రహః॥

రసములు, భావములు, అభినయములు, ధర్మలు, వృత్తులు, ప్రవృత్తులు, సిద్ధులు, స్వరములు, ఆతోద్యములు, గానములు, రంగములు అను ఈ పదునొకండు విషయముల స్వరూపమే నాట్యవేద సంగ్రహము. కూచిపూడి నాట్యముననను పైన భరతుడు తెల్పిన పదనొకొండు విషయములే ప్రముఖ స్థానము వహించుచున్నవి.

1. రసములు :

శ్లో॥ శృంగార హాస్యకరుణా రౌద్ర వీరభయానకాః ।
బీభత్సాద్భుత సంజ్ఞాచేత్యష్టౌ నాట్యే రసాఃస్మృతాః ।

శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము.

2. స్థాయి భావములు :

శ్లో॥ రతిర్హాసశ్చ శోకశ్చ ।
క్రోధోత్సాహౌ భయంతథా ॥
జుగుప్సా విస్మయశ్చేతి ।
స్థాయి భావాః ప్రకీర్తితాః ॥

శృంగారము - రతి, హాస్యము - హాసము, కరుణము - శోకము, రౌద్రము - క్రోధము, వీరము - ఉత్సాహము, భయానకము - భయము, బీభత్సము - జుగుప్స, అద్భుతము - విస్మయము.

భరతుడు రసప్రకరణమున పైన పేర్కొనిన ఎనిమిదింటిని ప్రధాన రసములుగా పేర్కొనెను. కాని తదనంతర కాలమున ఆలంకారికులు శాంతమును ప్రధాన రసములలో చేర్చి నవరసములనిరి. దీనిస్థాయి భావము శమము.

భావములు - సంచారి (వ్యభిచారి)

శ్లో॥ నిర్వేదగ్లాని శంకాఖ్యాస్తథాసూయా మదః శ్రమః ।
ఆలస్యం చైవదైన్యంచ చింతా మోహః స్మృతిర్ధృతిః ॥
వ్రీడా చపలతాహర్ష ఆవేగో జడతా తథా ।
గర్వోవిషాద ఔత్సుక్యం నిద్రాపస్మార ఏవచ ॥
సుప్తం విబోధోఽ మర్షశ్చాప్యవహిత్థ మథోగ్రతా ।
మతిర్వ్యాధిస్తథోన్మాదస్తథా మరణమేవచ ॥
త్రాసశ్చైవ వితర్కాశ్చ విజ్ఞేయా వ్యభిచారిణః ॥
త్రయస్త్రింశదమీ భావాః సమాఖ్యాతాస్తునామతః ॥

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | నిర్వేదము | 2. | గ్లాని | 3. | శంక |
| 4. | అసూయ | 5. | మదము | 6. | శ్రమము |
| 7. | ఆలస్యము | 8. | దైన్యము | 9. | చింత |
| 10. | మోహము | 11. | స్మృతి | 12. | ధృతి |
| 13. | వ్రీడ | 14. | చపలత | 15. | హర్షము |
| 16. | ఆవేగము | 17. | జడత | 18. | గర్వము |
| 19. | విషాదము | 20. | ఔత్సుక్యము | 21. | నిద్ర |
| 22. | అపస్మారము | 23. | సుప్తము | 24. | విబోధము |
| 25. | అమర్షము | 26. | అవహిత్థము | 27. | ఉగ్రత |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 28. | మతి | 29. | వ్యాధి | 30. | ఉన్మాదము |
| 31. | మరణము | 32. | త్రాసము | 33. | వితర్కము. |

తదనంతర కాలమున భరతుని రససంఖ్యలో మార్పు వచ్చినది కాని, పైన పేర్కొనిన సంచారి (వ్యభిచారి) భావముల సంఖ్యలో మార్పు రాలేదు. అనగా శాంత రససిద్ధికి మిగిలిన రసములవలె సంచారి (వ్యభిచారి) భావముల అవసరము కన్పట్టకపోయి యుండవచ్చును. భరతుని రససూత్రమే కూచిపూడి నాట్య ప్రయోగమున రసోత్పత్తికి మార్గమైనది.

3. అభినయములు

శ్లో॥ ఆంగికోవాచికశ్చైవహ్యాహార్యః సాత్త్వికస్తథా।
చత్వారోఽభినయాహ్యేతే విజ్ఞేయానాట్య సంశ్రయాః ॥

1. ఆంగికము (శారీరాభినయము) 2. వాచికాభినయము (వాగభి నయము) ఆహార్యము (అంగరచనము వస్త్రభూషాది ధారణము) 4. సాత్త్వికము (సత్త్వ సంబంధమైన అభినయము) అని భరతుడు చతుర్విధాభి నయములను పేర్కొనెను. ఇందు

(1) ఆంగికాభినయము

ఆంగికాభినయమును గూర్చి భరతుడు 9వ అధ్యాయములో హస్తాభినయము - అసంయుత హస్తములు, సంయుత హస్తములు, హస్తాభి నయ విధానము - నృత్త హస్తములు - కరణ సంశ్రయములైన హస్తములు - హృదయకర్మ, పార్శ్వకర్మ, జఠరకర్మ, కటికర్మ, ఊరుకర్మ, జంఘాకర్మ, పాదకర్మ, 10వ అధ్యాయములో చారీ విధానము - చారి - భౌమీచారులు - భౌమచారుల వినియోగము - ఆకాశికీచారులు - ఆకాశికీ చారుల విని యోగము - స్థానములు - వ్యాయామములు - సౌష్ఠవము - చతురశ్రీ అంగము - ధనుష్కరణములు - వ్యాయామీము - 11వ అధ్యాయములో ఆకాశికీమండలములు - భౌమమండలముల గూర్చి వివరించెను. ఈ గ్రంథమున కూచిపూడి నాట్యవిశిష్టత అను అధ్యాయములో ఆంగికాభి నయమున భరతుని అసంయుత, సంయుత హస్తములకు కూచిపూడి నాట్యమునగల స్థానమును వివరించితిని.

(2) వాచికాభినయము

14వ అధ్యాయమునందు వాచికాభినయమున వ్యాకరణము, పాఠ్యము, స్వరాదులు, శబ్దలక్షణములు, నామాదులు, ఛందస్సు, కావ్యద్వైవిధ్యము, ఛందములు, వృత్తసంఖ్య, త్రికములు, ఛందములు, త్రికములు, సంపదాదులు, ప్రస్తారము, ఉద్దిష్టము, నష్టవృత్త జ్ఞానము, 15వ అధ్యాయమున వృత్తములు - సమవృత్త భేదములు - 53 పద్యావృత్త భేదములు - ఇతర వృత్త భేదములు 6 ఆర్యావృత్త భేదములు - ఆర్యాగీతి లక్షణములను 16వ అధ్యాయమున

లక్షణములు - అలంకారములు - గుణములు, దోషములను, 17వ అధ్యాయమున భాషా, సంబుద్ధి, నామ, కాకు స్వరవిధానములను పేర్కొనెను. తదనంతరకాలమున ప్రాంతీయ భాషా భేదములననుసరించి దేశీయ ఛందములైన కందము, కందార్థము, ద్విపద, సీసము, సీసార్థము, రగడ, దరువు, ఏలలు, చంద్రిక, అర్ధ చంద్రిక ఇత్యాదులకు స్థానములభించినది.

ఈ విషయములకు నాట్యశాస్త్రమున ఆధారములులేవు. పైన పేర్కొనిన వాచికాభినయ విషయమున భరతుని మార్గమున కూచిపూడి వారు పయనించుటచే కూచిపూడి నాట్యప్రయోగములు రససిద్ధిపొందుచున్నవి.

(3) ఆహార్యాభినయము

21వ అధ్యాయమున ఆహార్యాభినయము - ఆహార్యాభినయ ప్రాధాన్యము - పుస్తము - అలంకారము - పురుషుల భూషణములు - స్త్రీల భూషణములు - అలంకార ఔచిత్యము - వస్త్రవిధి - అమరావతీ శిల్ప చిత్రములు ఔచిత్యము - అంగరచన - వర్ణములు - స్వభావసంయోగజ ఉపవర్ణములు - వర్తనము - ఉత్తమనటుడు - ప్రాణులు - అప్రాణులు - ఆయా ప్రకృతుల వర్ణభేదములు - శ్మశ్రుకర్మ - వేషములు - అమరావతీ శిల్పచిత్రములు - ప్రతిశిరములు - కేశరచనము - అమరావతీ శిల్ప చిత్రములు - దృష్టుల ప్రాధాన్యము సంజీవము - ప్రహరణములు - జర్జరము - దండకాష్ఠము - ప్రతి శీర్షకనిర్మాణము - నాట్యోపకరణములను గూర్చి ఆహార్యాభినయమున భరతుడు ప్రవచించెను. కూచిపూడి పాత్రలు పాత్రోచితమగు ఆహార్యమును భరతోక్తిని పాటించుటచే నయానానందకరములై రసవంతములగు చున్నవి.

(4) సాత్త్వికాభినయము

"పరగత సుఖదుఃఖాది భావనయా భావితాంతః కరణత్వం సత్త్వం
తతో భవాస్సాత్త్వి కాః"

సుఖదుఃఖాది భావములవలన అంతఃకరణమునందు సత్త్వము ఏర్పడును. ఏతత్ సత్త్వము నుండి ఏర్పడు భావమును సాత్త్వికమందురు. ఈ సాత్త్వికభావమును భరతుడు ఎనిమిది విధములుగా ప్రవచించెను. అవి :

శ్లో॥ స్తంభః స్వేదోఽథరోమాంచః
స్వరభంగోఽథవేపథుః ।
వైవర్ణ్యమశ్రు ప్రలయ
ఇత్యష్టౌసాత్త్వికాఃస్మృతాః ॥

స్తంభము, స్వేదము, రోమాంచము, స్వరభంగము, వేపథువు, వైవర్ణ్యము, అశ్రువు, ప్రళయము - భరతుడు పేర్కొనిన చతుర్విధాభినయములలో

సాత్త్వికాభినయము పరమోత్కృష్టమైనది. ఈ శీర్షిక క్రింద భరతుడు 22వ అధ్యాయమున సామాన్యాభినయములో భాగముగా సాత్త్వికాభినయము - అలంకారభేదములు, అంగజవికారములు - స్త్రీలకు స్వభావజములైన అలంకారములు - అయత్నజములైన స్త్రీల అలంకారములు-పురుషుల సత్త్వ భేదములు, శరీరాభినయము - ఆరు భేదములు (సూచాభినయాదులు) వాచికాభినయము - వాచికాభినయమందలి ఇంకొక విభజన పద్ధతి - బాహ్య అభ్యంతర నాట్యములు - ఇంద్రియ ఇంద్రియార్థముల అభినయము- మనస్సును నిర్దేశించుట - కామోపచారము - కామము - శృంగారము - సుఖమునకు స్త్రీలు మూలము. స్త్రీల శీలభేదములు 23. ఉపచారము - సుఖమునకు స్త్రీలే మూలము. బాహ్య అభ్యంతర కామోపభోగము - కామోత్పత్తి - దశకామావస్థలు - కామావస్థల సామాన్యాభినయము - అభ్యంతర కామోపచారము - వాసకోచితకాలములు - అష్టవిధనాయికలు (వాసక సజ్జాదులు) అష్టవిధనాయికాభినయము. రంగమున నిషిద్ధములు - నాయకుని కొరకు ప్రతీక్ష, ఈర్ష్య, ఈర్ష్యాభినయము - రంగమున నిషిద్ధములు, కామోపచారమందలి సంబోధనలు - సాత్త్విక భావములక్రింద పేర్కొనెను. చతుర్విధాభినయాలలో సాత్త్విక భావము ఉత్కృష్టమైనది. విలక్షణమైనది. విశిష్టమైనది. ఈ సాత్త్వికభావ ప్రదర్శనలో కూచిపూడి వారిది అందెవేసిన చెయ్యి. ఈ విషయమున వీరెందరో నటులకు మార్గదర్శకులై నారు. వీరి విలక్షణతకు, విశిష్టతలకు ఆధారము భరతుని నాట్యశాస్త్రము - సాత్త్వికాభినయము.

**4. ధర్మలు :**

శ్లో ॥ లోకధర్మి నాట్యధర్మి ధర్మీతి ద్వివిధః స్మృతిః,

1. లోకధర్మి 2. నాట్యధర్మి అని ధర్మలను రెండు విధములుగా 13వ అధ్యాయమున భరతుడు పేర్కొనెను.

**1. లోకధర్మి :**

శ్లో : స్వభావోపగతం శుద్ధం త్వధికృతం తథా ।
లోకవార్తా క్రియోపేత మంగలీలా వివర్జితమ్ ॥

శ్లో : స్వభావాభినయోపేతం నానాస్త్రీ పురుషాశ్రయమ్ ।
యదీదృశం భవేన్నాట్యం లోకధర్మీతుసాస్మృతా ॥

- సహజముగా జనించునట్టి స్థాయి - వ్యభిచార్యాది భావములతో కూడినదియును, కవి బుద్ధి కృతమైన రంజనా వైచిత్రి లేనిదై శుద్ధముగా ఉన్నదియును, లోకప్రసిద్ధములైన వ్యవహారములతో కూడినవియును, అంగవర్తనాదులు లేనిదియును, స్వభావాభినయముతో కూడినదియును, నానా స్త్రీ పురుషాశ్రయమును అగునాట్యము 'లోకధర్మి'కి చెందినదగును. ఏ విధమైన వైచిత్రియు లేనిదై కేవలలోకస్వభావానుగుణముగా వుండెడి నాట్యము, లేదా

రూపకభాగము 'లోకధర్మి' అగునని సారాంశము. కూచిపూడి నాట్యాచార్యులు లోకజ్ఞులు లోకపరిశీలకులు అగుటచే వారి నాట్య ప్రయోగములందు లోకధర్మి స్వభావ సిద్ధముగ సహజముగ కన్పట్టుచుండును.

నాట్యధర్మి :

ఆంధ్రదేశంలో శాస్త్రీయ నాట్యకళ ప్రాదుర్భవించి విస్తరించిన తీరును పరిశీలించి పరిశోధకులు రెండు విధములుగా వింగడించినారు. 1. నట్టువమేళం 2. నాట్యమేళం - నట్టువ మేళమునందు గురువు ప్రయోక్తవినా అందరు స్త్రీలే. నాట్యమేళము నందు భాగస్వాములందరు పురుషులే. స్త్రీ భూమికలను కూడా పురుషులే నిర్వహింతురు. కూచిపూడి వారు సంస్కృత రామాయణ, భారత, భాగవత అష్టాదశ పురాణ కథలు ఇతివృత్తములుగా గల ఛండకౌశికము, వేణీ సంహారము, ఉత్తరరామచరితము, కుమార సంభవము, శాకుంతలము మొదలుగాగల సంస్కృత రూపకములను భావరాగ తాళ లయాభిజ్ఞమైన భరతముతో పరిష్కరించి భరతమతానుసారముగా ప్రయోగించి భాగవతులైరి. తదనంతర కాలమున "సిద్ధేంద్రుని భామాకలాపము" బహువారములుగా ప్రదర్శించి భాగవతులైరి" అని కొందరు పరిశోధకులు భావన. కాని సిద్ధేంద్రునికి పూర్వమే కూచిపూడి వారు నాట్యమేళముల వారు భాగవతులైరని, సిద్ధేంద్రునికి పూర్వమే కూచిపూడిలో నాట్యకళ తిష్టవేసియున్నదని స్థానిక కళాకారుల, పరిశోధకులు అభిప్రాయము. మరి కొంతకాలమునకు కూచిపూడియే భాగవతుల కూచిపూడియైనది. కొందరు సిద్ధేంద్రుడే కూచిపూడి మేళములందు స్త్రీ సహభాగత్వమును నిషేధించిరని చెప్పుదురు. సిద్ధేంద్రునికి పూర్వము కూచిపూడి మేళములందు స్త్రీ సహభాగత్వము కన్పట్టదు. ఏది ఏమైనా కూచిపూడి నాట్య మేళాభాగవతములందు స్త్రీకి ప్రాతినిధ్యము లేకపోవుట నిర్వివాదాంశము. సుమారు ఏడున్నర దశాబ్దములకు పూర్వము నుండియే స్త్రీ కూచిపూడి నాట్య రంగస్థలమున దర్శనమిచ్చుచున్నది. ఇక పురుషుడు స్త్రీ భూమికను ధరించుట అనునది కూచిపూడి నాట్య మేళములందు వినా మరియే ఇతర భారతీయ శాస్త్రీయ నాట్యసంప్రదాయములందు కన్పట్టదు. శ్రీ కృష్ణదేవ రాయలు తన ఆముక్తమాల్యదలో 'భ్రుకుంసులు" అనుపదమును ప్రయోగించెను. ఏతత్ పదార్థము ఏమనగా స్త్రీ వేషమును ధరించు పురుషుడు అని నిఘంటువులు నొక్కి వక్కాణించుచున్నవి. పై పాఠ్యమును పరిశీలింప పురుషులు స్త్రీ భూమికను ధరించుట ఎంతో ప్రాచీనమైన విషయంగా కన్పట్టుచున్నది.

భరతుడు నాట్యశాస్త్రమున లోకధర్మిని ప్రవచించు సందర్భమున "నానాస్త్రీ పురుషాశ్రయ' మనుట గమనార్హము అంతేకాదు.

'అతివాక్యక్రియో పేతం

అతిసత్త్వాతి భావకం
లీలాంగ హారాభినయం
నాట్యలక్షణ లక్షితమ్'

సర్వాలంకార సంయుక్తం
అస్వస్థ పురుషా శ్రయం
యదీదృశం భవేన్నాట్యం
నాట్యధర్మీతు సాస్మృతా -

ఇతిహాసాదులందుండు అర్థములను అతిక్రమించిన కవి బుద్ధి కృతరంజన వైచిత్రి (అనగా కల్పనలు) కలదియును, సహజములగు ప్రకృతిని చిత్తవృత్తి అతిక్రమించిన కవి కల్పితములను ప్రకృతి చిత్తవృత్తి విశేషములతో కూడినదియును, శోభాప్రధానములును, మనోహరములును అగు అభినయములు కలదియును, నాట్యలక్షణములతో కూడినదియును, సర్వ అలంకారయోజనతో కూడినదియును, ఇక అస్వస్థపురుషుడు అనగా స్వస్థతలేని పురుషుడు ఈ విషయము వ్యాఖ్యానము కోరుచున్నది. పురుషుడు పురుషపాత్రను ఆరోపించుకొని నటించుట, అభినయించుట రూపారోపణము అంటారు. ఇది స్వస్థత క్రింద లెక్క. పురుషుడు స్త్రీ పాత్రను ఆరోపించుకొని నర్తించుట, అభినయించుట, నటించుటను రూపానురూపమందురు. ఇది అస్వస్తతక్రిందలెక్క. అనగా పురుషుడు పురుష పాత్రను ధరించుట, స్వస్తతగను రూపారోపణముగను, పురుషుడు స్త్రీ భూమికను ధరించుట అస్వస్థతగను రూపాను రూపముగను గ్రహించవలసియున్నది.

దీనినిబట్టి కూచిపూడి భాగవతనాట్య మేళములందు ప్రారంభము నుండి రూపానురూపము, రూపారోపణము కన్పట్టుచున్నవి.

స్త్రీ భూమికను పురుషుడు ధరించుట భరతుని మతమేనని భరతుని కభిమతమేనని తెలియనగును. కావుననే కూచిపూడి వారు ఈ ప్రక్రియకు పూనుకొనియుందురు.ఈ రూపానురూప ప్రక్రియ కూచిపూడి నాట్య విశిష్టతలలో పేర్కొనదగినది. ఈ ప్రక్రియ భారతీయశాస్త్రీయ నృత్య రీతులలో మరెక్కడా కానరాదు.

5. వృత్తులు :

శ్లో॥ భారతీ సాత్త్వతీ చైవకైశిక్యారభటీ తథా!
చత స్రో వృత్తయో హ్యేతా యాసు నాట్యం ప్రతిష్ఠితమ్॥

(1) భారతి (2) సాత్త్వతి (3) కైశికి (4) ఆరభటి ఈ నాలుగు వృత్తులయందే నాట్యము ప్రతిష్ఠితమైనదని భరతుడు 20వ అధ్యాయమున విపులీకరించెను.

కూచిపూడి నాట్యమున కైశికి వృత్తి అద్వితీయమైనది. ఇక భారతీ, సాత్త్వతీ, ఆరభటీ వృత్తులు కూచిపూడి వారి ప్రవృత్తులైనవి.

6. ప్రవృత్తుల :

శ్లో॥ ఆవంతీ దాక్షిణాత్యా చతథా చైవోఢ్ర మాగధీ।
పాంచాల మధ్యమా చేతి విజ్ఞేయాస్తు ప్రవృత్తయః ॥

(1) ఆవంతి (2) దాక్షిణాత్య (3) ఓఢ్రమాగధి (4) పాంచాలమధ్యమ అని భరతుడు 13వ అధ్యాయమున చతుర్విధ ప్రవృత్తులను గూర్చి ముచ్చటించెను.

7. సిద్ధులు :

శ్లో॥ దైవికీ - మానుషీ చైవ సిద్ధిః స్యాద్ ద్వివిధైవతు ॥

(1) దైవికి (2) మానుషి అను రెండుసిద్ధులను గూర్చి భరతుడు 27వ అధ్యాయమున ప్రవచించెను. కూచిపూడి నాట్య ప్రయోగము దైవ మానుష సిద్ధులతో గూడినది.

8. స్వరములు :

శ్లో॥ శారీర్యాశ్చైవవైణాశ్చ సప్త షడ్జా దయః స్వరాః,
(నిషాద - ఋషభ - గాంధార - మధ్య - పంచమ - ధైవతాః॥)

(1) షడ్జము (2) నిషాదము (3) ఋషభము (4) గాంధారము (5) మధ్యమము (6) పంచమాలు (7) దైవతము

సప్తస్వరములుగూర్చి గాంధర్వ వేద సంగ్రహమునుగూర్చి శృతము, మూర్చనలు, తానములు మొదలగు వానినిగూర్చి 28వ అధ్యాయమున 29వ అధ్యాయమున తంత్రీవాద్యములనుగూర్చి జాతులు, గతులు, ధాతువులు, వృత్తులు, వీణావాద్యము-బహిర్గీత విధులు గురించి ముచ్చటించెను. నృత్యప్రదర్శనమున వాచికాభినయమునందు బహిః ప్రాణములందును పైన పేర్కొనినవి బహిర్గతములు - కూచిపూడి నాట్యప్రయోగమున బహిః ప్రాణులు వాచికాభినయములు, భరతుని మతానుసారులై రసమార్గమున పయనించును.

(9) ఆతోద్యములు :

శ్లో॥ తతంచైతా వనద్ధంచ ఘనం సుషిర మేవచ।
చతుర్విధం చవిజ్ఞేయ మాతోద్యం లక్షణాన్వితమ్ ॥

(1) తతము - ఇది తంత్రీగతము (వీణ మొ॥) (2) అవనద్ధము (అనర్థము) ఇది పుష్కరము (చర్మముచే మూయబడిన మద్దెల మొదలగునవి (3) ఘనము - ఇది కాంస్య తాళము (కంచు తాళములు) (4) సుషిరము - ఇది వంశము (వేణువు మొ॥) భరతుడు 29వ అధ్యాయమున తతము, 34వ అధ్యాయమందు అవనద్ధము, 31వ అధ్యాయమందు ఘనము, 30వ అధ్యాయమునందు సుషిరములను గూర్చి సవిస్తరముగా పేర్కొనెను.

(10) గానములు :

శ్లో॥ ప్రవేశాక్షేప నిష్క్రామ ప్రాసాదిక మధాం తరమ్,
గానం పంచవిధం జ్ఞేయం ధ్రువాయోగ సమన్వితమ్ ॥

భరతుడు గానమును 5 విధములుగా విభజించెను. అవి

(1) ప్రవేశ గానము - (రంగమునందు ప్రవేశించు పాత్రయొక్క భావము ప్రకృతిని, అవస్థానమును సూచించు గానము)

(2) ప్రసాద గానము - ప్రవేశించిన పాత్ర యొక్క చిత్త వృత్తిని సామాజి లకు తెలియ చేయుగానము)

(3) ఆక్షేప గానము - (రసాంతరమును సూచించుటకు చేయబడుగానము)

(4) ఆంతర గానము - (గతి పరిక్రమణ నిరూపణాద్యవసరములం చేయబడు గానము)

(5) నిష్క్రామ గానము - (పాత్ర నిష్క్రమించునపుడు చేయబడు గానము)

ఈ గాన విషయమును గూర్చి భరతుడు 32వ అధ్యాయము పేర్కొనెను. కూచిపూడి యక్షగానములలోని దరువులు, భరతుడు పేర్కొని పంచవిధ గానములకు మానస శిశువులుగా కన్పట్టును.

(11) రంగములు :

చతురశ్రో - వికృష్టశ్చ రంగ స్త్రస్త్రశ్చ కీర్తితః ॥

(1) చతురశ్రము (2) వికృష్టము (3) త్రశ్రము - అని మూడు విధములుగ పేర్కొనెను. దీనిని గురించి భరతుడు 2వ అధ్యాయములో నాట్య మండప భేదములు - ప్రమాణములు, మధ్యమగృహము శ్రేష్ఠము - భూమి పరి శోధనము కొలతలు - వికృష్ట నాట్యమండప నిర్మాణము, చతుర్వర్ణ స్తంభ ములను స్థాపించుట. మత్త వారణి - రంగ పీఠ రంగ శీర్షము - శిల్పకర్మ కుడ్య నిర్మాణము, మండపాకారము, చిత్రకర్మ, చతురశ్ర నాట్య మండప నిర్మాణము, స్తంభములు, ఆసనములు, ద్వారములు, రంగపీఠ రంగ శీర్షములు (చతురశ్ర మండపము) త్ర్యశ్ర నాట్య మండపము పేర్కొనెను. కూచిపూడి నాట్యము తొలుత నాల్గు వీధులు కలియు నడివీధి, దేవాలయ కళ్యాణ మండపములు, తరువాత రాజదర్బారులు రంగస్థలములైనవి. అటు పిమ్మట ఆధునికకాల రంగస్థల విషయములందరికీ తెలిసినవే. మహోన్నతమైన భరతుని నాట్యశాస్త్రమందలి సారమును ఎంత సంగ్రహించి చెప్పినను కొంత మిగిలియే యుండును.

## కూచిపూడి నాట్యం ఆంగికాభినయం :

కూచిపూడి నాట్య ఆంగికాభినయంలోని అసంయుత, సంయుతహస్తాలు, పాదబేధాలు అభినయ దర్పణంలోనివే.

**అసంయుత హస్తాలు :**

శ్లో॥ "పతాకః త్రిపతాకోర్ధ పతాకః కర్తరీముఖః

మయూరాఖ్యోఽర్ధ చంద్రోశ్చ వ్యరాలః శుకతుండకః

ముష్టిశ్చ శిఖరాఖ్యశ్చ కపిత్థః కటకాముఖః

సూచీచంద్ర కలా పద్మకోశః సర్పశిరాస్తథా

మృగ శీర్షః సింహముఖః లాంగూలాశ్చల పద్మకః

చతురో భ్రమరశ్చైవ హంసాస్యో హంసపక్షకః

సందంశోముకులశ్చైవ తామ్రచూడః త్రిశూలకః

ఇత్య సంయుత హస్తానామష్టా వింశతిరీరితా"[1]

**వివరణం :**

1. పతాకం 2. త్రిపతాకం 3. అర్ధపతాకం 4. కర్తరీముఖం 5. మయూరం
6. అర్ధచంద్రం 7. అరాళం 8. శుకతుండం 9. ముష్టి 10. శిఖరం 11. కపిత్థం
12. కటకాముఖం 13. సూచీ 14. చంద్రకళ 15. సూచీ 14. చంద్రకల
15. పద్మకోశం 16. సర్పశీర్షం 17. మృగశీర్షం 18. సింహముఖం
19. లాంగూలం 20. సోలపద్మం 21. చతురం 22. భ్రమరం 23. హంసాస్యం
24. హంసపక్షం 25. చందంశం 26. ముకుళం 27. తామ్రచూడం
28. త్రిశూలం.

**సంయుత హస్తాలు :**

శ్లో॥ అంజలిశ్చ కపోతశ్చ కర్కటః స్వస్తి కస్తథా

డోలాహస్తః పుష్పపుట ఉత్సంగః శివలింగకః

కటకా వర్ధనశ్చైవ కర్తరీ స్వస్తి కస్తథా

శకటః శంక చక్రౌచ సంపుటః పాశకీలకౌ

మత్స్యః కూర్మో వరాహశ్చ గరుడో నాగబంధకః

ఖట్వా భేరుండ కాఖ్యాశ్చ అవహిత్థ స్తథైవచ

చతుర్వింశతి సంఖ్యాకాః సంయుతాః కథితాః కరాః"[2]

---

1. అభినయ దర్పణం (అనువాదం) పుట *145* శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావు.
2. అభినయ దర్పణం (అనువాదం) పుట *246* శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావు.

వివరణం : 1. అంజలి 2. కపోతం 3. కర్కటం 4. స్వస్తికం 5. డోల 6. పుష్పపుటం 7. ఉత్సంగం 8. శివలింగం 9. కటకావర్ధనం 10. కర్తరీ స్వస్తికం 11. శకటం 12. శంఖం 13. చక్రం 14. సంపుటం 15. పాశం 16. కీలకం 17. మత్స్య 18. కూర్మం 19. వరాహం 20. గరుడం 21. నాగబంధం 22. ఖట్వా 23. భేరుండం 24. అవహిత్థం.

ఈ అసంయుత సంయుత హస్తాలలో అసంయుత హస్త వినియోగం అధికం. భరతుడు అసంయుత హస్తాల్ని 24 చెప్పాడు. నందికేశ్వరుడు 28కి పెంచి చెప్పాడు. వినియోగ విస్తృతి కల నందికేశ్వరుని అభినయ దర్పణాన్నే కూచిపూడి వారు అనుసరిస్తారు. అంతేకాదు బ్రహ్మాది దేవతా హస్తాలు, నవగ్రహ హస్తాలు, దశావతార హస్తాలు, చాతుర్వర్ణ్య హస్తాలు, సముద్ర ముద్రలు భాంధవ్య హస్తాలు ఉపయోగిస్తారు. వీని సాయంతో పాఠ్యంలోని ప్రతి పదాన్ని అభినయిస్తారు.

కూచిపూడి నాట్యంలో శిల్పం అనర్ఘం. శిల్పం ముందు పుట్టిందా? నాట్యమం ముందు పుట్టిందా? అనేది చెట్టుముందా? విత్తు ముందా? లాంటి తర్కం. అయితే సహజంగా శాస్త్రాలన్నీ లక్ష్యాలు పుట్టిన తరువాతే ఏర్పడ్డాయని ఆర్యులంటారు. అలాగే శిల్పాల్లో చాలావరకు నాట్యభంగిమలే. శిల్పులు నాట్యశాస్త్రం చదివి చెక్కినా, నాట్య ప్రదర్శనలు చూచి చెక్కినా, నాట్యమే శిల్పానికన్న ముందు పుట్టినదౌతుంది. అయితే మహాశిల్పుల ఊహాజనిత శిల్పాలు లేకపోలేదు. ఏదిఏమైనా నాట్యకళకు, శిల్పకళకు అవినాభావ సంబంధం ఎక్కువ. కూచిపూడి నాట్యంలో శిల్ప స్థానం మహోన్నతం. అది నిపుణత, లోకజ్ఞత, నిర్దుష్టత కలిగిన నాట్యాచార్యుని సృష్టిలో నైపుణ్యత అనుభవంకల నర్తకుని ప్రదర్శనలోనే చూడగల్గుతాం. కూచిపూడి నాట్యంలో శిల్పానికి ఆధారం భరతోక్తమైన కరణాలు. భరతుడు 108 కరణాలు చెప్పాడు. అవి :

| | | | |
|---|---|---|---|
| 1. | తలపుష్పపుట కరణం | 2. | వర్తితం |
| 3. | వలితోరుకం | 4. | అపవిద్ధం |
| 5. | సమనఖం | 6. | లీనం; |
| 7. | స్వస్తికరేచితం | 8. | మండల స్వస్తికం |
| 9. | నికుట్టకం; | 10. | అర్ధనికుట్టకం |
| 11. | కటిచిన్నం | 12. | అర్ధరేచితం |

13. వక్షస్వస్తికం
14. ఉన్మత్తకం
15. స్వస్తికం
16. పృష్ఠస్వస్తికం
17. దిక్స్వస్తికం
18. అలాతకం
19. కటీసమం
20. అక్షిప్తరేచితం
21. విక్షిప్తాక్షిప్తకం
22. అర్ధస్వస్తికం
23. అంచితం
24. భుజంగ త్రాసితం
25. ఊర్ధ్వజానువు
26. నికుంచితం
27. మత్తల్లి
28. అర్ధమత్తల్లి
29. రేచిత నికుట్టితం
30. పాదాపవిద్ధకం
31. వలితం
32. ఘూర్ణితం
33. లలితం
34. దండపక్షం
35. భుజంగత్రస్తరేచితం
36. మాథరం
37. వైశాఖ రేచితం
38. భ్రమరకం
39. చతురం
40. భుజంగాంచితకం
41. దండకరేచితం
42. వృశ్చిక కుట్టితం
43. కటి భ్రాంతం
44. లతావృశ్చికం
45. చిన్నం
46. వృశ్చిక రేచితం
47. వృశ్చికం
48. వ్యంసితం
49. పార్శ్వవికుట్టకం
50. లలాటతిలకం
51. క్రాంతకం
52. కుంచితం
53. చక్రమండలం
54. ఉరోమండలం
55. అక్షిప్తం
56. లతవిలాసితం
57. అర్గళం
58. విక్షిప్తం
59. ఆవర్తం
60. దోలాపాదకం
61. వివృత్తం
62. వినివృత్తం
63. పార్శ్వక్రాంతం
64. నిశుంభితం
65. విద్యుద్భ్రాంతం
66. అతిక్రాంతం
67. వివర్తితకం
68. గజక్రీడితకం

| | | | |
|---|---|---|---|
| 69. | తలసంస్ఫోటితం | 70. | గరుడప్లుతకం |
| 71. | గండసూచి | 72. | పరివృత్తం |
| 73. | పార్శ్వజానువు | 74. | గృధ్రావలీనకం |
| 75. | సన్నతం | 76. | సూచి |
| 77. | అర్ధసూచీ | 78. | సూచీవిద్ధం |
| 79. | అపక్రాంతం | 80. | మయూరలలితం |
| 81. | సర్పితం | 82. | దండపాదం |
| 83. | హరిణప్లుతం | 84. | ప్రేంఖోలితం |
| 85. | నితంబము | 86. | స్ఖలితం |
| 87. | కరిహస్తం | 88. | ప్రసర్పితకం |
| 89. | సింహవిక్రీడితం | 90. | సింహాకర్షితం |
| 91. | ఉద్వృత్తం | 92. | ఉపసృతకం |
| 93. | తలసంఘట్టితం | 94. | జనితం |
| 95. | అవహిత్థకం | 96. | నివేశం |
| 97. | ఏడకాక్రీడితం | 98. | ఉరూద్వృత్తం |
| 99. | మదస్ఖలితకం | 100. | విష్ణుక్రాంతం |
| 101. | సంభ్రాంతం | 102. | విష్కంభం |
| 103. | ఉద్ఘట్టితం | 104. | వృషభక్రీడితం |
| 105. | లోలితం | 106. | నాగా పరిసర్పితం |
| 107. | శకటాస్యం | 108. | గంగావతరణం |

కూచిపూడి నాట్యంలో ఈ నూటఎనిమిది కరణాలను సమయోచితంగా సందర్భానుసారంగా వినియోగిస్తారు. ఎక్కడ కరణ ప్రయోగం జరిగితే అక్కడ శిల్పం దర్శనమిస్తుంది. ఇది కూచిపూడి నాట్యవిషయంలో యధాక్షర సత్యం.

అంతేకాదు. కూచిపూడి నాట్యంలో నృత్తహస్తాల వినియోగం ఉంది. అవి భరతుడు చెప్పిన ఈ క్రింది నృత్తహస్తాలే.

| | | | |
|---|---|---|---|
| 1. | చతురస్రములు | 2. | ఉద్వృత్తములు |
| 3. | తలముఖములు | 4. | స్వస్తికములు |
| 5. | విప్రకీర్ణములు | 6. | అరాల కటకాముఖములు |

| | | | |
|---|---|---|---|
| 7. | ఆవిద్ధవక్రములు | 8. | సూచీముఖములు |
| 9. | రేచితములు | 10. | అర్ధరేచితములు |
| 11. | ఉత్తానవంచితములు | 12. | పల్లవములు |
| 13. | నితంబములు | 14. | కేశబంధములు |
| 15. | లతలు | 16. | పరిహస్తములు |
| 17. | పక్ష వంచితకములు | 18. | పక్ష ప్రద్యోతకములు |
| 19. | గరుడ పక్షములు. | 20. | దండ పక్షములు |
| 21. | ఊర్ధ్వమండలులు | 22. | పార్శ్వ మండలులు |
| 23. | ఉరోమండలులు | 24. | ఉరఃపార్శ్వార్థ మండలాలు |
| 25. | ముష్టిక స్వస్తికములు | 26. | నలినీ పద్మకోశములు |
| 27. | అలపల్లవములు | 28. | ఉల్బణములు |
| 29. | లలితములు | 30. | వలితములు |

అంతేకాక భరతుడు చెప్పిన అంగ ఉపాంగాలు శిరము, హస్తాలు, కటి, ఉరం, పార్శ్వాలు, పాదాలు, నేత్రాలు, కనుబొమలు, నాసిక, అధరం, కపోలాలు, చిబుకములతో కూచిపూడి నాట్యం అభినయోపేతమౌతోంది.

కూచిపూడివారు చేయు నాట్య నృత్తముల శోభ అంతయు సౌష్ఠవము మీదనే ఆధారపడి ఉంది. సౌష్ఠవాన్ని భరతుడీ క్రిందివిధంగా నిర్వచించాడు :

"కటీకర్ణ సమాయత్ర కూర్పరాంస శిరస్తథా •
సమున్నత మురశ్చైవ సౌష్ఠవం నామతద్భవేత్" [1]

నడుము - చెవులు ఒకే రేఖలోను మోచేతులు మూపులు ఒకే రేఖలోను ఉంచి ఉరము సమున్నతంచేసి నిలబడిన సౌష్ఠవమౌతుంది.

ఈ సౌష్ఠవం అన్ని నాట్య సంప్రదాయాలకి వర్తిస్తుంది. కూచిపూడి నర్తకులు రంగస్థల మధ్యంలోకి రాగానే సౌష్ఠవంగా నిలబడతారు. తరువాతనే నృత్యాంశం ఆరంభమౌతుంది.

ఇక కూచిపూడి నాట్యంలోని పాదభేదాలు

1) ఉద్ఘట్టితం; 2) సమం; 3) అంచితం; 4) కుంచితం; 5) అగ్రతల సంచారం. ఈ ఐదేకాక సూచీ పాద భేదాన్ని కూడా వినియోగిస్తారు.

---

*1. నాట్యశాస్త్రం (అనువాదం) పుట 83 ; శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు.*

# కూచిపూడి నాట్య పాఠ్యాను క్రమణిక

కూచిపూడి నాట్యాచార్యులు తొలుత తమ విద్యార్థులకు వ్యాయామము నేర్పుతారు. వానిలో

1) దండెములు; 2) బస్కీలు/గుంజీలు; 3) కాలిసాము; 4) ప్రక్కకు వంగుట; 5) చక్ర దండెములు; 6) పద్మాసనాది కొన్ని ఆసనాలు; 7) కుప్పిలు మొదలైనవి ఉంటాయి. తరువాత అడవ సాము నేర్పుతారు. వీరు అడుగులు - అడవులు అంటారు. అవి -

1. తాం తత్తై । తైహిత । తాతైహి ఇదా
2. తైహి ఇదా త్తాం । తత్తై తైహిత్తతా
3. తాం దిగి దిగితా తత్త హత్త తై
4. తాం దిగిదిగి । దిగిదిగి । దిగిదిగి । దిగి దిగి । తై
5. తాం । దిగి దిగి తా
   తత్త । దిగి దిగి తై
6. తాం దిగి దిగి । తాం దిగిదిగి । తాం దిగిదిగి । తా
   తత్త దిగిదిగి । తత్త దిగిదిగి । తత్త దిగిదిగి । త
7. తై తా కిటతక । తత్తైహిత తొా
   తాతా కిటతక । తత్తైహిత తొా
8. తైతా కిటతక । తదిం దక్క తొా
   తాతా కిటతక । తదిందక్క తో
9. తైతా కిటతక । తళంగు తోం
   తాతా కిటతక । తళంగు తోం.
10. తోం తోం తథ
    తొాం తొాం తధి
11. తొా ధిమ్మి । తొా ధిమ్మితా । తదిం తక్క
12. ఝుకిట । కిట తక । కిట కిట తక
    ధాకిట । కిట తక । కిట కిట తక
13. తత్తై హిత్త । తైహిత్త
14. •తాం తత్త దింద । తత్త దింద
15. తాం తత్తదింద । తత్తదింద తాకిటతక । ధరికిటతక
    తళంగు తక ధిమి । తక తదిగిణతొం

తిరికలు :

1. దదిగిణత .... ... .... .... 3 సార్లు
2. తా తదిగిణత .... .... .... .... 3 సార్లు
3. ధిత్తా దదిగిణత .... .... .... .... 3 సార్లు
4. కిటతక దదిగిణత .... .... .... .... 3 సార్లు
5. కిటతక దదిగిణత । తక దదిగిణత । దదిగిణత । దిగిణత । గిణత

చతురస్ర గతులు :

1. తళంగు తోం తక తదిగిణతోం ।

తళంగుతోం; తక తదిగిణతోం ॥ రెండుసార్లు

తక ధికి తక తదిగిణతోం

తద ధికి తక తదిగిణతోం

తక ధికీ ఝణు తదిగిణతోం

2. ధిత్తా ధిమితా కిటతక ।

తళంగు తకధిమి తక తధిగిణతోం ॥ రెండు సార్లు

ధిత్తా ధిమితా ధిమితా కిటతక మూడుసార్లు

కిట తక దదిగిణతోం మూడుసార్లు

ఈ విధంగా చతురస్ర జతులు సుమారొక 20 బోధిస్తారు.

త్ర్యస్ర జతులు – తకిట, తొంగిట, నంగిట ... ... ...

జతి :–

1. తఝం తకిట తద్దింత

తకధి మితక ఝణు 2 సార్లు

తకధిమి తకఝణు

తఝం తకిట తకధిమి తకఝణు 2 సార్లు

తకిట తకిట తక దదిగిణతోం 2 సార్లు

తకిట తకిట తక దదిగిణ

ఈ విధంగా త్ర్యస్రజతులు నేర్పుతారు.

మిశ్రజతులు :— తకిట తకధిమి ... .... ...

1\. జతి :— తద్దిత్తా కిటతక తరికిటతోం 3 సార్లు

దిత్తా కిటతక తరికిటతోం (2 సార్లు మిశ్రం)

త్తాకిటతక తరికిటతోం (1సారి త్ర్యస్రం)

కిటతక తరికిటతోం

ఇలా మిశ్రజతులు నేర్పుతారు.

4\. ఖండజాతి జతులు :— తక తకిట ... ... ...

| | | | | |
|---|---|---|---|---|
| 1. | తద్ది | త్తఝుం | తదిగిణత | 3 సార్లు |
| | ది | త్తఝుం | తదిగిణత | |
| | | త్తఝుం | తదిగిణత | |
| | | తదిగిణత | తదిగిణత | |

5\. సంకీర్ణజాతి జతులు :—

ఈ విధంగా ఐదు జాతులలో జతులు నేర్పుతారు.

తరువాత శబ్దాలు సుమారొక 20 నేర్పుతారు.

పిమ్మట జతిస్వరాలు

స్వరజతులు

స్వర పల్లవులు

తరంగాలు

కీర్తనలు : అన్నమయ్య కీర్తనలు

త్యాగయ్య కీర్తనలు

అధ్యాత్మ రామాయణం కీర్తనలు

మునిపల్లె సుబ్రహ్మణ్య కవి

రామదాసు కీర్తనలు

సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు

తూము నరసింహదాసు కీర్తనలు

ఊత్తుకాడు వేంకటసుబ్బయ్య కీర్తనలు

అష్టపదులు (జయదేవుని గీతగోవిందం)

**జావళీలు :**

ధర్మపురి వారివి

దాసు శ్రీరాములు గారివి

పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్

శీనయ్య ప్రభృతి కవుల

జావళీలు అభినయం నేర్పుతారు.

పదవర్ణం

కౌత్తాలు

దర్వులు

ఇతర భాషల భజనలకు కూచిపూడివారు నాట్యం చేయుట కద్దు. అవి -

కబీర్

మీరా

**తిల్లానాలు :** బొక్కా కుమారస్వామి

డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ

ఆధునిక వాగ్గేయకారులవికూడా ఆధునిక కాలంలో నేర్పుతున్నారు.

**శివాష్టకం :**

స్తోత్రాలు : మహిషాసుర మర్దని (లేక) మాహేశ్వరి

తాండవాలు : శివుడు తాండవ మాడేను ......

ఆనంద తాండవ మాడే ......

శ్లోకాభినయం : రామ కర్ణామృతం

కృష్ణ కర్ణామృతం

నారాయణీయం

నారాయణతీర్థులవారి కృష్ణలీలాతరంగిణిలోని శ్లోకాలు

జయదేవుని గీతగోవిందంలోని శ్లోకాలు

నాట్యశాస్త్రం శ్లోకాలు

అభినయ దర్పణం శ్లోకాలు

పదాలు : క్షేత్రయ్య పదాలు, సారంగపాణి పదాలు.

కలాపాలు : భామా కలాపం
గొల్ల కలాపం

యక్షగానాలు : ప్రహ్లాద
ఉషా పరిణయం మొదలైనవి.

నృత్య నాటకాలు : క్షీరసాగర మథనం
శ్రీకృష్ణ పారిజాతం
శ్రీనివాస కల్యాణం
హరవిలాసం మొదలైనవి.

ఈనాడు జీవిత చరిత్రలు కూడా పాఠ్యానుక్రమణికలో చేరినాయి. అవి కూచిపూడినట్టవోజులవి ప్రధానమైనవి ఇవి.

1. సిద్ధేంద్ర యోగి
2. చింతా వెంకటరామయ్య
3. భాగవతుల రామయ్య
4. వెంపటి వెంకటనారాయణశాస్త్రి
5. వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి
6. హరి చలపతి
7. వేదాంతం చలపతి
8. వేదాంతం జనార్దనయ్య
9. వేదాంతం రామయ్య
10. వేదాంతం రామకృష్ణయ్య
11. వేదాంతం రాఘవయ్య
12. వేదాంతం జగన్నాధశర్మ
13. చింతా నారాయణ
14. చింతా ఆదినారాయణ
15. చింతా రామమూర్తి
16. చింతా కృష్ణమూర్తి
17. చింతా రాధాకృష్ణమూర్తి
18. వెంపటి పరదేశి
19. వెంపటి పెదసత్యం
20. పసుమర్తి కొండలరాయుడు
21. బొక్కా సీతారామయ్య
22. బొక్కా కుమారస్వామి
23. మహంకాళి శ్రీరాములు
24. మహంకాళి సత్యనారాయణ
25. మహంకాళి సీతయ్య
26. తాడేపల్లి పేరయ్య
27. యేలేశ్వరపు నారాయణప్ప
28. యేలేశ్వరపు సీతారామాంజనేయులు
29. భాగవతుల విస్సయ్య
30. భాగవతుల సుబ్రహ్మణ్యం
31. భాగవతుల రాజేశ్వరశర్మ
32. భాగవతుల యజ్ఞన్న
33. భాగవతుల నరసన్న
34. భాగవతుల సూరన్న

35. బందా కనకలింగేశ్వరరావు 36. వేదాంతం ప్రహ్లాదశర్మ
37. వేదాంతం సత్యనారాయణశర్మ 38. వెంపటి చినసత్యం
39. పసుమర్తి కృష్ణమూర్తి 40. దర్బా వెంకటేశ్వర్లు

## రచయితలు, వాగ్గేయకారులు

1. విస్సా అప్పారావు 2. శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు
3. నటరాజ రామకృష్ణ 4. బాలాంత్రపు రజనీకాంతరావు
5. ఓలేటి వెంకటేశ్వర్లు 6. పత్రాయని సంగీతరావు
7. వేదాంతం పార్వతీశం 8. జయదేవుడు
9. నారాయణతీర్థులు 10. అన్నమయ్య
11. క్షేత్రయ్య 12. త్యాగయ్య
13. రామదాసు 14. మునిపల్లె సుబ్రహ్మణ్యకవి
15. సదాశివబ్రహ్మేంద్రస్వామి 16. తూము నరసింహదాసు
17. ఊత్తుకాడు వెంకటసుబ్బయ్య 18. ఆదిశంకరుడు
19. సారంగపాణి 20. భరతుడు
21. నందికేశ్వరుడు 22. జాయపసేనాని
23. లీలాశుకుడు 24. సిద్ధకవి
25. సభాపతయ్య 26. శారదా తనయుడు
27. శారంగదేవుడు
28. వెలుగోటి శ్రీ సర్వజ్ఞకుమార యాచేంద్రులు
29. సూదాబత్తుల రామదాసు 30. దాసు శ్రీరాములు
31. ధర్మపురి సుబ్బారావు 32. ఘనం శీనయ్య
33. పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ 34. పట్టవర్ధనం సుబ్బాశాస్త్రులు
35. యస్వీ భుజంగరాయశర్మ 36. కూచిపూడి యక్షగాన కర్తలు
37. దేవులపల్లి కృష్ణశాస్త్రి 38. డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ
39. కుమారి శ్రీరంగం గోపాలరత్నం
40. నల్లాన్ చక్రవర్తి కృష్ణమాచార్యులు

మొదలైనవారి జీవిత చరిత్రలను కక్ష్యవిభాగం చేసి తెలుపవలసియున్నది.

## కూచిపూడి నాట్యం— నాటకీయత :

భారతదేశంలోని ఇతర సంప్రదాయ శాస్త్రీయ నృత్యాల నుండి కూచిపూడి నాట్యాన్ని వేరు చేయుటకు కొన్ని ముఖ్య కారణాలున్నాయి. ఆ కారణాలే ఆ నాట్య వైశిష్ట్యమని చెప్ప నొప్పుతుంది. వాటిలో

1. కూచిపూడి నాట్యం చతుర్విధాభినయ సంశోభితం. అందులో వాచికాభినయం సాత్వికాభినయం ప్రధానంగా గల నాట్య సంప్రదాయము కూచిపూడిది.
2. ఇతర నాట్య సంప్రదాయాలలో వాచికాభినయం అసలే వుండదు. సాత్వికాభినయాన్ని కొంత వరకు పలుకరిస్తారు. అందుకని ఆ ప్రయోగాలు రససిద్ధిని పొందక భావస్థితిలో పర్యవసిస్తాయనుట సాహసంకాదు.

   కూచిపూడి నాట్యం రస ప్రధానమైంది. ఇందుకు విలంబ, మధ్యమ, ద్రుత కాలాలు మూడింటికి సమ ప్రాధాన్యం ఉంటుంది. ఈ కాల ప్రమాణం రససిద్ధికి అత్యంత ఆవశ్యకమైంది.

   భరతనాట్యంలో ఈ కాల ప్రమాణం విలంబకాలంలో ఉంటుంది.

   అలాగే మేలత్తూరు యక్షగానాలలోకూడా కాల ప్రమాణం విలంబకాలంలో ఉంటుంది.

ఇక కూచిపూడి వారి మేళం నాట్య మేళం అనుట పూర్వోక్తం.

ఇందు స్త్రీ భూమికలను పురుషులే ధరిస్తారు. అనగా కూచిపూడి నాట్యంలో రూపారోపణేకాక రూపానురూపం ముఖ్యమైనది. పురుషులే స్త్రీ పాత్ర ధరించుట కూచిపూడి నాట్య విశిష్టత.

వీటికన్న ముఖ్యమైనది నాటకీయత. కూచిపూడి నాట్యంలో నాటకీయత ప్రధానమైన అంశం.

సహజంగా శ్రవ్యం కన్న మిన్నగా దృశ్యం హృదయ ఫలకంపై ముద్ర వేస్తుంది. అందుకనే భారతాంధ్రీకరణంలో తిక్కన విరాటపర్వంలో నాటకీయతను గొప్ప విషయంగా విమర్శకావతంసులు గుర్తించి తిక్కనను మహాకవి అన్నారు.

కూచిపూడి నాట్యంలో నాటకీయత విశిష్టమైనది. ముఖ్యంగా ఏక పాత్ర కేళికలు – వ్యష్ఠ నృత్యాంశాలలో ఈ నాటకీయత స్థానం సంపాదించింది.

నాట్యంలో నాటకీయత అనగా ఒకే పాత్ర అన్ని పాత్రలను తానే ఆరోపించుకొని ఆ సన్నివేశాన్నంతటిని కనులకు కట్టినట్లు ప్రదర్శించుట. ఈ సమయంలో గాయకులు నర్తకి ఏ చరణాలకైతే నాటకీయతను ప్రదర్శిస్తుందో ఆ చరణాన్ని అనేక సంగీత సంగతులతో సమయస్ఫూర్తిగా రసోచితంగా, పాత్రోచితంగా పాడుతూ ఉంటారు. నర్తకి కూడా పాడుట సహజ విషయం. అయితే పాడుతూ నర్తించుట కష్ట సాధ్యమైన విషయం అగుటచే తొలి పల్లవి పాడగా అక్కడనుండి సూత్రధారుడు ఆ పాటను మధింపుగా పాడుట కూచిపూడి సంప్రదాయం.

ఇక కూచిపూడి నాట్యంలోని నాటకీయతకు ఉదాహరణనిస్తాను. కూచిపూడి వారు త్యాగయ్య కీర్తనలకు అభినయం చేస్తారు. దానిలో ఒకటి.

**"దేవగాంధారి రాగం – ఆది తాళం**

ప॥ క్షీర సాగర శయన! నను చింతలబెట్టవలెనా? రామ ॥ క్షీర ॥

అ॥ ప॥ వారణ రాజును బ్రోవను వేగమే వచ్చినది విన్నానురా; రామా!

చరణం : నారీమణికి జీరలిచ్చినది నాడే విన్నానురా;

ధీరుడౌ రామదాసుని బంధము దీర్చినది విన్నానురా

నీరజాక్షికై నీరధి దాటిన కీర్తిని విన్నానురా

తారక రామ త్యాగరాజనుత దయతో నేలుకోరా![1]



ఈ కీర్తన కూచిపూడి నాట్యంలోని నాటకీయతకు పరమోదాహరణం.

"వారణ రాజును బ్రోవను వేగమె

వచ్చినది విన్నానురా, రామ"

ఇక్కడ గజేంద్ర మోక్షమును ప్రదర్శింతురు. ఇందు నర్తకుడు గజేంద్రునిగా, మకరిగా, శ్రీ మహావిష్ణువుగా అన్ని రూపాలను ఆరోపించుకొని ఆ గజేంద్రమోక్ష ఘట్టాన్ని కనులకు కట్టినట్లు ప్రదర్శిస్తాడు.

తర్వాత

"నారీ మణికి జీరలిచ్చినది నాడే విన్నానురా" అను చోట ద్రౌపదీ మాన సంరక్షణాన్ని ప్రదర్శిస్తారు. ఇక్కడ ధర్మరాజు శకునితో పాచికలాడుట ఓడుట దుర్యోధనుడు పాంచాలిని సభకు దుశ్శాసనునిచే పిలిపించుట. వివస్త్ర చేయ

---

*1. త్యాగరాజ కీర్తనలు : పుట : 88 : సంకలనకర్త : బొమ్మరాజు గోపాలకృష్ణమూర్తి.*

ఆజ్ఞాపించుట దుశ్శాసనుడు ద్రౌపదిని వివస్త్రను చేయుటకు ప్రయత్నించి విఫలుడగుట, ద్రౌపదికి శ్రీకృష్ణుడు అనంతమైన వలువలనిచ్చి మాన సంరక్షణము చేయుట.

ఈ సంఘటన నంతటిని నర్తకుడు తానే అన్ని పాత్రలను ఆరోపించుకుని ద్రౌపదీ మాన సంరక్షణాన్ని ఒకనాటకంగా మనకు దర్శింపజేస్తాడు.

"ధీరుడౌ రామదాసుని బంధము తీర్చినది విన్నానురా"

అనుచోట రామదాసును బందిఖానానుండి శ్రీరామ లక్ష్మణులు విడిపించిన వృత్తాంతాన్ని ప్రదర్శిస్తారు.

అలాగే -

"నీరజాక్షికై నీరధి దాటిన నీ కీర్తిని విన్నానురా"

అనుచోట సేతుబంధనం వృత్తాంతాన్ని అత్యంత ఆహ్లాదకరంగా ప్రదర్శిస్తారు.

ఏవం విధ. నాటకీయ శైలి నాట్యంలో మరే యితర భారతదేశ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలోను కన్పడదు. ఇది కూచిపూడివారి సొత్తు.

అందుకనే కూచిపూడి నాట్య ప్రయోగం రససిద్ధిని పొందుతోంది. ఈ నాటకీయ శైలి నాట్యం ప్రదర్శించుట నర్తకుని నర్తనకు, కౌశలానికి, నికషోపలమైనది. కష్టసాధ్యమైనది. అన్ని పాత్రలకు తగిన విధంగా- పాత్రోచితంగా నర్తించాలి లేనిచో ప్రదర్శన నగుబాటు పాలౌతుంది. అందుకనే కూచిపూడి నాట్యం విశిష్టమైనదని అందరూ అంటారు.

ఈ విధంగా నాట్యంలో నాటకీయతను ప్రదర్శించుటకు అవకాశమున్న అంశాలను అనుబంధంలో యిస్తాను. వీటిని విజయవంతంగా ప్రదర్శించాలంటే నర్తకులకు పూర్వగాథల జ్ఞానం అవసరం. నాట్యంలో నాటకీయ శైలికి అనువైన తావులు.

## అన్నమాచార్య కీర్తనలు :

తెప్పగా మత్తాకుమీద - తేలాడువాడు
ఎప్పుడు లోకములెల్ల - నేలేటివాడు ॥ తెప్ప ॥
మోతనీటి మడుగులో - ఈత గఱచినవాడు (మత్స్యం)
పాతగిలే నూతిక్రింద - బాయనివాడు (కూర్మం)

మూతిదోసి పట్టిమంటి ముద్ద పెల్లకించువాడు (వరాహం)
రోతయైన పేగుల పేరులు గలవాడు (తెప్ప, నారసింహం)
కోడికూత నోరివాని - కుట్టతమ్ముడైనవాడు (వామనం)
బూడిది బూసినవాని - బుద్ధులవాడు (పరశురామం)
మూడవన్నె లేడీవెంట - మాయలబడినవాడు ( శ్రీరామం)
దూడల నావులగాంచి - దొరయైన వాడు (బలరామం) ॥ తెప్ప ॥
ఆకసాన బారేవూరి - అతివల మానముల (బౌద్ధం)
కాకుసేయువాడు - తురగముపైవాడు (కల్కి)
ఏకమై వేంకట గిరి నిందిరా రమణిగూడి
యేకాలము బాయని - యెనలేనివాడు ॥ తెప్ప ॥

ఈ కీర్తన కూచిపూడి నాట్యశైలిలోని నాటకీయతకు చక్కని ఉదాహరణం. ఇందు దశావతారాలు నాటకీయతగా చేసి నర్తకుడు జూపవచ్చు. అయితే నాట్యాచార్యునికి నర్తకునికి పూర్వగాథల జ్ఞానం ఎంతైనా అవసరం.

ఇదే విధంగా కూచిపూడి వారు ప్రదర్శించు అష్టపదులు, తరంగాలు, పదాలు, జావళీలు, రామదాసు తదితర కవుల కీర్తనలు ఎన్నో నాట్యంలో నాటకీయతకు అవకాశం అంశాలున్నాయి. అందుకనే 'కూచిపూడి నాట్యం' అన్నారు.

ఈ 'నాట్య' శబ్దం ప్రత్యేక అర్థాన్ని కలిగి ఉంది. అది నందికేశ్వరుని అభినయదర్పణంలో -

"నాట్యం తన్నాటకంచైవ
పూజ్యం పూర్వ కథాయుతమ్"

'రూపక - లేదా నాటక ప్రదర్శనం నాట్యం' అని అభినయ దర్పణ అనువాదం శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావుగారు వివరించారు. (పుట 19). అందుకనే కూచిపూడి వారిది నాట్యం అంటారు.

# భామాకలాపం - భరతశాస్త్రం

భామా కలాప సృష్టి ప్రతిష్ఠా మహిమాన్వితుడు శ్రీ సిద్ధేంద్రయోగి. సిద్ధేంద్రయోగి కూచిపూడి కులపతులలో అగ్ర పీఠం అధిష్ఠించిన వ్యక్తి. అసలు కూచిపూడి వారికి నాట్య కళను ప్రసాదించింది సిద్ధేంద్ర యోగియేనని కొందరి మతం. కాని సిద్ధేంద్రునకు పూర్వమే కూచిపూడిలో నాట్య సరస్వతి తిష్ఠ వేసిం దని అధికుల మతం. పరిశోధకుల కభిమతం. వాస్తవ విషయం. కూచిపూడివారికి సిద్ధేంద్రయోగితో నాట్యకళ రాలేదు. కాని కలాప విద్య వచ్చింది. అంటే భామాకలాపం సిద్ధేంద్రుని భిక్షయే. శ్రీ సిద్ధేంద్రుని భామా కలాపం ఆంధ్ర యక్షగాన వాఙ్మయానికి మౌలిక కూచిపూడి నాట్య సరస్వతికొక మణిమాలిక.

ప్రకృత విషయం భామాకలాపం భరతశాస్త్రం. భామాకలాపంకన్న భరతముని ప్రోక్తమైన భరతశాస్త్రం ప్రాచీనమైందని అందరికీ తెలిసిన విషయమే. అయితే భామాకలాపంలో భరతశాస్త్రం ఎంతవరకున్నదనే విషయం ముచ్చటిస్తా. మహాకవి కాళిదాసు అభిజ్ఞాన శాకున్తలానికి భరతుని రూపక లక్షణాలు చాలా పట్టినట్లు సిద్ధేంద్రయోగి భామా కలాపానికి చాలావరకు భరత శాస్త్రం పట్టింది. భరతుని నాట్యశాస్త్రమే భరత శాస్త్రం. నాట్య శాస్త్రంలో నృత్య గీత వాద్యాదులతోపాటు ఛందోనాటకాలంకారాది సాహిత్య విషయాలు ప్రవచించాడు భరతుడు. భామాకలాపం ఆపాత మధురమైన సంగీతం, ఆలోచనామృతమైన సాహిత్యం నయనానందకరమైన నాట్యాల కలయిక. అందుకే అదొక త్రివేణీ మహా సంగమం. అందువలననే భామా కలాపం వడగట్టిన అలంకార భరతశాస్త్రమని[1] శ్రీ విశ్వనాథవారు తమ 'ఏకవీర'లో వక్కాణించగా, ఆచార్య శ్రీ యస్వీ జోగారావుగారు "ఈ భామా కలాపము శృంగార రసపేశల సుధాకలశమని" తమ ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్రలో సంభావించారు.

భామా కలాప యితివృత్తం చాలా స్వల్పం. ఒకనాడు శ్రీకృష్ణుడు సత్యభామను "భామా! నీవే అందగత్తెవా? లేక నేనే అందగాడనా?" అని ప్రశ్నింప సహజ సౌందర్య గర్వితమైన సత్యభామ పరమాత్ముని ప్రశ్నలోని పరమార్థాన్ని గ్రహించలేక నేనే అందగత్తెనని సమాధానమిస్తుంది. అంత శ్రీకృష్ణుడు అలుకతో సత్యాసదనం వీడిపోతాడు.

---

1. ఏకవీర 11వ కూర్పు, పుట 151, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ.

ఇక సత్య కృష్ణుడనన్వేషించుటకు తన చెలియైన మాధవి సాయం అర్థిస్తుంది. ఈమధ్య కాలంలో పంచబాణుని ప్రభావానికి గురియౌతుంది. చంద్రదూషణ, మన్మథ దూషణ చేస్తుంది. దశావస్థల కొన్నింటిని పొందుతుంది. కడకు మాధవికి ఒక లేఖ యిచ్చి ఆమె అడిగిన ముక్కు ముంగెర యిచ్చి మంచి శకునాలు చూసి పంపి ద్యూతం నెరపుతుంది. మాధవి శ్రీకృష్ణుని తోడుకొస్తుంది. సత్యాకృష్ణుల పునస్సంధానం చేస్తుంది మాధవి. ఇదీ ఇతివృత్తం.

### భామా కలాపం– విప్రలంభ శృంగారం :

"...విభావాను భావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః !" అని భరతుని రస సిద్ధాంతం. ఈ విభావానుభావ వ్యభిచారీ భావాలకు నెలవు భామాకలాపం. ఇక ఈ కలాపంలో అంగిరసం శృంగారం. సర్వ ప్రాణికోటికి అనుభవైక వేద్యమైంది, రసరాజమైంది, సురుచిరమైంది శృంగారం. ఇది రెండు రకాలు– ఒకటి సంభోగ శృంగారం, రెండు విప్రలంభ శృంగారం. ప్రకృత భామా కలాపంలో విప్రలంభ శృంగార లహరులనేక విధాల స్రవిస్తాయి. భామా కలాపంలో భామకు శ్రీ కృష్ణునితో ఎడబాటు సంభవించిన దాదిగ విప్రలంభ శృంగారం ఆరంభమౌతుంది. ఇక భామ, విరహంలో శృంగార నాయక అనేక వాలకాలు వేస్తుంది. శ్రీ కృష్ణుని అన్వేషిస్తుంది. ఈ విరహాన్ని అదనుగా మదనుడు సత్యను బాధించటం, భామ మన్మథ బాధనోర్వలేక మన్మథ దూషణ, చంద్రదూషణ, కడకు నాయకుని వంశ దూషణ కూడా చేస్తుంది. ఈ విరహోద్వేగంలో సత్యభామ అష్టవిధ శృంగార నాయికలలో స్వాధీన పతిక, విరహోత్కంఠిత, ఖండిత, కలహాంతరిత, ప్రోషిత భర్తృక, అభిసారిక వాలకాలు వేస్తుంది. సంచారీ భావ పరంపరకు లోనౌతుంది.

సత్యభామ విరహాన్ని తిలకించండి !

**దర్వు : రాగం – ఆనంద భైరవి : ఆదితాళం**

మదనా మ...ద...నా...యనుచు
మదనగోపాల – మరుపదేలర సామి
మారుని శరములర బారికోర్వగలేక ॥ మదన ॥
చక్కల రాయడు – ముక్కునవ్రేలిడి
నిక్కుచు నాతో నెక– సక్కెమాడెరసామి ॥ మదన ॥
రవ్వజేయుటమేల?– రాజగోపాల

మూర్ఛ –

వెన్నెల చిచ్చులో వేగనురికెదనన్న
నడ్డంబురాకు డోయతివలార!
బాగుగా నెదను పూబాకు గ్రుచ్చుకొనంగ
విడిపింపబోకుడు వెలదులార !
తెగువతో బూదండదీసి గళమున జుట్టు కొన
బట్టుకొనకుడో కొమ్మలార !
ఓర్చియిక ప్రాణముల్ మేననుంచదరమె
నెనరుగా మీరు దెలుపంగ నిలువవశమె
మగడ యింతులపై దయమాలియున్న
ప్రాణముల్ దాచనేల? నీ ప్రాయమేల?

దరువు –

ప్రాయమేలా వచ్చెనే అమ్మయ్యోయీ ॥ ప్రాయ ॥
ప్రాయమేల వచ్చె మోహమేల హెచ్చె
కాముజుని గన్న చక్కని సామిరాడాయె ॥ ప్రాయ ॥
సబ్బురంపు మంచి శిబ్బెంపు వలగబ్బి
గుబ్బలు నాయెదనుచ్చి కిక్కిరి సేటి ॥ ప్రాయ ॥
ఎలమితో బొమ్మరిండ్లు గట్టుక
అలికిముగ్గుల మరబెట్టి
చెలరేగి పెండిండ్లు చేసేటివానికి ఏలా వచ్చెనే ॥ ప్రాయ ॥

అని సత్యభామ మూర్ఛిల్లుతుంది. ఈ మూర్ఛతో విప్రలంభ శృంగారం, విరహం పతాక స్థాయి చేరుతాయి. ఇందు నిండు యౌవనంలో సన్యసించిన సిద్ధేంద్ర యోగి సత్యభామ రూపంలో ప్రతిబింబంగా దర్శనమిస్తాడు. నిజానికి విప్రలంభం సత్యది కాదు. సిద్ధేంద్రయోగిదే. ఇక్కడ సిద్ధేంద్రుని ఆత్మీయత ప్రతిబింబిస్తోంది. బాహ్యానికి నాయకి సత్యభామ నాయకుని శ్రీకృష్ణునికై పొందే విప్రలంభ విరహ శృంగారవేదన, కాని అంతరార్థంలో సిద్ధేంద్రుని జీవుడు పరమాత్ముని జేరుటకు పొందు వేదననే నివేదించాడు సిద్ధేంద్రుడు. ఇదే భామా కలాప ఆత్మ.

## భామాకలాపం– హాస్యరస పోషణ :

భామా కలాపంలో హాస్య రసం అంగరసమైంది. ఈ హాస్యరసం సామాజికులకు సరదాగా ఉంటుంది. ఈ హాస్య రసం భామాకలాపంలో ఎలా చోటు చేసుకుందో చూద్దాం –

సత్యభామని మాధవి శ్రీకృష్ణుని వెదకుటకు గుర్తులడుగుతుంది అంత సత్యభామ –

సత్య : చక్రము ధరించిన వాడమ్మా.

మాధవి : చక్రము ధరించిన వాడు కుమ్మరివారి చిన్నవాడు గాడటమ్మా.

సత్య : శంఖము ధరించిన వాడే.

మాధవి : శంఖము ధరించెడు జంగమ దేవరా నీపతి? సుందరీ.

సత్య : కాదే, నెమలి పింఛము ధరించెడివాడమ్మా.

మాధవి : నెమలి పింఛము ధరించువాడు చెంచువారి చిన్నవాడు గాదటే సఖీ.

సత్య : అబ్బ! పోనీ మకర కుండలములు ధరించిన వానినెరుగుదువా?

మాధవి : సరి సరి తెలిసినది యజ్ఞములు చేసిన బ్రాహ్మణ యువకుడా నీ భర్త

ఈ సంభాషణ యందు సున్నితమైన హాస్య ముప్పతిల్లుచున్నది. ఈ విధంగా భామా కలాపంలో హాస్య రసం అంగరసంగా పోషింపబడింది.

## రచనా సమీక్ష :

"భామా కలాపము అలంకార శాస్త్ర నికషోపలము. రచన ప్రౌఢభావ బంధురము, భావోచిత పద బంధ సుందరము, ప్రదర్శన భరత విద్యా ప్రమాణ రమణీయము".[1]

ఈ ఉద్ధరణలోని మొదటి విషయం రసపోషణలో నిరూపితం. ఇక రచన ప్రౌఢ భావ బంధురము, భావోచిత పద బంధ సుందరమనుటకు ఉదాహరణం సత్యభామ మాధవిని మాధవుని కడకు రాయబారం పంపే సన్నివేశంలో ఒక లేఖ వ్రాసి యిస్తుంది. ఆ లేఖను చదువుడు –

"శ్రీ మద్రత్నాకర పుత్రికా ముఖారవింద మరంద పాన విలోల మిళిందాయ మాన! నంద నందన! ముచికుంద వరద! మందరోద్ధరణ! పరిహసిత రాకాసుధాకర సుందర వదనార విందుండగు శ్రీ రాజగోపాలస్వామి వారి చరణార విందంబులకు సత్యభామ నిటల తటఘటిత కరకమలయై యనేక సాష్టాంగ దండ ప్రమాణంబు

1. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర. ది.భా. పుట : 33. డా॥ యస్వీ జోగారావు.

లాచరించి చాయంగల విన్నపములు - మజ్జన కుండు సత్రాజిత్తు నన్ను మీకిచ్చి వివాహం బొనరించిన ప్రభృతి వజ్ర వైఢూర్య, నీల, గోమేధిక, పుష్యరాగ స్థగిత పద్మరాగ మరకత మహాబలాది సకలవికల్పిత నానావిధచిత్రవిచిత్ర జాంబూసదనరత్న నిర్మితంబగు హంసతూలికా తల్పంబున దివ్యమంగళ విగ్రహాకారులై గాఢా లింగనం బొనర్చి యాహ్లాదంబునొందుచున్న తమరు నా యందు నిర్దయత్వంబున కఠిన మనస్కులైయున్న మొన్నటి నుండి మారుండు క్రూరుండాయె; నిశిత కుసుమశర ఘాతంబుల హృదయంబు భిన్నంబుగా నొనర్చె, కీరంబులు క్రూరంబులై యనివారితంబుగా నాదంబుల చేయందొడంగె. శుకపికనికరంబులొకించుక కరుణించక కూయందొడంగె. చంద్రుండనలుండాయె, మలయానిలుండు కాలాంతకుండాయె. నన్నీ క్రూరాత్ములబారింబడద్రోసి మన్మందిరంబునకుం విచ్చేయక నా వంటి యబల యెడ చలము బూనుట ధర్మంబుగాదు. కావున నన్ను కరుణించి యిచ్చటకు విచ్చేసి సంతసంబు సేయ ప్రార్థించుచుదాన.

కం॥ చిత్తజుని బారికోర్వక
తత్తరపడి వ్రాసినాను తప్పోయొప్పో
చిత్తమున కోపమెంచక
యిత్తరి బ్రోవంగ రావె యివియే ప్రణతుల్.

చిత్త గించవలెను,

ఇట్లు

తమ ప్రాణసఖి

సత్యభామ

ఈ లేఖ రచన ప్రౌఢ భావ బంధురం. భావోచితపదబంధసుందరమై సహృదయ హృదయారవిందాలకి విందొనగూరుస్తోంది. ఈ భామాకలాపమందు యుక్తమైన భాషలో గ్రాంధికం అధికం. ఇందలి పద్యగద్య గేయాలకి ఉదాహరణలు అనేక సందర్భాలలో ఈయటం జరిగింది. అంతేకాదు. విశేష వృత్తం - పంచచామరం. అది కూడ మన్మథ దూషణలో ఉదాహరించబడింది.

### ప్రయోగ విధానం :

కూచిపూడి భాగవతులు భామా కలాపాన్ని త్రిరాత్రాలు ప్రదర్శించేవారు. త్రిరాత్ర ప్రదర్శనంలో ప్రథమ రాత్రి భరత సంప్రదాయ చోదితంగ పూర్వరంగం తరువాత వేణీబంధ ప్రదర్శనం. సత్యభామకన్న ఆమె వేణియే ముందు దర్శనమిస్తుంది. తొలి రాత్రి సత్యభామ దర్శనభాగ్యముండదు. ఇందు అటునిటు ఇద్దరు చెలికత్తెలు తెరసెల్లాను పట్టుకొనగా వెనుకభాగంలో భామ వుండి జడను తెరపై వేస్తుంది. ఇది సభలోని పండితులతో పందెం చరచుట. సంగీత నృత్య అలంకార శాస్త్రాలలో ఆ సత్యభామ భూమిక ధరించిన నట్టవోజు దిట్టయని అతనితో వాదించగల సమర్థులుండిన వాదన చేయవచ్చని అర్థం. ఒకవేళ వాదన జరిగిన ఆ పాత్రధారి ఓడిన ఆ జడను కత్తిరించవచ్చని కొందరంటారు. ఆ విధంగా వేయబడిన వేణీవృత్తాంతాన్ని గురించి ఒక చెలికత్తె మరియొక చెలినడు-గుతుంది. అంత ఆ చెలి వేణీవృత్తంతాన్ని సవిస్తరంగా చెబుతుంది. ఇది ఒక రమణీయ ప్రబంధం. ఈ వేణీ వృత్తాంతంతో తొలిరాత్రి ప్రదర్శన ముగుస్తుంది.

ఇక రెండో రోజు రాత్రి 'భామనే సత్యభామనే' అని కలాప సంప్రదాయ సరణులననుసరించుచు సత్యభామ తన నామధేయాన్ని ప్రేక్షకులకు ఎరుక పరుస్తూ సభను ప్రవేశిస్తుంది. అంత మాధవి స్వామివారు రాకపోవుటకు కారణం అడుగుతుంది. సత్యభామ సమాధానంగా తన సొంత సొదనంత వెళ్లబోసుకుంటూ తాను స్వామివారికి దూరమైన విధాన్ని తెలిపి, అతని నన్వేషణకు మాధవి సాయం అర్థిస్తుంది. మాధవి ప్రశ్నకు సమాధానంగా తన సామి గురుతులు తెలుపుతుంది. మాయదారి సవతులు ఏ మందులిడి స్వాధనం చేసికొనినారో అని, ఆ మందులు వాటికి విరుగుడు చెబుతుంది. పిమ్మట తన స్వామిని తీసుకొని రమ్మని కోరుతుంది. ప్రతిఫలం అర్థిస్తుంది మాధవి. సత్యభామ తనకు ఏడువారాల సొమ్మును వాని అధీన దేవతలను వీనిని అలంకరించుకుంటే కలిగే లాభాలను తెల్పుతుంది. కాని వాని నన్నింటిని వదలి మాధవి సత్యభామ ముక్కు-ముంగెర కోరుతుంది. అంత సత్యభామ తొలుత అభ్యంతరం తెలిపినా చివరికి ముంగెర ఈయుటకు సమ్మతించి యిస్తుంది. అంత మాధవి ఒక లేఖ వ్రాసి యీయమంటే సత్యభామ కృష్ణునకు లేఖ వ్రాసి మాధవిని రాయబారం పంపుతుంది. ఇదీ రెండవ రోజు కథ.

ఇక మూడో రోజు రాత్రి మాధవి మాధవుని దగ్గరకు వెళుతుంది. తన వాక్చాతుర్యంతో శ్రీకృష్ణుని సత్యాసదనానికి తీసుకొని వస్తుంది. తరువాత సత్య శ్రీకృష్ణునధిక్షేపిస్తుంది. వంశ దూషణ చేస్తుంది. తరువాత లౌకిక వాసనలు తొలగిపోయి స్వామికి స్వర్ణ కమలాలతో పూజ చేస్తుంది.

ఇటనొక శంక – సిద్ధేంద్రుడు మహా విద్వాంసుడు గదా! మరి అతని రచన ఎక్కడో తప్ప మిగిలినదంతా సరళంగా సాగిందేమిటని? భామాకలాపం అలంకార శాస్త్ర మర్యాదలలో ప్రౌఢమైంది. ఆబాల గోపాలం ఆ గోపాలుని లీలలనర్థం చేసుకొనుట కుద్దిష్టమైందీ భామాకలాపం. అందువలన భావంతో పాటు భాష నారికేళ పాకంలో పడితే అది జన సామాన్యానికి అందుబాటులో ఉండదు. సూరన కళాపూర్ణోదయాన్ని కోరి సులభరచనతో అవగతమార్గాన్ని సుగమం చేసినట్లు సిద్ధేంద్రుడు భామా కలాపాన్ని సులభశైలిలో నందించాడు. అదీగాక భామా కలాపంలాంటి శృంగార రస ప్రధాన కృతిలోను, ఉపరి రూపక ప్రక్రియలోను రచనా లాలిత్యమే అవశ్యం ఉపాదేయం.

అష్ట విధ శృంగార నాయికలలో సత్యభామ వేసిన వాలకాలు చూద్దాం!

## స్వాధీన పతిక :

**లక్షణం** : "ప్రియోపలాలితా నిత్యం స్వాధీనపతి కామతా." [1]

**వివరణం** : నాయకునిచే ఎల్లప్పుడు సంతోష పరుపబడెడిది స్వాధీన పతిక. దీని వ్యాపారం మన్మథ పూజా మహోత్సవాలు మొదలయినవి; వన విహారం, జల క్రీడ, పుష్పాపచయం, మొదలైనవి.

**లక్ష్యం** : **దరువు : ముఖారి రాగం – మిశ్రచాపు తాళం.**

భామనే సత్యభామనే – వయ్యారి సత్య ॥ భామనే ॥
భామనే పదియారు వేల – కోమలు లందరిలోన
రామరో గోపాలమూర్తికి – ప్రేమదానైన సత్య ॥ భామనే ॥
అట్టహాసము చేసి సురుల – నట్టెగెలచిన పారిజాతపు
చెట్టు దెచ్చినాదు పెరటను–గట్టిగా నాటించుకున్న॥ భామనే ॥
వారిజాక్షిద్వారకా – నివాసుని కౌగిలిలోన
కూరిమి బెనగొని రతులదేలిన యొయ్యారి సత్య ॥ భామనే ॥

1. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 25, శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.

సమన్వయం : ఇందు సత్యభామ శ్రీకృష్ణునిచే ఏదో ఒక మిషచే సంతోష పరుపబడుతూ స్వాధీన పతిక అయింది.

అంతేకాదు. పతియందు మాత్రమే కేళీకోవిద అయింది. రతులలోదేలి రత్యానందమగ్నురాలై ప్రౌఢమైంది. పైదరువులోని పారిజాత ప్రసక్తి స్వాధీన పతికత్వాన్ని ఇట్టే స్థాపిస్తోంది.

విరహోత్కంఠిత : "అనాగపి ప్రియతమే చిరయత్యుత్సు [1]

లక్షణం : "చిరయత్యధికం కాంతే విరహోత్కంఠితోన్మనాః"

వివరణ : నిరపరాధియగు ప్రియుడు రాక జాగుచేయగా కాల విలంబము నోర్వక ఎదురు చూచే నాయిక విరహోత్కంఠిత.

దీని వ్యాపారాలు సంతాపం, దేహంవణకుట, చిన్నబోవుట, వ్యాపారాంతరములందు ప్రీతి లేకయుండుట కన్నీరు విడుచుట, తన అవస్థను సఖులకు దెలుపుట మొదలైనది.

లక్ష్యం : **దరువు— ఆనంద భైరవి, రాగం— ఆదితాళం.**

మదనా మ...ద...నా...యనుచును
మదనగోపాలా – మరుపదేలర సామి
మారుని శరముల – బారి కోర్వగలేర ॥ మదన ॥
నేతాళలేనే ఓయమ్మ
తాళలేనే భామలారా
ఇందరిలోను ఈ సొమ్ము లేలే
నానాథుడేడే వేగింపలేనే

సమన్వయం : నిరపరాధియైన శ్రీకృష్ణుడెంత కాలమునకు రాక జాగు చేసెను. సత్యభామ మన్మథావస్థకు గురైంది. తన అవస్థను పై విధంగా కన్నీరు నింపుచు చెలులకు చెప్పుకుంటు విరహోత్కంఠితయైంది.

ఖండిత : "నీత్వాజన్యత్ర నిశాంప్రాత రాగతే ప్రాణవల్లభే అన్యాసంభోగ చిహ్నైస్తు కుపితా ఖండితా మతా" [2]

---

1. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 26. శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.
2. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 28. శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.

వివరణ : సంకేత సమయాన్ని అతిక్రమించి అన్యోపభోగపు గుర్తుంతో ప్రాతః కాలమందు వచ్చే నాయకుని గలది ఖండిత.

దీని వ్యాపారాలు నిట్టూర్పు విడుచుట, పలుకకుండుట, కన్నీరు విడుచుట, ఖేదపడుట, భ్రమించుట, మూలుగుట మొదలైనవి.

లక్ష్యం : "శ్రీకృష్ణుని చూచి సత్యభామ
ముఖము పాలిపోయినదేమీ?
కన్నులెఱ్ఱగా నున్నవేమీ?
అధరమ ులున్నదేమీ?
భుజములటులున్నవేమీ?
వక్షస్థలమటులున్నవేమే?"[1]

సమన్వయం : శ్రీకృష్ణుడు సత్యవీడిన పిమ్మట కొంతకాలం జరిగింది. మాధవి శ్రీకృష్ణుని తీసుకొనివచ్చింది. సత్యభామకు అన్యోపభోగపు గురుతులు ముఖమున, కనులందు, అధరాన, భుజములందు, వక్షస్థలమున చూచి ఖండిత నాయిక అయింది.

కలహాంతరిత : **"కోపాత్ప్రియం పరాణుద్యపశ్చాత్తాప సమన్వితా.[2]
కలహాంతరితా నామ సూరిభిః పరికీర్తితా"**

వివరణ : సఖుల ఎదుట చరణ పతితుడగు నాయకుని నిరాకరించి పిదప పరితాపపడునది కలహాంతరిత.

దీని వ్యాపారాలు నిట్టూర్పు విడుచుట, భ్రమించుట మనస్తాపపడుట, స్తంభాది సాత్త్విక భావములు కలుగుట, మాటిమాటికి విలపించుట మొదలైనవి.

లక్ష్యం : **దర్వు : ఆనంద భైరవి, రాగం : మిశ్రచాపు తాళం.**
భామనా సత్యా భామనా
భామనా నా పేరు- అల్లభామా రుక్మిణియనెడునీ
యభిమానమును దీయించి నలుగురితో కాదనుపించుకుంటె
... ... ... ... ... ... ... .... ॥ భామనా ॥

---

1. *ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 28, శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.*
2. *ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 28, శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.*

కక్షకట్టిన లక్ష్మణకు తాకట్టుగా నినుగూర్చి కసితో
లేమలెల్లరు జూడ జడతో వేమరు నినుగొట్టకుంటె! భామనా ॥

**దర్వు : ఆనంద భైరవి, రాగం : త్ర్యస్యచాపు తాళం**

బంగారు పూవుల పూజ నిన్ను సేయుదునా
... ... ... ... ... ... ... ... ... ...
కర్పూర హారతులకై దండలివిగో.

సమన్వయం : ఇందు ప్రథమోదాహరణంలో సత్యభామ శ్రీకృష్ణుని 'లేమలెల్లరు జూడ జడతో వేమరు నిను గొట్టకుంటె భామనా' అని నిరాకరిస్తుంది. అంతేకాదు, జడతో కొట్టుటకు సిద్ధమైంది. తరువాత ఘట్టంలో పశ్చాత్తాపం పొంది బంగారు పూవులతో పూజచేసి, కర్పూరహారతులిచ్చి కైదండలేసి కలహాంతరిత అవుతుంది.

## ప్రోషిత భర్తృక :

లక్షణం : **"దేశాంతరగతే కాంతే ఖిన్నా ప్రోషిత భర్తృకా"** [1]

వివరణం : నాయకుడు దేశాంతరం పోయినపుడు ఖేదపడే నాయిక ప్రోషిత భర్తృక.

దీని వ్యాపారాలు నిదురలేకుండుట, కృశించుట ప్రియుడెన్నాళ్లకు వస్తాడోయని శకునములు చూచుట, మలినయై ఉండుట, నిలిచినచోట నిలువకపోవుట, ఎప్పుడును పడుకొనియుండుట, ఏమి తోపక యుండుట, చింత మొదలైనవి.

లక్ష్యం : " ... ... ... ... ... ... ... ...
నీవే అందగత్తెవా? నేనే అందగాడనా?
అని యడిగెనే ఓయమ్మ, అంత
ఆడ బుద్ధి అపర బుద్ధి గనుక నేనే అందగత్తె
నంటినే ఓయమ్మ. అందులకు స్వామివారు
అలిగి కోపగించుకొని దిగ్గునలేచి పోయెనే
ఓయమ్మ !

1. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 29, శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.

సమన్వయం: ఇందు నాయకుడు శ్రీకృష్ణుడు అలిగి వెళ్లిపోయాడు. సత్యభామ (నాయిక) నాయకుడు ద్వారకకు వెళ్లాడని ఖేదపడుతూ ప్రోషిత భర్తృకయైంది. కేళికా గృహమున హంసతూలికా తల్పంనుండి ప్రియుడు దేశాంతర మరుగుటచే సత్యభామ కెలా నిద్దురవస్తుంది?

**అభిసారిక:**

**లక్షణం** : "కాంతాభిస్మరణోద్యుక్తా స్మరార్తాసాఽభి సారికా" [1]

**వివరణం** : మదన తాపం కలిగి తన స్థలానికి నాయకుని వచ్చునట్లు చేయునదిగాని లేక తానే నాయకుని స్థలమునకు బోవునదిగాని అభిసారిక అవుతుంది.

దీని వ్యాపారాలు సంతాపడుట, చింత మొదలైనవి.

**లక్ష్యం** : **దర్వు : ముఖారి, రాగం : త్రిపుట తాళం.**

ఎందు బోతివి? ఎందు బోతివి; రారనందనందన
పూర్ణేందువదన వ్రజలోకా నందన గోవిందా ॥ ఎందు ॥
కందువతో నీమీది కాంక్షయినా దీరదు
అందముగా నిన్ను జూడక ప్రొద్దు ఎటుల పోవును
వేణు నాదము నేడు నావీనుల వినరాదుగా
ప్రాణనాయిక నీతోడి పదవి చేకూరదు
ప్రాణము తోడుత నన్నుగావక తీరదు
నాణెముగ నిను పొందక నా మనసు నిల్వదు
రాధికా లోలుడ యిటకు రావయా ఈ వేళను
మాధవా నీమీద నాకు మక్కువా విడజాలను.
వేధ లుడిపి నన్ను గావుము సిద్ధేంద్రుని పాలనా
శ్రీధరేశా నా మనోహర చేరరా ఈ వేళ నన్ను

సమన్వయం: ఇందు నాయిక సత్యభామ నాయకుడు శ్రీకృష్ణుని ఎడబాటుచే మదనా నల సంతప్తయై నాయకుడు ఎక్కడుండునో అని అన్వేషిస్తూ తానే నాయకుడుండు స్థలానికి పోతు అభిసారిక వాలకం వేస్తోంది. సత్య వేణుగానం నేడు వినలేకపోతున్నానుగదా అని సంతాపపడుతోంది.

---

1. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట: 29. శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.

# దశావస్థలు

చక్షుః ప్రీతి :

లక్షణం : "ఆదరార్ద్శనం చక్షుః ప్రీతి రిత్యభి ధీయతే"[1]

వివరణం : రమ్యమైన ఆలంబనం వినబడినదిగాని చూడబడినదిగాని కాగా, దాని యందు కలిగిన ఇచ్ఛ చక్షుః ప్రీతి అవుతుంది.

లక్ష్యం : మాధవి : సఖీ! సత్యభామా! శ్రీకృష్ణస్వామివారు దయచేసినారు.
సత్య : నిజముగ వచ్చినారటే

సమన్వయం : ఇందు నాయిక సత్యభామకు రమ్యమైన ఆలంబనంగ శ్రీకృష్ణుని రాక వినబడి యిచ్ఛతో నిజముగ వచ్చినారటే అని ఆశ్చర్యంతో అడుగుతోంది. కనుక ఇక్కడ చక్షుః ప్రీతి ఉంది.

1. చక్షుఃప్రీతి : "చక్షుః ప్రీతిః స్పృహారమ్యే దృష్టే వాలంబనే శ్రుతీ"

వివరణం : రమ్యమైన ఆలంబనము వినబడినదిగాని చూడబడినదిగాని, కాగా దాని యందు కలిగిన ఇచ్ఛని చక్షుః ప్రీతి అంటారు.

లక్ష్యం : మాధవి : సఖీ సత్యభామ శ్రీకృష్ణ స్వామివారు దయచేసినారు.
సత్య : నిజముగా వచ్చినారటే.

సమన్వయం : ఇందు నాయిక సత్యభామకు రమ్యమైన ఆలంబనంగా శ్రీకృష్ణుని రాక వినబడి ఇచ్ఛతో నిజముగా వచ్చినారటే అని ఆశ్చర్యంతో అడుగుతోంది. కావున ఇందు చక్షుః ప్రీతి ఉంది. ఇందలి ఆశ్చర్యం తదనుభావం.

1. చింత : కేనోపాయేన సంసిధ్యేత్కదాతేన సమాగమః
దూతీము ఖేనకింవాచ్యమిత్యాద్యూహావి చింతనం

వివరణ : కోరిక ఏ ఉపాయముచే ఈడేరును ?
అతని తోడనెప్పుడు కూడిక కలుగును?
చెలులతో నేమి చెప్పి పంపవచ్చును?
అని ఊహించుట చింత అనబడును.

లక్ష్యం : "నేనేమి సేతునమ్మ" ॥ నే ॥
ఇందు నాయిక సత్యభామ ఏమి సేతును?
ఏ ఉపాయము చేత కోరిక ఈడెరునని చింతిస్తోంది.

---

1. ప్రతాపరుద్రీయమ్ (రత్నాపణ సహితమ్) పుట : 29. శ్రీ విద్యానాథ మహోపాధ్యాయ.

2. సంకల్పం

లక్షణం : "మనోరథస్స్యా సంకల్ప స్తత్సమాగమ గోచరః"

వివరణం : నాయక సమాగమ గోచరమైన మనోరథం సంకల్పమౌతుంది

లక్ష్యం : మాధవి : సఖీ సత్యభామా! శ్రీకృష్ణస్వామివారు వచ్చినారమ్మా!

సత్య : నిజముగ వచ్చినారటే

మాధవి : అదిగో వచ్చినారమ్మా

సమన్వయం : ఇందు నాయిక సత్యభామ ఏ నాయకుడు శ్రీ కృష్ణస్వామి గోచరమగుటచే సమాగమగోచరమైన మనోరథం సత్యకు కలుగుటచే సంకల్పమైంది.

3. గుణనుతి

లక్షణం : నాయకుని రూపం మొదలైన గుణాలు పొగడుట గుణనుతి

లక్ష్యం : సీ॥ లలిత రేఖాత్రయ కలితకందమువాడు

ధవళ విశాల నేత్రములవాడు

ఆజానులంబిబాహాయుగంబులవాడు

కమనీయ నీలాలకములవాడు

హార నూపుర విశాలోరస్థములవాడు

తరుణార్క సదృశ పాదములవాడు

మహనీయ నీలకోమల శరీరము వాడు

నవదరస్మిత సుధాననమువాడు

సరస కళ్యాణ గుణ విశేషములవాడు

మదన శతకోటి సౌందర్య మహిమవాడు

దేవకీ నందనుడు విష్ణు దేవుడతడు

వని కనుగొమ్ము నేత్రోత్సవంబుగాను

సమన్వయం : నాయిక సత్యభామ నాయకుడగు శ్రీకృష్ణుని రేఖాత్రయ కలిత కందంవాడని, ఆజానుబాహువుడని, విశాలమైన వక్షస్థలం కలవాడని, తరుణార్క సదృశ పాదములవాడని, నీలమైన కోమల శరీరం గలవాడని, మందస్మిత సుధాననం కలవాడని, కళ్యాణప్రదుడని, మదన సుందరాకారుడని, విష్ణుదేవుడని రూపము మొదలైన గుణాలు పొగడుటచే గుణవతి అయింది.

## క్రియాద్వేషం

లక్షణం : "ప్రియాద్వేషస్తతోన్యత్ర
విద్వేషోభోజ్యవస్తుని"

వివరణ : నాయకుని తప్ప ఇతర భోజ్యవస్తువుల యందు కలుగు ద్వేషం క్రియాద్వేషమనబడుతుంది.

లక్ష్యం : హే సఖీ, స్వామివారు రాకున్న
నీ చిలుకలేల? యీ హంసలేల?
యీ కోయిలలేల? యీ అమూల్య
వస్త్రాభరణంబులేలనే?

సమన్వయం : ఇట భోజ్యవస్తువులు కాకున్నను
(నాయకుడు) స్వామి వారు రాకున్న చిలుకలు
హంసలు మొదలైనవి వ్యర్థమని వాని
యందు ద్వేషం చూపుట్లచే క్రియాద్వేషమైంది

## తాపం

లక్షణం : "తత్రాప్తే ర్విప్ర కర్షేణ
తాపస్స్యాత్కామజోజ్వరః"

వివరణ : ప్రియుని రాక యొక్క విలంబంతో కలుగు కామ జ్వరం తాపమౌతుంది

లక్ష్యం : సత్యభామ శీత కిరణుని రాచకులమున
బుట్టి రమణులనే లుచున్నాడనినది. శీతాంశుడు కూడ ఆమెని భాధిస్తున్నాడంటే ఆమెకు ప్రియుని రాక యొక్క విలంబనం వలన కలిగిన కామజ్వరమే కారణం.

## లజ్జాత్యాగం

లక్షణం : "లజ్జాత్యాగ స్త్రపాహాని
రౌత్సుక్యాది సముద్భణ"

వివరణ : ఔత్సుకం మొదలగు వాని చేత సిగ్గును
మానుట లజ్జాత్యాగమౌతుంది

లక్ష్యం : దర్వు : ముఖారి, రాగం : త్రిపుట తాళం
ఎందుబోతివి? యెందుబోతివి?
యెందు బోతివి రారా నంద నందన
సమన్వయం: ఇందు అభిమానధనురాలైన || ఎందు ||
సాత్రాజితి నాయకుడు శ్రీకృష్ణుడు
ఎక్కడికి వెళ్లాడో తెలిసికోవలెనని
ఔత్సుక్యంతో సిగ్గు వదలి ఎందు
బోతివని అన్వేషించుట లజ్జాత్యాగం.

## ఉన్మాదం

లక్షణం : "సర్వావస్థాసు సర్వత్ర తన్మనస్కతయాసదా
అతస్మిన్ స్తదితిభ్రాంతిరున్మాదో విరహోద్భవః"
వివరణం : సర్వావస్థలయందు ఎప్పుడు నాయకుని యందు చిత్తురాలై
వుండుట వలన విరహం దాని వలన కలిగినది ఉన్మాదం.
లక్ష్యం : సత్య : ఉదది నదుృతముగా నుద్భూతమైనట్టి
బడబానలంబా ఇది పద్మగంధి
దూతి : కాదు సఖీ నిశాకర మండలోదయం బేకాని చపలాక్షి
భీతిపడకు
సమన్వయం : ఇందు నాయిక సత్యభామకు నిశాకరో
దయ మండలం ఉదధి నదుృతంగా నుద్భూత
మైనట్టి బడబానలంగా కన్పట్టుటకు
కారణం నాయకుని యందు దత్త చిత్తురాలై
ఉండుటయే కనుక ఇట ఉన్మాదం వుంది.

## మూర్ఛ –

లక్షణం : "తాపోత్కర్షాదప్రాప్త్యా
మూర్ఛాజ్ఞాన క్షయోముహుః"
వివరణం : నాయకుడు రానందున అధిక తాపం
చేత జ్ఞాన క్షయించుట మూర్ఛ అనబడుతుంది

లక్ష్యం : వెన్నెల చిచ్చులో వేగ మరికేదనన్న
నడ్డంబు రాకుడోనతివలార
బాగుగానెదను పూబాకుగ్రుచ్చుకొనంగ
విడిపింపబోకుడో వెలదులార
తెగువతో బూదండ దీసి గళమున జుట్టుకొనంగ
బట్టుకొనకుడో కొమ్మలార

సమన్వయం : ఇందు సత్యభామ వెన్నెల చిచ్చులో వేగ నురికేద అనుట, పూబాకు నెదనుగ్రుచ్చు కొనెదననుట, తెగువతో పూదండ దీసి గళానికి చుట్టుకొనుట, నాయకుడైన శ్రీకృష్ణుడు రాకపోవుటచే అధికమైన తాపంతో జ్ఞానం క్షయమై ఆ విధంగా పలుకుతోంది. ఈ విధంగా పలికి మూర్ఛ పొందుతుంది సత్యభామ.

మృతి

లక్షణం : "స్మరోత్థామరణేచ్ఛా
చేన్మృతి రిత్యభి ధీయతే"

వివరణం : మన్మథ వ్యాపారంచే కలుగు మరణేచ్ఛ మృతి అవుతుంది.

లక్ష్యం : ఓర్చి యిక ప్రాణముల్ మేననుంచదరమె
నెనరుగా మీరు తెలుపంగ నిలువ వశమె
మగడు యింతులపై దయమారి యున్న
ప్రాణముల్ దాచనేల? నీ ప్రాయమేల?

సమన్వయం : ఇందు నాయకకు మన్మథ వ్యాపారంచే మరణేచ్ఛ కలిగి మృతికి స్థానం లభించింది

ఈ విధంగా భామా కలాపం దశావస్థలకు లక్ష్యమైంది.

## భామా కలాపం – సంచారీ భావాలు

**1. నిర్వేద లక్షణం :** "తత్వజ్ఞానాశ్చ దౌర్గత్యాదాపదో విప్రయోగతః
దుఃఖాదేరపి నైష్ఫల్యమతిర్నిర్వేద ముచ్యతే"

**వివరణం :** తత్త్వజ్ఞానం, పేదరికం, సంకటం, వియోగం, దుఃఖము మొదలగు వానిచే కలుగు ఫలభావమతి నిర్వేదమనబడుతుంది.

**లక్ష్యం :** నీవే అందగత్తెవా? లేక నేనే అందగాడనా అని అడిగెనే ఓయమ్మ, ఆడబుద్ధి అపరబుద్ధి గనుక నేనే అందగత్తెనంటినే ఓయమ్మ. అందుకు స్వామివారు అలిగి కోపగించుకొని దిగ్గున లేచి పోయెనే ఓయమ్మ.

**సమన్వయం :** ఇందు నాయికకు నాయకుని వియోగం వలన ఫలాభావమతి కలిగి నిర్వేదానికి దారితీసింది.

**2. గ్లానిలక్షణం :** "ఆధివ్యాధి జరాతృష్ణా వ్యాయామ సురతాదిభిః
నిష్ప్రాణతాగ్లాని రత్రక్షామాంగ వచన క్రియా"

**వివరణం :** మనోవ్యాధి, రోగం, ముసలితనం, దప్పి, వ్యాయామం సురతం మొదలైనవానిచే కలుగు దౌర్బల్యం గ్లాని అవుతుంది.

**లక్ష్యం :** **దరువు : సౌరాష్ట్ర రాగం – జంపె తాళం**

తాపమార్చుకోనైతి దయగ మాటలాడనైతి
చెప్పినట్లు సేవ చేసి చరణముల నొత్తనైతి
మోసపోతి నమ్మలార మొదటనే నేరనైతి
ముందగతి కాననైత ముందె కౌగి లించనైతి
కొంగు పరచి వాని వలపు గ్రుమ్మరించుకోనైతి ॥ తాప ॥

**సమన్వయం :** శ్రీకృష్ణుడు తన వద్దనున్నపుడు తాపమార్చుకోనైతినని, దయగ మాటలాడ లేదని, చరణములొత్తలేక పోయితినని, ముందు చూపు లేక పోయినదని ముందు కౌగలించుకోకపోయితినని, ఆతని వలపు నంతను కొంగున మూటగట్టుకొన లేకపోయితినని ఆతడు తన సాన్నిధ్యము వీడిన తరువాత తలచు కొనుచు సత్యభామ మనోవ్యాధినొందుటచే ఇక్కడ గ్లాని యేర్పడింది.

శంక లక్షణం : "శంకా చేర్యాపరారాద్యైః
స్వానిష్టో ప్రేక్షణం మతం"

వివరణం : చౌర్యం, అపరాధంచే తను అహితము
ఉత్ప్రేక్షించుకొనుట శంక అనబడుతుంది.

లక్ష్యం : జిల్లేడు మొగ్గ, సంకు పొడి, జీలుగు పత్తర సంచు పిప్పలీ
నల్లని జీర, అంబుజము, నారిజవేరును, శొంఠి మిర్యముల్
చల్లను నూరి నాసవతి చాటుగ వీడెము నందు నిచ్చెనో
వల్లభుడింక నన్ను దలపండిక దాని కుపాయేమొకో

సమన్వయం : ఇందు తన సవతి దొంగచాటుగ తన నాయకుడైన శ్రీకృష్ణునకు జిల్లేడు మొగ్గ, సంకుపొడి, జీలుగు పత్రరసం, నల్లజీర, అంబుజం, నారింజవేరు, శొంఠి, మిర్యాలు, చల్లతో నూరి మందుపెట్టి స్వాధీనపరచుకుందేమోనని ప్రాణ వల్లభుడు తనను తలపడేమోనని సత్యభామ తనకహితాన్ని ఉత్ప్రేక్షించుటచే శంక అయింది.

అసూయ లక్షణం : "పరమ సౌభాగ్య సంపత్తి
విద్యా శౌర్యాది హేతుభిః
గుణేపి దోషా రోపస్స్యా
దసూయా తత్తవిక్రియాః"

వివరణం : ఇతరుల సౌభాగ్యం, సంపత్తి, విద్య, శౌర్యం మొదలగు హేతువులచే గుణమందు కూడ దోషారోపణం చేయుట అసూయ అగును.

లక్ష్యం : "రాధికా లోల తాకేమి రావయా యీ వేళను
మాధవా! నీ మీద మక్కువ విడజాలను"

సమన్వయం : ఇందు రాధిక సౌభాగ్యహేతువు. దక్షిణ నాయకుడైన శ్రీకృష్ణుని గుణం సత్యభామకు దోషంగా కనిపించుటచే ఇది అసూయకు లక్ష్యమైంది.

మదం లక్షణం : "మదస్యానంద సమ్మోహ
సంభ్రమోమది రాదిజః
సత్రిధా తరుణోమధ్యోఽ
కృష్టశ్చేతి భేదతః"

వివరణం : మదమనునునది మద్యం మొదలైన వానిచే కలుగు ఆనంద సమ్మోహముల యొక్క సంభ్రమం. ఆ మదం తరుణమదం, మద్యమ మదం అపకృష్ట మదం అని మూడు విధాలు.

## తరుణ మదం

లక్షణం : దృష్టిఃస్మే ముఖేరాగః
సస్మితాకులితం వచః
లలితా విద్ధ గత్యాద్యా
శ్చేష్టా స్స్యుస్త రుణేమదే

వివరణం : తరుణ మదమందు గర్వపు చూపులు, ముఖమందు ఎరుపు, చిరునగవు, సంభ్రమం గల పలుకు వొయ్యారపు నడక మొదలైన చేష్టలుండును

లక్ష్యం : **దరువు : ముఖారి రాగం – మిశ్రచాపు తాళం**

భామనే సత్యభామనే – వయ్యారి ॥ భామనే ॥
భామనే పదియారువేల – కోమలులందరిలోన
రామరో గోపాలమూర్తికి – ప్రేమదాననైన సత్య ॥ భామనే ॥
అట్టహాసము జేసి సురుల – నట్టె గెలచిన పారిజాతపు
చెట్టు దెచ్చి నాదు పెరటను – గట్టిగా నాటించు కున్న ॥ భామనే ॥
కూరిమి సత్రాజిత్తు కూతురై యిందరిలో
గోపాలదేవుని బాసితాళ జాలకా యున్నట్టి ॥ భామనే ॥

సమన్వయం : ఇందు మద్య మూలం కాకున్న సౌందర్యగర్వం, అభిజాత్యహంకారాల మూలమున తరుణ మదం ఉంది. ఇందు సత్యభామ తానే ఒయ్యారినని పది ఆరువేల మంది గోపికలలో తానే శ్రీకృష్ణుని ప్రేమదోచిన దానననీ, పారిజాతపు చెట్టు తెచ్చి పెరటిలో నాటించుకొన్న దానననీ, గర్వపు చూపులు ముఖమందు ఎరుపు, చిరునగవు, ఒయ్యారపు నడక మొదలగు చేష్టలు కల్గినదగుటచే తరుణమదానికి స్థానం లభించింది.

## అపకృష్ట మదం

లక్షణం : అపకృష్టేతు చేష్టాస్స్యుర్యర్గతి భంగో విసంజ్ఞతా
నిష్ఠీవనం ముహుశ్శ్వాసోహిక్కా భర్ద్యా దయోమతాః

వివరణం : అపకృష్ట మదమందు గతి భంగం, మూర్ఛిల్లుట, తెలివితప్పుట, ఉమియుట, ఎక్కిళ్ళు, వాంతి మొదలైన చేష్టలుండును.

లక్ష్యం : మాధవి :స్వామీ ఏమి చెప్పుదును
స్వామివారు రానున్నారని చెప్పితినో లేదో
సత్యభామ వెంటనే మూర్ఛిల్లినది
ఎన్ని శైత్యోపచారములు చేసినను స్వస్థురాలు కాలేదు

సమన్వయం : ఇందు సత్యభామ మూర్ఛిల్లి తెలివితప్పియుండుట అపకృష్టమదమైంది.

మోహలక్షణం : ఆపద్భీతి వియోగాద్యైర్మోహశ్చిత్తస్య మూఢతా
విక్రియా స్తత్ర విజ్ఞేయా ఇంద్రియాణాంత శూన్యతా
నిశ్చేష్టతాంగభ్రమణా పతనాఘూర్ణనాదయః

వివరణం : ఆపత్తు, భయం, వియోగం, మొదలైన వానిచే మనస్సుకేమి తెలియకపోవుట మోహమౌతుంది. ఇందు ఇంద్రియములు శూన్యంగా వుండుట, చేష్టలు లేకపోవుట, దేహం తిరుగుట, గ్రుడ్లు గిరగిర లాడుట మొదలగునవి క్రియలు.

లక్ష్యం : తుమ్మెదలు కదిసి ఝుమ్మన
ముమ్మన మోహాబ్ధిలోన మునిగితినకటా
పద పద్మములు తడబడసాగె
పెదవి సారెకు నేమొ అదిరెనే

సమన్వయం : సత్యకు శ్రీకృష్ణుడు తనను వదలివెళ్లెనను ఆపద కలుగుటచే భయం దాని వలన ముమ్మరమోహాబ్ధిలో మునుగుటచే పదపద్మాలు తడబాటు నొంది సారె సారెకు పెదవి అదరుటచే మోహమైంది. అంతే కాదు. 'మోహాబ్ధి' అని వాచ్యం చేయుట జరిగింది.

స్మృతి లక్షణం : స్వతశ్చిత్తదృఢా భ్యాస్యాత్ సదృశాలోక నాదిభిః
స్మృతిః పూర్వానుభూతార్థి ప్రతీతిస్తత్రవిక్రయాః

వివరణం : మనోభ్యాస బలం చేత తానంత సమాన వస్తువులను చూడటం చేత కలుగు పూర్వాను భూతార్థజ్ఞానం స్మృతి ఔతుంది.

లక్ష్యం : ఘనమైన నాదు కుచముల
దన నఖములు నిల్పి నన్ను దర్పకు కేళిన్
బెనగిన కథ మరువకుమని
వినయముగా దెలుపు మమ్మవి కచాబ్జముఖీ

సమన్వయం : ఇందు పూర్వానుభ జ్ఞానం ఉండుటచే స్మృతి అయింది.

చపలత లక్షణం :రాగద్వేషాదిభిశ్చితే, లాఘవం చాపలంభవేత్
చేష్టాసతా విచారేణ పరిరంభావలోకనే
నిష్కాసనోక్తి పారుష్యే తాడనా జ్ఞాపనాదయః

వివరణం : ఆశ, ద్వేషం మొదలైన వానిచే మనసుకి కలుగు లాఘవం చపలమౌతుంది. అందు యోచింపక కౌగలించు కోవటం చూచుట వెళ్లమనుట, కఠినపు మాటలు, కొట్టుట, ఆజ్ఞాపించుట మొదలైనవి చేష్టలుండును.

లక్ష్యం : మాధవి : సఖీ సత్యభామా! శ్రీకృష్ణస్వామివారు దయ చేసినారు
సత్య : నిజముగ వచ్చినారటే
మాధవి : అదిగో వచ్చినారమ్మా
సత్య : సరే ఇప్పుడు సమయముగాదని చెప్పవే
ఎల్లపుడు నెడబాయకుండునట్టి రుక్మిణీదేవి
యొద్ద సెలవు పొందియే వచ్చినారా?
దొంగతనముగా వచ్చినారా? ఆమె వలన ఏమి
మాటవచ్చునో వేగసొమ్మని చెప్పవే సఖీ
లేమలందరు జూడ జడతో వేమరు నిను గొట్టకుంటే

|| భామనా ||

కొమ్మ చన్నుగుడిచి రొమ్ము గ్రుద్దిన వాని నమ్మవచ్చునటరా?

సమన్వయం : ఇందు నాయిక సత్యభామకు ఆశ, ద్వేషం మొదలైన వానిచే మనస్సులో లాఘవం కలిగి చపలత అయింది. వచ్చిన నాయకుని వెళ్లమనుచున్నది. కఠినంగా మాటలాడుతోంది. జడతో కొట్టెద ననుచున్నది. కనుక ఇందు చపలత.

జడతా లక్షణం ః జాడ్యమ ప్రతిపత్తి స్స్యాదిష్టానిష్టార్థ యోశ్రుతేః
వృష్టేర్వా విరహాదిభ్యః క్రియాస్త్రత్రా నిమేషతా
అశ్రుతిః పారవశ్యంచ తూష్ణీం భావాదయోపిచ

వివరణం ః ఇష్టార్థం, అనిష్టార్థం, వీని వినికిడి వలన గాని వర్షము వలనగాని, విరహము మొదలగు వలనగాని కలుగు అజ్ఞానం జాడ్యమౌతుంది. ఇందు రెప్పపాటు లేక వుండుట, చెవులు వినకయుండుట, పరవశుడౌట, ఊరక ఉండుట మొదలగు చేష్టలుండును.

లక్ష్యం ః పాపివటంచు ముఖపద్మము జూచి సహింపలేక సం
తాపము నొంది విష్ణుడవతారము లెత్తగబూనె మించు నీ
చాపము నీ బలంబు శరజాలము కంటినిగాని దీనిచే
నేపున గల్గు నింద గణియింపకపోతివిగా రతీపతీ

సమన్వయం ః ఇందు నాయిక విరహము వలన కలిగిన అజ్ఞానంచే మన్మధుని నిందించుటచే జడత అయింది.

గర్వలక్షణం ః ఐశ్వర్య రూపతారుణ్య కుల విద్యా బలైరపి
ఇష్ట లాభాది నాన్యేషా మవజ్ఞా గర్వ ఉచ్యతే
అనుభావాభవంత్యత్ర గుర్వాద్యాజ్ఞా వ్యతి క్రమః
అనుగ్రహ ప్రదానంచ వైముఖ్యా భాషణాదయః
విభ్రమాపహ్నుతీవాక్య పాదుష్యమనవేక్షణం
ఆవేక్షణం నిజాంగానా మంగ భేదాదయోపిచ

వివరణం ః ఐశ్వర్యం, రూపం, యౌవనం, కులం, విద్య, బలం ఇష్టలాభం, మొదలగు వానిచే ఇతరుల నవమానించుట. గర్వమనబడును. ఇందు అహంభావం, మోము త్రిప్పుకొనుట, మాటలాడక యుండుట, మొదలైనవి పరుషంగా మాటలాడుట, చూడకపోవుట, తన అవయవాల్ని చూచుకొనుట, ఒడలు విరచుకొనుట మొదలైన అనుభావాలు కలుగును.

లక్ష్యం ః మాధవి ః సఖీ సత్యభామా! శ్రీ కృష్ణ స్వామి వారు దయ చేసినారు
సత్య ః నిజముగ వచ్చినారటే...

మాధవి : అదిగో వచ్చినారమ్మా!

సత్య : సరే యిప్పుడు సమయము కాదని చెప్పవే. ఎల్లప్పుడు నెడబాయకుండునట్టి రుక్మిణీదేవి యొద్ద సెలవు పొందియే వచ్చినారా? దొంగతనముగా వచ్చినారా? ఆమె వలననేమి మాట వచ్చునో వేగపొమ్మని చెప్పవే సఖీ.

దరువు : ఎన్ని నేర్చినావురా ఓరి స్వామి

నిన్న మొన్నటి లోన నెరజాణవై నీవు || ఎన్ని ||

సమన్వయం: ఇందు సత్యభామ ఐశ్వర్యం, రూపం, యౌవనం కులం, విద్య, మొదలైన వానిచే నాయకుడగు శ్రీకృష్ణుడు అరుదెంచినను, పెడమోముతో ఆతనితో మాటలాడక ఆతనిదెస జూడక పరుషంగా మాట్లాడుటచే యిక్కడ గర్వానికి స్థానం లభించింది.

విషాద లక్షణం :ప్రారబ్ధ కార్యా నిర్వాహాదిష్టా ప్రాప్తేర్విపత్తితః

అపరాధ పరిజ్ఞానా దమతాపస్తుయో భవేత్

విషాద యితి విఖ్యాతో భరతార్ణవ పారగై :

స విషాదస్త్రిధా జ్యేష్ఠ మధ్యమాధమ సంశ్రయాత్

వివరణం : తానారంభించిన పని సాగకుండుట, ఇష్ట పదార్థ ప్రాప్తి, విపత్తు, తప్పు నెఱుగుట, వీని వలన కలుగు అనుతాపం విషాదమౌతుంది. ఆ విషాదం ఉత్తమ మధ్యమ, అధముల, ఆశ్రయం వలన మూడు విధాలైంది.

లక్ష్యం : వినవమ్మ ఏమి దెలుపుదు

ఘనుడు నానాధుబాసి కానకయిటకుం

బనిబూని వెదుక వచ్చితి

నను వందగ సత్యభామ యందురె నన్నున్

సమన్వయం : ఇందు సత్యభామ కృష్ణుని వెదుకుట ఆరంభించింది ఆ పని సాగకపోవుట, కృష్ణుడు కనిపెట్టకపోవుటచే మూర్ఛ అనెడి విపత్తు కల్గుట 'అతని మాట కడుగుదాటననుమో యమ్మా! అనుచు తన తప్పు తానెరుగుట వలన అనుతాపం కలిగి యిక్కడ విషాదమైంది.

ఔత్సుక్య లక్షణం : కలాక్షమత్వమౌత్సుక్యం అభిలాషాది హేతుజం
త్వరయా గమనం శయ్యా స్థితేరుత్థాన చింతనే
శరీర గౌరవాద్యాశ్చ అనుభవా ఇవస్మృతాః

వివరణం : ఆస, మొదలైన వానిచే గలుగుజాగును
తాళలేక ఉండుట, ఔత్సుక్యం అనబడుతుంది.
ఇందుకే వేగంగా నడచుట, పడకలో నుండి లేచుట
చింతించుట, శరీరం బరువగుట మొదలైనవి.

లక్ష్యం : దర్వు :
ఏమిసేయుదునే నేరీతి దాళుదునేమని తెలుపుదునే
ప్రేమతో నాసామి నన్ను గూర్పవే వాని నన్ను గూర్పవే
లాలించి కౌగిట గీలించి నగవులచే మించి మిక్కిలి ప్రేమనించి
వాలాయము వరించి వలరాజుకేళి నను సోలించి కరిగించి చూచి
విభుని

సమన్వయం : తన స్నేహితురాలు మాధవి తనని తన నాయకుడగు శ్రీకృష్ణునితో కూర్చునను ఆశతో ఏమియు చేయలేక ఏ రీతిని తాళుదును, ఏమని తెలుపుదునని తాను తాళలేకపోతున్నానని తన స్థితిని తెలుపుటచే ఔత్సుక్యమైనది.
ఇక మిగిలిన సంచారీ భావాలను ప్రయోగమందు అభినయించు సమయాన చూడవలసినదేగాని చెప్పనలవి కాదు.

# భామా కలాపం – పరమార్థం

"శృంగారీ చేత్ కవిః కావ్యంజాతం రసమయం జగత్"

అను ఆర్యోక్తికి అపవాదం యీ సిద్ధేంద్రయోగి భామాకలాపం. భామా కలాపమందు సిద్ధేంద్రుని ఆత్మీయత ప్రబితింబిస్తోంది. భామాకలాపమొక శృంగారరస తరంగిణి. యోగి పుంగవుడు యీ విధంగా శృంగార రసమయ జగత్తును సృష్టించగలడా? సృష్టించిన అది ఉచితమా? అను సంశయం యీ భామాకలాపం చదివిన వారికి చూచిన వారికి వస్తుంది. ఇక్కడ సిద్ధేంద్రుడు యోగి అయినా రసమయ జగత్తును సృష్టించగలుగుటకు కారణం లేకపోలేదు. అతను జీవితంలో శృంగారం అనుభవించకపోయినా అది అతని హృదయగతమై కరుడుగట్టి సుషుప్త్యవస్థలో వుండడానికి నాతని ప్రతిభ జాగృతావస్థకు దెచ్చి కరిగించి ప్రవహింపజేసింది. నారాయణతీర్థులు యతి అయినా పారిజాతా పహరణమను శృంగారస స్పందినిగ రచించలేదా? క్షేత్రయ్య మహాభక్తుడయ్యు 'ఒక్కసారికే ఇలాగైతే ఇదేమిటి రతిరా!' అని 'పచ్చియొడలు దాననురా' అని మువ్వగోపాలునికి అంకితంగా అనేక పదాలను రచించెను గదా! అన్నమయ్య మహాభక్తుడయ్యు శృంగార కీర్తనలను వ్రాయలేదా? అదే విధంగా త్యాగయ్యగారు ప్రహ్లాద భక్తవిజయంలో తన ఆత్మీయత నేవిధంగా ప్రతిబింబిపజేశాడో చూడండి.

"**27. యదుల కాంభోజి రాగం – ఆదితాళం**

పల్లవి : దయసేయవయ్యా సదయ రామచంద్ర || దయ ||

అనుపల్లవి : దయను కొంచమైననాడు – దలచుచున్న సీతాసుఖము || దయ ||

**చరణములు**

1. క్షితి నాధుల రాకయు స – మత్మి లేక శ్రీ సాకేత
పతి రాడే యన వచ్చునని – సతికి కల్గిన యానందము || దయ ||
2. చెలియరో నావలె నాధునకు – గలరేమో రాలేదని జాలి
దెలిసి మ్రొక్కుకొని బ్రోవు వేళ – బలిమిని నెదురైన సుఖము || దయ ||
3. కొంచ మీరూపమావిల్లు – వంచ కూడకపోనోయని
ఎంచి జాతి చెందమేను – బెంచి కనిపించినట్ల || దయ ||

4. ఎట్టి వారికైన దొరక - పట్టి జనకజను బొట్టు
   గట్టి కరము బట్టు వేళ - కాంతకున్న సుఖము తనకు ॥ దయ ॥
5. కోరిన వారలను నే నీరీతి బ్రోతునని సభ
   వారలకు దెలియజేయు - దారి త్యాగరాజునకు ॥ దయ ॥

ఈ లాగున సీతాభక్తి నిమ్మనుచు ప్రహ్లాదుడు శ్రీహరిని జూచి తన మదిలో నీశ్వరుండు మానాభిమానంబులు లేని పరవస్తువని శపథంబు చేయునది యెట్టులనిన[1]

కనుక సిద్ధేంద్ర యోగి తన ఆత్మీయతను ప్రతిబింబించుచు రసమయ జగత్తును సృష్టించుట ఎలా అనుచితమౌతుంది?

ఇందు మధుర భక్తిని ప్రతిపాదించెను. ప్రకృతిలోని సమస్త జీవరాసులు స్త్రీ స్వరూపమని, పరమాత్మ ఒక్కడే పురుషుడని భావించుట మధుర భక్తి. ఆ పురుషుని చేరుటే మధురభక్తి పరమ లక్ష్యం. ఇందు సిద్ధేంద్రయోగి జీవేశ్వరానుబంధాన్ని చక్కగ చిక్కని పద్ధతిలో నిరూపించాడు. ఇందు సత్యభామ విప్రలంభ శృంగారం విరహం పతాకస్థాయికి చేరింది. యౌవన దశలో సన్యసించిన సిద్ధేంద్రయోగి సత్యభామ వాలకం వేశాడు. నిజముననే విప్రలంభం సత్యది కాదు. సిద్ధేంద్రునిదే. సిద్ధేంద్రుడు శ్రీకృష్ణపరమాత్మను చేరుటకు పొందిన తాపత్రయమే యాతడిట్లు వర్ణించుటకు హేతుభూతమై ఆతని ఆత్మీయతను ప్రతిబింబింపజేసింది. యౌవనంలో సన్యసించిన యోగి, ఉపరి పరమ భాగవతోత్తముడు, నిసర్గ మధుర హృదయుడు, పరమభావుక పట్టభద్రుడు. ఇటు భక్తిని, అటు రక్తిని నాట్య సంగీత సాహిత్యాలలో మేళవించి పరమాత్మ భక్తికి అనురక్తికి వశంవదుడని మరొక్కమారు నిరూపించాడు. ఇదే భామా కలాప పరమార్థం.

---

*1. త్యాగరాజ స్వామి కీర్తనము : 5వ భాగం - ప్రహ్లాద భక్త విజయము, పుట 474 విద్వాన్ కె. వి. శ్రీనివాస అయ్యంగారిచే పరిశోధింపబడినది.*

### అయ్యలరాజు రామభద్రుడు – యక్షగానం :

"..... గరుడ గంధర్వ కిన్నెర కింపురుష యక్షగానంబు

లనూ నంబులై బేరయ ...."[1] అని రామాభ్యుదయంలో. ఈ విధముగ తెలుగు సాహిత్యంలో యక్షుల గానాభినయ కళాబంధం గూర్చి ఉటంకించిన ఎన్నో ప్రమాణాలనీయవచ్చు.

యక్ష జాతి ప్రతిష్ట హిందూ, బౌద్ధ, జైన మత గ్రంథములు మూడింటను, ఇటు సింహళం నుండి అటు నేపాళం వరకు వ్యాపించినట్లు తెలుస్తుంది.

కన్నడ దేశమందలి యెక్కలగాణలు లేక యెక్కగిసలు, ఆంధ్ర దేశంలోని జక్కుల వారును ఒకే సంతతి వారగుటకు అవకాశం లేకపోలేదు.

ఎక్క, జక్క శబ్దములు యక్ష శబ్దభావములుగ భాషా శాస్త్రం సమర్థిస్తుంది. తొలుత తెలుగు, కన్నడ దేశమందు యక్ష గానం వీరివలననే ప్రవర్తిల్లి యుండును.

### దక్షిణ భారత యక్షగానం, ప్రాచీనం :

దక్షిణ భారతంలోని ఆంధ్ర, తమిళ, కన్నడ, యక్షగానాల్ని పరిశీలిస్తే లక్షణ సాదృశ్యం అధికం. కన్నడ యక్షగాన రచన మిగుల అర్వాచీనం– అని కన్నడ పండితులే అంగీకరిస్తున్నారు. తమిళ యక్ష గానం, కన్నడ యక్షగానం కన్న అర్వాచీనమైంది. కావున తెలుగు యక్షగానమే ప్రాచీన తమమైంది.

### దక్షిణ భారత యక్షగానం – వీధి :

యక్షగానాలకు పూర్వం వీధి నాటకాలు ప్రసిద్ధమైనాయి. 'వీధి' నాటకం అంటే దశ విధ రూపక ప్రభేదాలలోనిదికాదు. వీధిలో నాలుగు వీధుల త్రోవలు కలియు స్థలమునే రంగస్థలంగా ఎంచుకొని, ప్రదర్శించు నాటకం అని గ్రహించాలి. ఈ వీధిని తమిళులు 'తేరుక్కూత్తు' కన్నడులు 'బయలాట'లుగ వ్యవహరిస్తారు.

### ఆంధ్ర యక్షగానం – ఆవిర్భావం :

తెలుగున వెలసిన మొదటి యక్షగాన రచన క్రీ.శ. 15వ శతాబ్దం ఉత్తరార్థంలో ప్రోలుగంటి చెన్నశౌరి సౌభరి చరితం. ఇది అలభ్యం, ఇక లభ్యాలలో కవి కాలం తేలినంతలో కందుకూరి రుద్రకవి సుగ్రీవ విజయం – ప్రాచీన తమమైందిగా పరిగణింపబడుతోంది.

---

[1] కన్నడ యక్షగానం కూచిపూడివారి తరువాత చెప్పొచ్చు.

### కూచిపూడి యక్షగానం – పూర్వరంగం :

కూచిపూడి యక్షగానం గురించి తెలుపుటకు పూర్వం కూచిపూడి యక్షగాన పూర్వరంగాన్ని గురించి స్థాలీపులాక న్యాయంగానైనా ముచ్చటించాలి.

### ఆంధ్రదేశం – శాస్త్రీయ నాట్యకళ :

ఆంధ్రదేశంలో శాస్త్రీయ నాట్య కళ ప్రాదుర్భవించిన తీరుతెన్నులను పరిశీలించిన పరిశోధకులు దానిని రెండు విధాల వింగడించారు. అదు ఒకటి నట్టువ మేళం. ఇందు ప్రయోక్తలు, గురువులు, వినా మిగిలిన వారందరూ స్త్రీలే. రెండవది నాట్యమేళం. ఇందు ప్రయోక్తలు, గురువులు ప్రదర్శకులు అందరూ పురుషులే. ఈ నాట్యమేళమే కూచిపూడి భాగవతుల మేళం.

### కూచిపూడి నాట్యకళ క్రమ పరిణామ దశలు :

కూచిపూడివారు రంగస్థలం ప్రవేవించు సమయానికి రంగస్థలం సంస్కృత రూపకాలతో అలరారుతోంది. కూచిపూడివారు సంస్కృత రూపకాలైన 'ఛండకౌశికమ్' 'అభిజ్ఞాన శాకున్తలమ్', 'విక్రమోర్వశీయమ్', 'ఉత్తర రామచరితమ్', 'వేణీ సంహారమ్', 'మృచ్ఛకటికమ్' ఇత్యాది రూపకాలకు భావ, రాగ, తాళ, నృత్యాలను మేళవించి ప్రయోగించి భాగవతులైనారు. తరువాత కొంతకాలానికి సిద్ధేంద్రుని భామాకలాపం– ప్రదర్శన ఆరంభమైంది.

# మహోదయం

## సిద్ధేంద్రయోగి భామాకలాపం :

రాజరాజ నరేంద్రుని కాలం (క్రీ.శ. 1050 - 1063)లో నన్నయ్యభట్టు భారతాంధ్రీకరణతో ఆంధ్ర వాఙ్మయానికి శ్రీకారం జరిగింది. ఒకనాడు చాళుక్యులకు సామంతులైన కాకతీయులు స్వతంత్ర రాజ్యమును స్థాపించి క్రీ.శ. 1200-1323 వరకు పరిపాలించారు. ఈ కాలంలో వైదిక, జైన, బౌద్ధ మతాలు తిరస్కరింపబడి శైవ మతానికి ఆలంబనం హెచ్చింది. శైవ మత ప్రచారానికి పండితారాధ్యుడు (క్రీ.శ. 1100 - 1170), పాల్కురికి సోమనాథుడు (క్రీ.శ. .......) కవిత్వాన్ని సాధనంగజేకొని దేశీయ భాష ఛందస్సుల ప్రయోగాధిక్యతతో తమ మత ప్రచారం చేశారు.

ఈ కాలంలో వీరశైవం విజృంభించింది. అసలు దేశి కవితా పదాన్ని సార్థకం చేసిన పాల్కురికి సోమనాథుడు క్రీ.శ. 1222కు పూర్వీకుడు. క్రీ.శ. 13వ శతాబ్దంలో వీరశైవ, వైష్ణవ మతాలు విజృంభించి మత కల్లోలాలను సృష్టించాయి. అందువలననే తిక్కన క్రీ.శ. 1205 - 1228లలో హరిహరా ద్వైతాన్ని ఆంధ్రావళికి ప్రబోధించాడు. తిక్కన భారతాంధ్రీకరణంలో దేశీయతా ముద్ర భద్రపరచినట్లు వెల్లడవుతోంది. ఈ కాలంలో తెలుగు వాఙ్మయంలో దేశీయ ఛందస్సు అధికంగా చోటు చేసుకుంది. ఈ తరుణంలోనే తెలుగు వాఙ్మయంలో దేశీయ ఛందమైన దర్వు, ద్విపద, కందం, కందార్థం, సీసం, సీసార్థం యిత్యాదులలో దేశీయ రూపక ప్రక్రియగా కలాప ప్రక్రియను శ్రీ సిద్ధేంద్రయోగి ప్రవేశపెట్టియుండాలి. ఈ నా ఊహ నిజమైతే క్రీ.శ. 13, 14 శతాబ్దాలు సిద్ధేంద్రయోగి కాలమై వుండాలి.

అంతేకాదు. పద కవితా పితామహుడు అన్నమయ్య - తన కీర్తన "అలరులు కురియగ"లో

"... ... అరవిరి సొబగుల నతివలు మెచ్చగ
అర 'తెరమరుగున'- నాడెనదె ... ..." [1]

అని నాడు.

ఈ తెరమరుగున ఆడుట సిద్ధేంద్రయోగి ప్రవేశపెట్టిందే. భామాకలాపమందు కూచిపూడివారి సత్యభామ రంగ ప్రవేశానికి పూర్వం ఒకరోజు తెరమరుగున నాడుతుంది. దీనిని జూచియే అన్నమయ్య ఈ విధంగా తెరమరుగున నాడేనని తెల్పినాడు. అనగా అన్నమయ్యకు పూర్వీకుడు సిద్ధేంద్రయోగి. అను ఆచార్య డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావుగారి ఔపపత్తికం తర్క సహితం. నిర్వివాదం. పరిశోధన ప్రకాండుల కామోదం. హర్షదాయకం.

అంతేకాదు. కూచిపూడి వారు వీర నరసింహ రాయల (క్రీ.శ. 1502 - 1506) సమక్షంలో సంబెట గురువరాజు దుష్కృత్యాలను అవాంతర కేళికగ ప్రదర్శించారని మాచుపల్లి కైఫియత్తువలన విశదమౌతోంది. వీర నరసింహ రాయల సమక్షంలో ప్రదర్శించిన ప్రధాన ప్రయోగం భామా కలాపమేగదా!

దీనిని పరిశీలిస్తే సిద్ధేంద్రయోగి క్రీ.శ. 13, 14 శతాబ్దాలకు చెందినవాడని విమర్శకలోకం అంగీకరించవలసిన సత్యం.

# ఆంధ్ర యక్షగాన శిల్పమున కాద్యుడు శ్రీ సిద్ధేంద్రయోగియా?

ఆంధ్ర యక్షగానాలలో లభించిన మొదటి యక్షగానం కందుకూరి రుద్రకవి 'సుగ్రీవ విజయం', అనుట పూర్వోక్తం, కందుకూరి రుద్రకవి కన్న పూర్వీకుడు సిద్ధేంద్ర యోగి. ఈయన భామా కలాపాన్ని రచించాడు. భామా కలాప శిల్పం – దర్వు, కందం, కందార్థం, సీసం, సీసార్థం, లేఖ ఇత్యాదులు ఇందు పాత్రల సంఖ్య అత్యల్పం. భామాకలాపాన్ని సిద్ధేంద్రయోగి ముచ్చటగ మూడు పాత్రలతో ముగించాడు. అవి మాధవి, సత్యభామ, కృష్ణులు. ఇతి వృత్తం అల్పమైనదే.

సిద్ధేంద్రుని తరువాత ప్రోలుగంటి చెన్నశౌరి కందుకూరి రుద్రకవి భామాకలాప శిల్పాన్ని, గ్రహించారు. వారు తాము గ్రహించిన ఇతివృత్తాలను ప్రపంచీకరించారు. నిడివి పెంచారు. పాత్రల సంఖ్య పెంచారు. శిల్పాన్ని పెంచారు. ఈ పెంపొందిన కలాప శిల్పమే యక్షగాన శిల్పంగా వారి కరకమలాలలో రూపు సంతరించుకొంది. దీనిని బట్టి ఆంధ్ర యక్షగాన వాఙ్మయ శిల్పానికాద్యుడు శ్రీ సిద్ధేంద్రయోగియే – అని చెప్పనొప్పుతుంది.

## కూచిపూడి యక్షగాన ప్రయోగ సరణి :

కూచిపూడి యక్షగాన ప్రయోగ సరణి భరత సంప్రదాయాన్ననుసరిస్తుంది. కూచిపూడి యక్షగాన ప్రయోగానికి ప్రయోక్త, సూత్రధారుడు, సూత్రధారునకు ఇరువురు పారిపార్శ్వకులు సహకార గాయకులుగ వ్యవహరిస్తారు.

## కూచిపూడి యక్షగాన ప్రయోగం :

"గురుబ్రహ్మః, గురుర్విష్ణుః ... ... " అను గురు స్తుతితో ప్రారంభమౌతుంది.

పిమ్మట "హరిఃఓం సహనావవతు ... ... " అను వేద ప్రవచనంతో స్వస్తి పలుకుతాడు.

తరువాత నాంది –

ఇందు సూత్రధారుడు

"నమోస్తు సర్వదేవేభ్యో ... ... " అని నాంది పలుకగా పార్శ్వకులు "ఏవమస్తు" అను చుందురు. తరువాత సూత్రధారుడు ఒక జతి చెప్పి సృష్టికర్త చతుర్ముఖుని ప్రార్థిస్తాడు.

తదుపరి రాష్ట్ర శ్రేయస్సును కోరుతూ ఒక శ్లోకం పఠిస్తారు.

తదనంతరం యక్షగాన కర్తకు శుభం కలుగవలయునని ప్రార్థిస్తారు.

ఈ శ్లోకాలన్నింటిని సూత్రధారుడు స్వరయుక్తంగా పఠించగా శ్లోకాంతమున పారి పార్శ్వకులు 'ఏవమస్తు' అని శిరస్సున అంజలి ఘటిస్తారు.

ప్రయోగమునకు రాక్షసులు కలిగించు విఘ్నములనుండి రక్షించుకొనుటకు, నాట్యమండపమునగల దేవతల నానందింపజేయుటకు భరత ప్రోక్తమైన నాందీ స్తోత్రమును పఠిస్తారు.

## నాంది తరువాత పూర్వరంగ విధులు :

తొలుత పురుష పాత్రధారి నీటితో నింపిన మృణ్మయ పాత్రను తీసుకొని మంత్రోక్తంగా అందలి జలాన్ని మామిడి ఆకులమండతో రంగస్థలముపై జల్లుచు పుణ్యాహ వాచనము చేసి అంగహారములతో కూడిన నొక తీర్మానమును నృత్త సహితముగా ప్రదర్శించి తెరవెనుకకు పోవుచుండ "తత్తై ..." అనే చివరి రెండక్షరములలోనే వేరొక పాత్రధారి రంగస్థలము ప్రవేశించి ఇంద్ర ధ్వజ ప్రతిష్టాపనం చేస్తాడు. తదనంతరం ధూపం, దీపం, పుష్పాంజలి పూర్తి చేసి "ఆది నాట అంత్య సురట" అను ఆర్యోక్తికి అనుగుణంగా "అగజానన పద్మార్కం ... ... " అను శ్లోకంతో గణపతి ప్రార్థన చేస్తారు. అంతేకాదు. ఒక నర్తకుడు గణపతి కరాళము (ప్రతిముఖం)ను ధరించి ఇరువురు నర్తకులు తెర నటునిటు పట్టుకొని రంగస్థలం ప్రవేశిస్తారు. అంత సూత్రదారుడు గణపతి అష్టకమును ప్రదర్శింతురు. గణపతి నృత్యం చేయుచుండ ఇరువురు నర్తకులు కాగడాలను ఎడమ చేతులతో బట్టుకొని కుడి చేతితో దానిపై గుగ్గిలమును చల్లుచుండగనా కాంతి పుంజములలో గణపతి ప్రేక్షలకు నర్తన గణపతిగ దర్శనమిస్తాడు.

అర్వాచీన కాలంలో కూచిపూడి వారి నాట్యంలో ప్రక్షిప్తాలధికం అని చెప్పనొప్పుతుంది. ఏవం విధ ప్రక్షిప్తాలలో "తాండవ నృత్య కరీగజానన ..." ఒకటి. ఇది మరాఠీ భాషలోనిది. దీనిని కూచిపూడివారు గ్రహించి ప్రదర్శిస్తున్నారు.

గణపతి రంగస్థలం నుండి నిష్క్రమించిన తరువాత సూత్రధారుడు కూచిపూడి నట్టువోజులకు ఇలవేలుపైన జగన్మాత బాలత్రిపుర సుందరిని.

"అంబాపరాకు జగదాంబా పరాకు

మమ్మేలు మా శారదాంబా పరాకు...." అని మోహనరాగంలో మిశ్రచాపు తాళంలో ప్రార్థించి సురటలోగాని, మధ్య మావతిలోగాని మంగళం పాడతారు.

ఈ విధంగా గురుస్తుతి, స్వస్తివచనం, నాంది, పూర్వరంగ విధులు విఘ్నేశ్వర ప్రార్థన, గణపతి ప్రవేశ నర్తనం అంబప్రార్థన చేస్తారు. ఈ తంతు నంతటిని కూచిపూడివారి పరిభాషలో "మేళవింపు" అంటారు. ఈ మేళవింపు ముగిసిన పిమ్మట సూత్రధారుడు రంగమండప మధ్య ప్రదేశానికి వచ్చి "ఇష్టదేవతా ప్రార్థనానంతరంబు జగదభ్యుదయ పరంపరాభివృద్ధిగ మాచే ప్రదర్శింపంబూనిన... యక్షగానంబునకు కథాక్రమం బెట్టిదనిన".... అని ఏతత్కథా సంవిధానాన్ని వివరించి సామాజికులను ప్రయోగాభిముఖులను చేసి పాత్రను ప్రవేశపెడ్తారు.

## కూచిపూడి యక్షగాన సంప్రదాయ సంగీతం :

"సంగీత మపి సాహిత్యం సరస్వత్యాస్తనద్వయమ్

ఏకమాపాత మదురం అన్యదాలోచనామృతం"- అని

శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసంఫణిః" అని

"శ్రుతిర్మాతాలయః పితా" అని సంగీతానికి సంబంధించిన ఉద్ధృత వాక్యాలెన్నో సంగీత ప్రసక్తి రాగానే సామాన్యంగా ప్రతివారు ఉటంకించే విషయాలే. ఇది చక్కని చిక్కని గాత్ర సంపత్తి, సౌలభ్యం, మాధుర్యం శ్రావ్యత, వాచక స్పష్టత అర్థస్ఫూర్తి, ఉన్నతమైన కంఠస్వరం, శ్రుతిలయల జ్ఞానం. నాదోపాసనాభ్యాసాలు కలిగియున్నవారు గానం చేసినపుడు పైన నుటంకించిన ఉధృత వాక్యాలన్వర్థాలౌతాయి. సంగీతమున సాహిత్య అర్థములను తెలుసుకొని, భావము చెడకుండా అనుభవించి భావయుక్తముగ పాడిన రససిద్ధి జరుగుతుంది. ఇక ప్రకృతి విషయమైన కూచిపూడి యక్షగాన సంగీతం. అసలు సంగీతంలో ఎవరి బాణి వారిది ఒకరి కొకరికి పొంతన పోలిక ఉండదు.

ఇక పాత్రోచితంగా, సందర్భోచితంగా, సాహిత్యోచితంగా, రసోచితంగా కూచిపూడి యక్షగానాలలో సంగీత బాణీలు కట్టుటలో శ్రీ చింతా వేంకట రామయ్య సిద్ధహస్తులు. సదా ప్రశంసనీయులు. కూచిపూడి యక్షగానాలకు శ్రీ చింతా వేంకట రామయ్యగారే స్వర నిర్దేశకులు, నాట్య నిర్దేశకులు.

శ్రీ చింతా వేంకట రామయ్య సార్వజనీనము, సార్వ కాలికము అయిన అభోగి, అసావేరి, అఠాణా, ఆరభి, ఆహిరి ఆనందభైరవి, మధ్యమావతి, హిందోళ, కాంభోజి, కానడ, మోహన, నాట, సురట, శోకవరాళి, బిలహరి, పున్నాగవరాళి, పంతువరాళి, బేగడ, శంకరాభరణం, గౌళ, కేదారగౌళ, శహన, కల్యాణి, ఘంట, తోడి, పూర్వికల్యాణి, భూపాల యిత్యాది శతాధిక ప్రసిద్ధ - అపురూప రాగములను ప్రయోగించారు.

## భామా కలాపం – కూచిపూడి సంప్రదాయ సంగీతం :

కూచిపూడి వారి భామా కలాపంలో సత్యభామ ఆనందభైరవి, భైరవి, ముఖారి మూడు రాగాలలో రంగస్థలం ప్రవేశం చేస్తోంది. మరి సిద్ధేంద్రయోగి అసలు ఏ రాగాన్ని నిర్ణయించాడో తెలియరాదు.

ఇక "రావే మాధవి... " అను పద్యం ఆహిరిలో అందరూ అంటారు. కాని ఆ ఆహిరి కష్టసాధ్యం. ఆహిరిని స్వర (వర్ణ) సంకరం చేస్తే అన్నం పుట్టదని ఒక నమ్మకం.

"సిగ్గాయె నోయమ్మ ... " అనే దర్వు స్వచ్ఛమైన మధ్యమావతి రాగంలో నడుస్తుంది. ఇక కూచిపూడి వారి సంగీత నాట్య ప్రకర్షణ అనునట్లు "మదనా..." దర్వు ఉంటుంది. ఇది ఆనంద భైరవి రాగములో ఉండును. ఈ దర్వులో కూచిపూడి వారు భైరవి, నట భైరవి, ఇత్యాదుల నొక్క చరణానికి ఒక్కొక్క రాగం పాడుటయుకద్దు. అంతేకాదు. ఈ దర్వు విలంబకాలంలో క్రియకు 128, 64, 32, 16, 8, 4 అక్షరాల చొప్పున పాడుదురు. ఇది వారి నాట్య సంగీత, వాద్య తాళ లయలకు నికషోపలం. ఇక చరణానికో రాగం క్రియకు 128 అక్షరములు ఏమిటి గొడవ? అనుకొనేవారికి సమాధానం శూన్యం.

## ప్రహ్లాద యక్షగాన సంగీతం :

ప్రహ్లాదలో ...

"కనక కశ్యపుడను దనుజేంద్రుడు
ఘనత తోడ తనదు సభకు వచ్చెను" [1]

అను హిరణ్య కశ్యపుని ప్రవేశ దర్వునకు రాక్షసరాజు గాంభీర్యానికి తగినట్లుగా సావేరి రాగాన్ని ఎన్నుకొన్నారు.

ప్రహ్లాదుడు శ్రీహరి నామస్మరణం చేయుచు భక్తి తాత్పర్యాలు వెల్లివిరియగ తోడి రాగమున సభ ప్రవేశించు.

**దర్వు – రాగము – తోడి – ఆదితాళము**

నిగరిపా సనిదని దని సా
స్మరహృది మా... I ... నస
గగమపాపా, మమాపదపా, దI పమగరిIరిసా
... ... ... చ, ర... .. Iణీ... I...
పాపదా దనిససాI సానిదదమద మదా, నీ, సా
శ్రీహరీ నిరుపమా I సం ... ... I సా., ..., ...

ఈ విధంగా భక్తిరసన్యందినియైన తోడి రాగము ప్రహ్లాదుడు హరిభక్తితో గానం చేయుటకు గ్రహించుట సముచితం.

ఇక ఉషాపరిణయంలో బాణాసురుడు దిక్పాలకులను జయించుటకు వెడలు సందర్భంలో –

" వెడలె నసుర జలధి సోముడు
వేడ్కతో రథంబు నెక్కి ... ... " అను దర్వు 'పూర్వీకల్యాణి'లో పాడుచు త్ర్యస్ర గతిలో –

"వెడలె నసుర జలధి సోముడు
దిక్పతుల నొంచ ... ... " అనుచు యుద్ధానికి సన్నద్ధుడగు దర్వును వినిన కూచిపూడి యక్షగాన సంగీత సమయాలు అవగతమౌతాయి.

రామ నాటకమున లక్ష్మణుని రాముడు సీతను అడవిలో దించి రమ్మని ఆజ్ఞాపించగా ఆ పని కిచ్ఛగించని లక్ష్మణుని అయిష్టతను ముఖభావమును గ్రహించిన శ్రీరాముడు.

"ఏమోయి లక్ష్మణ! నీవు యిన్ని విధములు పలుక" అని 'అఠాణ రాగమున నున్నది. రాముని ధీరోదాత్తతకు గాంభీర్యమునకు అఠాణ రాగం చక్కగా అమరింది. అంత శోక విహ్వలుడైన లక్ష్మణుడు 'శోకవరాళి' రాగమున.

"అయ్యయ్యో నేను ఈ అన్యాయ మెటు సేతు రామ! రామ!" అని పాడుచు అభినయించి దర్వు జూచిన స్పందించని, ఆర్ద్రత చెందని ప్రేక్షకుడుండడు.

ఈ విధంగా కూచిపూడి యక్షగాన సంగీత రీతులు సుప్రసిద్ధ శాస్త్రీయ కర్నాటక రాగములలో పాత్రోచితంగా సందర్భోచితంగా, సమయోచితంగా, రసోచితంగా నిబంధింపబడ్డాయి.

## కూచిపూడి యక్షగానం – సంప్రదాయిక పాత్రలు :

భరతుని రూపక ప్రక్రియకు పాత్ర ఆధారం. కూచిపూడి యక్షగాన ప్రయోగానికి సూత్రధారుడు జీవగఱ్ఱ. ఇది సంప్రదాయక పాత్రలలో ప్రధానమైంది, ప్రథమమైంది. కూచిపూడి యక్షగానాలలో సూత్రధారుడు ప్రధాన ప్రయోక్త. ఈ సూత్రధారునకు యక్షగానంలోని ప్రతి పాత్రతో సంబంధ ముండును. ప్రతి పాత్రను సూత్రధారుడే ప్రవేశపెట్టును. పలుకరించును. సూత్రధారునకు వారు ప్రదర్శించు యక్షగానాలన్నీ కంఠస్థములై యుండును. ప్రదర్శన కాలంలో ఈ సూత్రధారునకు గ్రంథాపేక్ష ఉండదు. ఇక కూచిపూడి యక్షగానాలలో కర్నాటక రాగములే ప్రయుక్తములనుట పూర్వోక్తం. ఇందు రాగవైవిధ్యం మెండు. కూచిపూడి యక్షగాన సంగీతానికొక సంప్రదాయపు బాణి కత్తు ఉంది. సూత్రధారునకు యక్షగానాలలో ప్రయుక్తమైన రాగములు అనేక తాళాలలో పాడాలంటే రాగ జ్ఞానం తాళ జ్ఞానం పరిపూర్ణంగా ఉండాలి. అనేక రాగాలలో రాగప్రస్తారం అనేక తాళాలలో గతి భేదాలు, తాళ ప్రసారము చేయగల్గిన సామర్థ్యం ఉండాలి. అనగా సూత్రధారుడు నాదోపాసకుడై, త్ర్యస్ర, చతురస్ర, ఖండ, మిశ్ర, సంకీర్ణ జాతులలో సప్త తాళాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ కాలాలలో గతి భేదాలలో లయ విన్యాసం నడుపగల 'లయబ్రహ్మ'యై ఉండాలి. అంతేకాదు. సూత్రధారుడు ప్రత్యుత్పన్న మతియై ఉండాలి. ఎడనెడ చతురవచో విలాస వైఖరులతో ప్రేక్షకులపై హాస్యపు జల్లులు కురిపించుచు తానే విదూషకుడుగ ఉంటాడు. వేయేల అభినవ భరతాచార్యుడై రంగ మండపంలో రాణించే ప్రధాన పాత్ర సూత్రధారునిది.

సంప్రదాయిక పాత్రలలో సూత్రధారుని తరువాత కటికంవాడు (చోపుదారుడు) మాధవి, సుంకర కొండాయి యిత్యాదులు పేర్కొనదగినవి.

## కూచిపూడి భాగవతులు – సంప్రదాయాలు :

1. కూచిపూడి నాట్యమేళాలలో స్త్రీల భూమికాధరణం నిషేధింపబడింది.
2. పురుషులే స్త్రీ, పురుష పాత్రలు నిర్వహింతురు.
3. గురువు, సూత్రధారుడు, ప్రయోక్త, గాయకులు ప్రదర్శకులు అందరూ పురుషులే.
4. నృసింహస్వామి, రుక్మాంగద పాత్ర ధారులు ప్రదర్శనానంతరమే భుజింతురు. అంతవరకు ఉపవసిస్తారు.

5. ప్రతి మొగ పిల్లవానికి చౌలోప నయనాది సంస్కారాలు పూర్తి అయిన తరువాత ముక్కు, చెవులు కుట్టించి గజ్జె కట్టి భరతాన్ని నేర్పిస్తారు. తొలి ప్రదర్శన దేవాలయ ప్రాంగణంలోనే జరుగుతుంది.

6. జీవితంలో నొక పర్యాయమై భామగాని స్త్రీ భూమికగాని నిర్వహిస్తారు.

7. ప్రదర్శనార్థం గ్రామాంతరాలకు వెళ్లనప్పుడు స్వయం పాకం జేసుకుంటారు.

8. పాత్రల ఆభరణాదులకు, ప్రతి శీర్షములకు, జీలుగ, బెండు, బాడిదలనే ఉపకరిస్తారు. అవి వారే తయారు చేసుకుంటారు. వీరా ఆభరణాలను 'చెక్కసామా' నంటారు.

9. ఎవరి వేషాన్ని (ముఖాలంకరణను) వారే తీర్చిదిద్దుకొంటారు.

10. అందరికీ అన్నిపాత్రల పాఠం (టెక్స్ట్) వచ్చి ఉండుటచే ఏ పాత్రధారుడు రాకపోయినను ప్రదర్శనకు ఆటంకం ఉండదు.

11. అందరూ నిష్ఠాగరిష్టులు. కొద్దో గొప్పో ఆగమ, మంత్ర శాస్త్రాలతో పరిచయమున్న వారే. వైదీకులే.

ఈ విధంగా పరిశీలిస్తే వీరి సంప్రదాయాలనేకాలు. ఇటీవల కాలంలో వీరి సంప్రదాయాలలో కొంతమార్పు చేర్పు వచ్చింది. ఆ మార్పు కూర్పులు అభివృద్ధికి దోహదకారులుగ ఉండుటచే మనమూ సంప్రదాయ సడలింపులను నూతనత్వాన్ని ఆహ్వానింప వలసిందే. హర్షామోదాలు తెలుపవలసిందే. అయితే అసలు సంప్రదాయాన్ని మరువరాదు. అలా జరిగితే అది నేల విడిచిన సామౌతుంది.

# కూచిపూడి యక్షగాన ఛందో వైవిధ్యం

కూచిపూడి యక్షగానాలలో ఛందోవైవిధ్యం మెండు. సహజంగా రచయితలు సందర్భానుసారంగా రసస్ఫూర్తికై ఛందాన్ని ఎన్నుకుంటారు. దానికి తగినట్లుగా కూచిపూడి వారు పాడుతూ ఆడుతూ అభినయిస్తూ రససిద్ధిని పొందుతారు. ఆ విధమైన ఛందో వైవిధ్యానికి కూచిపూడి యక్షగానాల నుండి ఉదాహరణలిస్తాను.

**దరువు : ఖమాస్ రాగం – ఆదితాళం**

పల్లవి : రాజీ వాక్షుడు రాజగోపాలుడు
రాధాలోలుడు రయమున వెడలె ॥ రాజీ ॥

అనుపల్లవి : తీరైన కస్తూరి తిలకము దిద్దియు
త్రిమూర్త్యాత్మకమని తెలియబరచుచును ॥ రాజీ ॥
నీలమేఘ శ్యాముడు – నెడదయురమువాడు
నేమ్మోము చందురు నెరికుంతలము వాడు ॥ రాజీ ॥
ఊర్ధ్వపుండ్రాధారి వనమాలికాధారి
పీతాంబరధారి దనుజారి మురారి ॥ రాజీ ॥
కోటిమన్మధకారి[1] – గోవర్ధనగిరిధారి
గోపీ జనోద్ధారి – కుచేలపురి వారి (పి) ॥ రాజీ ॥

---

1. కూచిపూడి వారి భామాకలాపం : పుట 10 : పూరణకర్త (సిద్ధేంద్రయోగి) శ్రీ వేదాంతం పార్వతీశం.

# ద్విపద

" పదపడి ప్రథమ సంభవమున దితికి
విదిత పరాక్రమాన్విత ధీరులగుచు
హేమ కశిప దుష్ట హేమనేత్రులన
దాము జన్మించి భూదార నృసింహ
రూపుడే హరిచే విరూపులై చనిరి
పాపాంధకార ప్రభాకరుండనగ
నందగ్రజుని పుత్రుడల ప్రహలాదు
డందరు వినుతింప హరిని భజించి
తన తండ్రి చేత బాధలనంది నిరతు
డని చెల్లె సకల భూతాత్మేశ విదుడు
నయ్యు రెండవ జన్మమందు బౌలస్త్యు
లయ్యు రాఘవ నాముడౌహరిచేత
హతులైరి - పిదప మూడవ జన్మమునను
సాత్వతి గర్భాన జననంబు నంది
దడయక శిశుపాల దంత వక్త్రులన
బొడమి - కృష్ణ స్వరూపునిచేత నిహతు
లయి యీశు జేరిరీ యవనిలో ననిన
సంయమీంద్ర మదీయ సందియంబడగె
హరి భక్తుడైన ప్రహ్లాదుని తండ్రి
కరుణ లేకేటికి కడుహింస బెట్టె
నది దెల్పమనుడు ప్రహ్లాదుని కథను
ముదితుడై ఆదేవముని తెల్పినదియు
దెల్పెద వినుడు సుస్థిర చిత్తులగుచు
వేల్పులు మన్నింప వెలయు నీ కథను
తత్కథా విధానం బెట్టి దనిన ।[1]

1. కూచిపూడి ప్రహ్లాద నాటకము : పుట 4, సంకలనకర్త శ్రీ వేదాంతం పార్వతీశం (యక్షగానము) (సంకలనము) (వేదాల తిరునారాయణాచార్యులు, తిరువల్లి కేణి రామానుజాచార్యులు).

అర్ధచంద్రికలు – పంతువరాళిరాగం – ఆదితాళం

"యుగ తింత్రిణీపురి తగనే లెడు శ్రీ - ఖగ గమనుని పదయుగము స్మరింతున్[1] (1)

కలుములొసగెడు కమలాయమం - గళ దేవత పద కమలము లెంతున్ (2)

బృందారక జయవందితుడగున - ర్దేందు దరాంఘ్రుల నెదబూజింతున్ (3)

గిరిపుత్రిని భాసుర గాత్రినిపు - ష్కర నేత్రిని మదికరము భజింతున్ (4)

ఘనతరమగు మోముల నాల్గుట సృ - ష్టిని చేసిన ధాతను మదిదలతున్ (5)

వాణీ దేవ సంత్రాణి సైకత - శ్రోణి పద్మజుని రాణిదలంతున్ (6)

అతివేడుక బార్వతి గర్భమును - ద్దతి బుట్టిన గణపతి మది దలతున్ (7)

ఘనుడై రాముని కరుణ వడయు శ్రీ - హనుమంతునికే నంజ లొనర్తున్ (8)

**కందం :** "తమరాక యెచట నుండియు
అమరావళి కెపుడు సేమంబౌనే - ముల్లో
కములన్ సుఖజీవనులే
తమ ధర్మల వీడరు గదె ధరలో విప్రుల్[2]

**కందార్థం :** "ఎరుపగయున్నీ దుస్తుల
రారమ్మని బిలువ పద్మరాగమునగలన్
కోరిన వన్నియు నిచ్చెద
మారాములు జేయవిపుడు మాధవుతెమ్మా
మరియాదగాదని మాధవి యనుమా
అర్కుని కూరిమినాది వారపు సొమ్ము
హరణంబు లిచ్చెద నలవానిగొనిరమ్మ మాధవుతెమ్మా
మరియాదగాదని మాధవి యనుమా[3]

**సీసం :**

"మును ధర్మజుడు చేయు ఘన రాజసూయాధ్వ
రములోన శిశుపాలుడమిత గర్వ

---

1. అనిరుద్ధనాటకము పు:2 : దుగ్గరాజు చిదంబర కవి.
2. కూచిపూడి వారి భామాకలాపం పుట 13, పూరణకర్త శ్రీ వేదాంతం పార్వతీశం.
3. కూచిపూడి వారి భామా కలాపం (సిద్ధేంద్రయోగి) : పుట 33 పూరణకర్త శ్రీ వేదాంతం పార్వతీశం.

మునవచ్యుతుని దూరి - మొనసి చక్రనిపాత
రూపుడై తేజ స్వరూపమునను
హరి చేరగని విస్మయమునొంది సభనున్న
నారదునిగని ధర్మవర నరేంద్రు
డిడియేమి కారణం బెరిగింపుడన దెల్పె
సనకస నందనులును వికుంఠ
మునకు రాజ ద్వారమును గాచువారలు
చన నివ్వకున్న నమ్మునులు వారి
గీ॥ నసుర కులజులు గండని యలిగి శాప
మిచ్చుటయు హెచ్చు నూలి యాబుచ్చిమునుల
లేడ జన్మత్రయంబున వీరవీధి
హరిని జేరెదరన వారలవని జేరి ।

ఉత్సాహవృత్తం : గట్టివాడ వీవునన్ను - జెట్ట బట్టియిట్టుబల్
రట్టు బెట్టనేలనయ్యా - గుట్టుగా నన్నేలమేల్
పట్టుబట్టి నాడ దాని - నట్టె మానజూతునే
దిట్టనయ్య - శేషశైల - పట్టభద్రరాగదే (2)

పంచచామరము

"పరాత్పరా పరాకు బూన పాడిగాదు గావరా
ధరామరార్యలోక సన్నుత ప్రచార భాసురా
కురంగదేర నీమనంబు గాపి వొందజాలరా
పరుండనే భుజంగ శైల - వాస వెంకటేశ్వరా (3)

తేవారం

"ఎవరు నావెతలు గందురెవరిని వేడుకొందు ( శ్రీహరి)
నేవరిని దూరుకొందు - నెవరుదిక్కవని యందు

1. కూచిపూడి ప్రహ్లాద నాటకము : పుట 3 సంకలన కర్త శ్రీ వేదాంతం పార్వతీశం (వేదాల తిరునారాయణాచార్యులు తిరువల్లి కేణి రామానుజాచార్యులు).
2. వేదాల తిరునారాయణాచార్యులు, పుట 124 తిరువల్లి కేణి రామానుజాచార్యులు).
3. వేదాల తిరునారాయణాచార్యులు, పుట 124 తిరువల్లి కేణి రామానుజాచార్యులు).

దవిలి సద్గతియు బతియు - దాతయులీవెకావె
ప్రవిమల శేషశైల వాసవా నా మొరలు వినవే (1)

మత్తకోకిల

"ముచ్చు వేషము మోసపుచ్చదలంచితే
గచ్చు లేటికి చూచెదేమరి కాని నన్నెరుంగవే
విచ్చు మొగ్గగు రీతి నీబల విక్రమంబణగించెదన్
మెచ్చుగా పాలదిండి జాతికి మేలుగల్గ నృకేసరీ (2)

కైవారము

1. అనర్ఘ్యమణి రమణీయ కిరీట కుండలాంగ దగ్రైవేయాది
వివిధ భూషణ భూషిత లసచ్ఛరీర తిరస్కృత తటి
ల్లతా సహిత ఘనాఘన వితానా పరాక్
బహుపరాక్.

2. దరాధర పక్షి విక్షేపణాదిక ప్రవీణ ప్రకాశ
శత ధారాధికరణ త్రిశూల గదాఖడ్గాయు
ధాలంకరణ కరకిసలయా పరాక్ - బహుపరాక్

3. దానవానీక చకోర తృష్ణాపహరణ కారణముఖ
సుధాకరా పరాక్ - బహుపరాక్

4. బుజార్గళ - నిరర్గళ ప్రతాప నిరీక్షణ శక్త్యోప
యుక్త - కాందిశీక బృందారక సందోహపదో
క్షిప్త పరాగ పంక్తి కృత మరుస్పాదరా
పరాక్ - బహుపరాక్.

5. కశ్యపజఠర వారాశిరాకా నిశాకరాపరాక -
బహుపరాక్

6. హిరణ్య కశ్యపాభిదేయా పరాక్ - బహుపరాక్ (3)

---

1. కూచిపూడి వారి ప్రహ్లాద నాటకము : పుట 125, సంకలనకర్త : శ్రీ వేదాంతం పార్వతీశం.
2. కూచిపూడి వారి ప్రహ్లాద నాటకము : పుట 131, సంకలనకర్త : శ్రీ వేదాంతం పార్వతీశం.
3. కూచిపూడి వారి ప్రహ్లాద నాటకము : పుట 7, సంకలనకర్త : శ్రీ వేదాంతం పార్వతీశం.

ఉ।   "దండము అత్తలార హితధర్మ పతివ్రతలార సూనృతో
ద్గండ వచోరు భవ్య సదుదార మహాగుణ శాంతులార భూ
మండల విస్ఫురన్ని బిడ మాన్యత రోత్కటీకర్తు లార నా
దండములుంగొనుండు శుభదాయకలార విశేష ప్రీతితోన్(1)

ఈ విధంగా చంపకమాల, మత్తేభం, శార్దూల వృత్తాల్ని వుదహరించవచ్చు. గ్రంథ విస్తరణ భీతిచే ఈయకుందును.

ఏలలు ః   "హోడపాట - మధ్యమావతి రాగం - అటతాళం

జయ జయరామయేలేలో
జయగుణ సీత యేలేలో
జలచర రూపాయేలేలో
జలనిధి బంధన యేలేలో
కూర్మశరీర యేలేలో
కువలయరూప యేలేలో
వరహావతారా యేలేలో
వాసర సన్నుత యేలేలో
నరహరి రూపాయేలేలో
నారద వందిత యేలేలో
వామనరూపా యేలేలో
వారిజనాభా యేలేలో
భార్గవ రామాయేలేలో
పరమ పావన యేలేలో
రామావతారా యేలేలో
రాక్షస సంహారా యేలేలో
బౌద్ధావతార యేలేలో
పశుపతి మిత్ర యేలేలో
కృష్ణాతారా యేలేలో

1. రామానాటకం, పుట ః 17, తిరునగరు అనంతదాసాఖ్యుడు.
2. రామనాటకం, పుట ః 21, తిరుగరు ఆనంతదాసాఖ్యుడు.

క్రూరవిదారా యేవేలో
కల్క్యావతారా యేలేలో
కమాలలోచనా యేలేలో
నిగమాదివాసాయేలేలో
నీరజశ్యామాయేలేలో

లాలిపాట : నవరోజురాగం – ఆట తాళం

"లాలి మన్మధ మొలక రవివంశ తిలక
లాలి ముద్దుల చాలుక లాలి రవిత కలాలి ‖ లాలి ‖
అన్న ముద్దులపట్టి యవనిజకుబుట్టి
సన్నుతిని వొంది తివి పభలజగతట్టి ‖ లాలి ‖
బన్నుగా మాయట్టి పణతులను బట్టి
చెన్నుగాను చెదరు చేలగినీ తొట్టి ‖ లాలి ‖
పాలుద్రావును నిండ బంగారకొండ
పలుమారు నేడ్వకుమ పసి నిమ్మపండ ‖ లాలి ‖
గాలుమేమెల్ల సంతసిల్లుచు నుండ
మాలిమిగ మాట్లాడుమా బుచ్చికొండ ‖ లాలి ‖
అసమానధీర సూర్యాన్వయ ఘనుండ
రసికుడవని కీర్తి రంజిల్లుచుండ ‖ లాలి ‖
కుసుమస్త్రతేజ సద్గుణ గణాఖండ
శశితోడ బుట్టిన సఖియపుత్రుండ ‖ లాలి ‖
నరలోక నుతశౌర్య నవ్యసంవాద
మరలనేడ్వకు మన్న మామీదవాద"[1] ‖ లాలి ‖

జోలపాట : "జోజోయన్న జోయన్న
మన్మధాకారజోయన్న
రవికోటి తేజజోయన్న
రఘురామపుత్ర జోయన్న
అవని జతనయ జోజోయన్న

1. రామానాటకం, పుట : 45, తిరునగరు అనంతదాసాఖ్యుడు.

అప్పజికొండ జోజోయన్న
మన్మథ మొలక జోజోయన్న
మహిత ప్రతాప జోజయన్న
వనదిగంభీరజోజోయన్న
వారిజనేత్ర జోజోయన్న
ఒప్పులి కుప్ప జోజోయన్న"[1]

1. రామనాటకం, పుట : 44, తిరుగరు అనంతదాసాఖ్యుడు.

# కూచిపూడి యక్షగానం – చతుర్విధాభినయాలు

"ఆంగికో వాచికశ్చైవ
హ్యాహార్యః సాత్వికాస్తథా
చత్వారోఽభినయాహ్యేతే
విజ్ఞేయా నాట్య సంశ్రయాః" [1]

ఆంగిక వాచిక ఆహార్య సాత్వికాభినయ సమ్మేళనం కూచిపూడి యక్షగానం. కూచిపూడి యక్షగానాలలో ఆంగికాభినయాన్ని గూర్చి ముందు ముచ్చటిస్తా.

**ఆగికాభినయం :** కూచిపూడియక్షగానాలలో ఆంగికాభినయం పాలు తక్కువ. కారణం వీరు కఱ్ఱ, కత్తి, గద, బాణం, వేణువు, వీణ యిత్యాదులు ధరిస్తారు. కనుక వీటికి ఆయా హస్తాల ప్రయోగం అనుచితం. కూచిపూడి యక్షగాన పాత్రధారుల ఆంగికాభినయ యౌగికార్ధంగా ఉంటుంది. కాని రూఢ్యర్ధంగా ఉండదు. వ్యస్థనృత్యాంశాలలో రూఢ్యర్ధంగా ఉంటుంది. అక్కడ సర్వసాధారణంగా ప్రతిపద అర్థాన్ని హస్తముద్రలతో చెప్పటానికి ప్రయత్నం జరుగుతుంది. యక్షగానాలలో అలా ఉండదు. కూచిపూడి యక్షగానంలో ఆంగికాభినయం గురించి మరో ఉదాహరణ చెప్పాలంటే అది స్వేచ్ఛానువాదం లాంటిది. యక్షగానాలలో అసంయుత హస్తాల వినియోగం ఎక్కువ. సంయుత, నృత్త హస్తాల వినియోగం తక్కువ. ఇక లయవిన్యాసానికి భరతుడు నుడివిన ఉద్ఘట్టిత, సమ, అంచిత, కుంచిత, అగ్రతల, సంచరపాద భేదాలతోపాటు సూచిపాదభేదంకూడా దర్శనమిస్తుంది.

**వాచికాభినయం :** కూచిపూడి యక్షగానం వాచికాభినయ ప్రధానమైంది. ప్రతిపాత్రధారి పాడాలి. పాడుతారు. అయితే ఆడుతూ పాడుట కష్టసాధ్యమైన విషయం గనుక వీరికి ఈ వాచికాభినయ విషయంలో దరువులు, పద్యాలు వగైరాలు పాడునపుడు సూత్రధారుని సహకారం ఎంతైనా అవసరంగా వుంటుంది. ప్రతిపాత్రధారి తాను దరువుదిగాని పద్యందిగాని మొదటి పల్లవి, లేకపాదం తానే

---

1. నాట్యశాస్త్రం (అనువాదం) పుట 194, శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు.

పాడుతూ అభినయిస్తాడు. అటుపిమ్మట సూత్రధారి దానిని మదింపుగ ఎన్నిసార్లు అవసరమనుకుంటే అన్నిసార్లు పునరావృత్తం చేస్తూ వైవిధ్యమైన సంగీత సంగతులతో పాడుతూ ఉంటారు. కూచిపూడి యక్షగాన ప్రయోగం రస సిద్ధిని పొందుటలో ఈ వాచికాభినయం ప్రముఖమైంది.

**ఆహార్యాభినయం:** కూచిపూడి యక్షగాన పాత్రల ఆహార్యం విశిష్టమైంది. వీరు ఆభరణాలను 'చెక్క సామాగ్రి' అంటారు. అంటే వీరు ఆభరణాలకు జీలుగ, బాడిద, బెండు, పునుగు మొదలగు తేలిక చెక్కను తీసికొని పాత్రోచిత ఆహార్యాన్ని తామే తయారుచేసుకుంటారు. ఆధునిక కాలంలో ఈ చెక్క ఆభరణాలు మోపై రాళ్ల నగలు, మెటలు నగలు ధరిస్తున్నారు.

ఇక కొన్ని పాత్రలకు కరాళాలు (ప్రతి శీర్షం) ధరిస్తారు. వాటిలో నృసింహస్వామి, బ్రహ్మ తదితర దేవతల రాక్షసుల పాత్రలకు వీలునుబట్టి ఈ ప్రతిముఖ ధారణ జరుగుతుంది.

ఇక ఈ ఆహార్యాభినయం వలననే గదా ఇతడు హిరణ్య కశ్యపుడు, ఇతడు ప్రహ్లాదుడు, ఇతడు నారదుడు అని గుర్తించేది. దీనికి ముఖరాగం (మేకప్) కూడా ఎంతో ఉపకరిస్తుంది. కూచిపూడి వారీ నాటికి ఎవరి ముఖానికి రంగు వారే పాత్రకు ఉచితంగా వేసుకుంటారు.

**సాత్త్వికాభినయం:** ఈ సాత్త్వికాభినయం ఆయన పాత్రధారులకుగల 'వాసన' పై ఆధారపడి ఉంటుంది. సాత్త్వికాభినయాన్ని ఇలా ఉండాలి అని వర్ణించి బోధించుట కష్టసాధ్యం ఈ సాత్త్వికాభినయంలో కూచిపూడి వారందరు దిట్టలే. సాత్త్వికాభినయంతో సామాజికులను ఆకట్టుకోవటంలో కూచిపూడి వారిది అందెవేసిన చేయి. కారణం కూచిపూడి వారందరూ పండితులే, విద్యాధికులే, కొద్దో గొప్పో శాస్త్రాలు కావ్యాలు భారత భాగవతరామాయణాది ఇతిహాసాలు చదివిన విద్యాధికులు కావటం. పాట అర్థం తెలిస్తే అప్పుడు నవ్వాలో, ఏడ్వాలో శృంగారాన్ని అభినయించాలో, కరుణను అభినయించాలో రౌద్రాన్ని అభినయించాలో తెలుస్తుంది.

కూచిపూడి యక్షగానం వాచికాభినయం సాత్వికాభినయం ప్రధానంగా గలది కావునే రససిద్ధిని పొందుతుంది.

ఈ విధంగా కూచిపూడి యక్షగానం చతుర్విధాభినయాలతో విరాజిల్లుతూంది.

పైన పేర్కొనిన సాత్త్వికాభినయనంలో సిద్ధేంద్రయోగి, చింతా వెంకట్రామయ్య, చింతా ఆదినారాయణ హరీ చలపతి, హరీ మాధవయ్య, చింతా ఆదినారాయణ, రామమూర్తి కృష్ణమూర్తి, వేదాంతం చలపతిగారు, జనార్దనయ్య, రామకృష్ణయ్య, రామయ్య, రాఘవయ్య, వెంపటి వెంకటనారాయణశాస్త్రి, వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి, వెంపటి పరదేశి, మహంకాళి శ్రీరాములు, సత్యనారాయణ, చింతా రాధాకృష్ణమూర్తి, పసుమర్తి కృష్ణమూర్తి, వెంపటి పెద సత్యం, వెంపటి చినసత్యం, వేదాంతం సత్యనారాయణశర్మ, కుమారి శోభానాయుడు, అలేఖ్య, యామినీ కృష్ణమూర్తి పేర్కొనదగిన వారు.

## కూచిపూడి వ్యస్థ నృత్యాంశములు (లేక) ఏకపాత్ర కేళికలు

కూచిపూడి భాగవతుల నృత్య ప్రదర్శనలలో హృద్యమైన శబ్దాలు, అద్వితీయమైన పదాభినయం, సహృదయ ఆనంద ఉత్తుంగ తరంగాలకు వంతలౌ తరంగాభినయం, కైశికీ వృత్తి ప్రధానమైన శృంగార రసపేశల జావళీలు, అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, సదాశివ బ్రహ్మేంద్రస్వామి, ఊత్తుక్కాడు వెంకటసుబ్బయ్య ప్రభృతి వాగ్గేయకారుల కీర్తనలు, జతిస్వరాలు, జతికట్టులు స్వరపల్లవులు కౌత్తాలు, తిల్లానాలలో నృత్తాన్ని చూస్తాం. అంతేకాదు కూచిపూడి భాగవతులు కలాపాల్ని కలియద్రిప్పుచు.

"కీర్తింతురెద్దాని కీర్తి గంధర్వులు;

గాంధర్వమున యక్షగాన సరణిన్"

అనునట్లు యక్షగాన వైదుష్యాన్ని చాటుతూ, దినకర కిరణ సంశోభితమైన, విజ్ఞాన ప్రదమైన, ఆహ్లాదకరమైన పగటివేషాల (బహురూపకకళ)ను పటిష్టంగా ప్రచారం చేస్తున్నారు. కూచిపూడి భాగవతుల కరకమలాలలో ఏ ప్రక్రియయైన భరతచోదిమై, చతుర్విదాభినయ సంశోభితమై విభావానుభావ వ్యభిచారీ సంయోగప్రసనిష్పత్తులై రసలీలలై సద్యోగహృద్యమై సహృదయనైవేద్యమై అటు కోటలోని వారికి ఇటు పేటలోని వారికి ఆనంద ప్రదాయకమవుతుంది. ఇక ప్రథమతః శబ్దాభినయం గూర్చి ముచ్చటిస్తాను.

## శబ్దాభినయం

**శబ్దం**

మాత్రాఛందస్సుతో, అంత్య ప్రాసలతో, చతురస్రగమనంతో, గమక ప్రధానమైన నృత్యాభినయాలకు లక్ష్యమై ఆద్యంతాలలో జతులు, కొనుగోలు కలిగి యెడనెడగతుల మార్పిడిని కలిగి, పల్లవి, అనుపల్లవి, చరణముల విభజన విరహితాలై భావ ప్రస్ఫుటానికై ఒకే పాదం పునరావృత్తం అయ్యేది శబ్దం. గతి ప్రస్తారం, లయస్ఫూర్తి విదితమగుటకు నర్తకుల కుపకరంచే అంశం. ఈ లక్షణాలుగల సుమారు ఇరవైఐదు శబ్దాల్ని కూచిపూడివారు ప్రదర్శిస్తారు.

ఈ శబ్దాల్ని పరిశీలిస్తే రెండు విధాల విభజించవచ్చు. అందు ఒకటి దేవతా సంబంధాలు, రెండు రాజసంబంధాలు. ఈ శబ్దాలలో ఏదేని దైవాన్నిగాన్ని రాజునిగాని నుతించికడకు నన్నేలు కొమ్మనియో, పరాక్, అనియో సలాం అనియో ముగిస్తారు. సలాం అని ముగించే వాటిని సలాంజతులనుట కద్దు.

### రాజ సంబంధమైన శబ్దాలు

కూచిపూడి భాగవతులు రాజస్థానాలకు వెళ్లినపుడు ఆ రాజులను నీవు ఇంద్రుడవు, చంద్రుడవు, మన్మథుడవు, శిబివి, కర్ణుడవు అని వారిని స్తుతించి తమ కళాకౌశలాన్ని ప్రదర్శించి వారి ఆదరానికి పాత్రమయ్యేవారు.

దైవ సంబంధ దశావతార శబ్దం, చూడండి.

### రాగం – మోహన – తాళం – మిశ్రచాపు

**జతి :** తగ్గదీంత తాహత దీనుత
తద్దీనుత తాను ధణాంధిమి
తఝుంతరిత తఝుంఝుం తరిత
తఝుంతరిత ఝుంతకు రేకిణ
తడిక డిడికు డిడిడికు డింకుకు
తక్కిణనగ తకుందరి కిణనగ
తకుంద ధికుంద ధికుందరి తకుందత

**1. మత్స్యావతారం :** మత్సరమున మరి అంబుధిలో
జొచ్చియున్న సోమకు ద్రుంచియు

విచ్చల విడి వేదములజునకు
ఇచ్చితి వౌ మత్స్యవ తారా!

జతి : తఝుణుతా తగ్ధధి తకుందరి

2. కూర్మావతారం : పలువురు మిము ప్రస్తుత జేయగ
చెలగి సురలు జలధి మధింపగ
కలిమి బలిమి నేలమితౌనొసగిన
కుల గిరిధర కూర్మావతారా!

జతి : కుకుంధరి కిట ధరికిట కిటతక

3. వరాహావ తారం : స్థిరముగ ధర నురవడి చేకొని
యురగ పథం బిరువగ జొచ్చిన
హిరణ్యాక్షు బరి మార్చితివౌ
వరసుగుణా వరాహరూపా!

జతి : దందంధణ ధానుత డింకుకు

నృసింహావతారం : జంభారి సుర ప్రముఖ
కదంబంబులు రక్షింపంగా
స్తంభంబున వెలసి యుదానవ
డింభకు గాచితివౌ నరసింహా!

జతి : తద్ధణాంత తాహత ఝుంతరి

వామనావతారం : మానితముగ ముల్లోకమ్ములు
తానొప్పగ కాపాడంగా
మానుగమూడడుగులు బలిచే
దానముగొను వామన రూపా!

జతి : తరితతరిత ధృగుడు తక్కిణనగ

భార్గవ రామావతారం : తరిమి తరిమి ధరణీ పతులను
పరశువుచే దును మాడితివౌ
వరవీర పరాక్రమమున ధర
బరగితివౌ భార్గవ రామా!
జగజగణకు జగణకు రేకిణ

జతి : దశరథ తనయుడవై సురలకు

రామావతారం : వశముగాని దశముఖ ద్రుంచియు
విశదముగ నయోధ్యకు సీతాతో
వేం చేసితివౌ రఘురామా!

జతి : తాకు తడికు తడింకు ఢేకుకు

బలరామావతారం : యాదవ వంశాబ్ధి సుధాకరు
నాది దేవుడనుజుడుగా
మోదమొసగి ఘలులను ద్రుంచియు
మేదిని భర ముడిపిన బలరామా!

జతి : తకుంతరిత రుంతకు రేకిణ

బుద్ధావతారం : అంగనలకు సిగ్గడ లింపగ
అంగజసమ రూపముతో
రంగుగ పుర కాంతల వ్రతములు
భంగ పరచు బౌద్ధావ తారా!

జతి : కిటతకడెగ కిర్రట కిటతకడెగ

కల్క్యావతారం : కాటకపు కలిబాధలు మాన్పగ
నీటుగ కరవాలముతో
ఘోటకమున నెక్కి దురాత్ముల
గీటణచిన కల్క్యావ తారా!

జతి : జగజగణకు జగణకు రేకిణ
సురల్ మేల్ మేలని బొగడగ
నిరతము మీదాసుల బ్రోవలె
పరగ వ్యాఘ్ర పురమున వెలసిన
వరద రాజదేవా! ఆశ్రిత సురభూజా! పరాక్!

జతి : తకధికుతక తక దదిగిణతోం
దృగుడు తతకిట ఝుంత
తరిద్దణత దణాంధిమి తధణాంధిమి
దృగుడు తత్తకిటతక తత్త కిటతక
దృగుడు తత్తకిటతక తత్త కిటతక [3]

పెదపులివర్రు వాస్తవ్యులు శ్రీ సిద్దాబత్తుల రంగదాసు దశావతార శబ్దాన్ని వరదరాజస్వామికి అంకితంగా రచించి కూచిపూడి భాగవతులకిచ్చారు. లక్ష్య లక్షణవేత్తలు, భరత నిధులైన వీరు దీనికి సంగీతాన్ని నాట్యాన్ని సమకూర్చి కనుల పండుగగా నభినయిస్తారు. ఈ అంశాన్ని స్త్రీ భూమిక నిర్వహించే ప్రతి నట్టవోజును యక్షగానంలో సమస్తంగా ప్రదర్శించటం కద్దు. ఇందులో ఆరంభంలోనేకాక ప్రతి అవతార ఆరంభంలోను ఒక జతి నేర్పరిచారు. ప్రతి అవతారంలో శ్రీ మహావిష్ణువు ముద్ర త్రిపతాకాల్లో కుడి ఎడమ రెండు చేతులతో చూపుతారు. సామాన్యంగా దశావతార శబ్దాన్ని మోహనరాగంలో పాడుతారు. ఒక్కొక్క అవతారాన్ని ఒక్కొక్క రాగంలో పాడుటయు కద్దు.

సమర్థుడైన నర్తకుడు ఈ దశావతార శబ్దాన్ని అభినయిస్తే సామాజికులు మైమరచి మరో లోకంలో విహరిస్తారు. దశావతారాలు పూర్తైన తరువాత సూత్రధారుడు సోపజ్ఞతో కొనగోలు మృదంగ శబ్దాల ప్రస్తారం చేయుచుండగా నర్తకులు తమ ఉపజ్ఞతో నృత్తం చేస్తారు.

## ఇక రెండవ తరగతి శబ్దాలు

'నా విష్ణుః పృథివీ పతిః' అన్న ఆర్యోక్తికి దీటుగా రాజులను కూచిపూడివారు భావించి చేయు శబ్దాలలో ఉదాహరణకొకటి చూద్దాం! ఇందు వీరి సోపజ్ఞాలేకాక కాశీనాథ శాస్త్రి తదితర కవుల రచనలను ప్రదర్శించుట పరిపాటి.

ధణ ధణత సరసుడౌ రారా!
నాదకు కవి కృతిగైకోరా!
ఈ భువినీ సరి ఉన్నారా!
రూపమున మన్మథుడవేరా!
శిబికర్ణుల మించు ఉదారా!
సరసద్భుత కవితా సారా!
సంగీతము నీ సొమ్మేరా!
భరత శాస్త్ర నిధి నీవేరా!
గుణనిధి నీవని విన్నారా!
రణ నిపుణ విజయ బలశూరా!
శ్రీ వెలసిన తుళజ హుజీరా!

ప్రతాప సింహేంద్ర కుమారా!
భళి భళరా! సెహబాసురా!
సల్లా మురా! నీదానర
దయ చూడర
నన్నేలు కోర
భోసలాధీశ్వరా!
తళంగుతక ధిమి తక తదిగిణతోం
తాంధణాంధణ ధీమీందిమి
కిణాంకిణ తత్తతది తత్తతది
తొక్కిటతక ధీక్కిట తక
తాధా కిటతక దీధీకిట తక
ధోగుడుతో ధోకుడుతో ధిమి
తదిగిణతోం
ధోకుడుతో ధోకుడుతోధిను
తదిగిణతోం
ధోకుడుతో ధోకుడాతోధిమి
తదిగిణతోం

"ప్రతాప సింహుని ఆస్థానంలోని వీరభద్రయ్య ప్రతాప సింహునిపై యీ సలాం జతిగానం చేసినాడు. మాలతీ నర్తించింది" దీనినే కూచిపూడి వారును సర్వాంగ సుందరంగా నర్తిస్తూ ఉంటారు.

## పదాభినయం :

మొవ్వ క్షేత్రయ్య పదాలతో కూచిపూడి నాట్యానికి పుష్టి తుష్టి వచ్చింది. పదాభినయంలో కూచిపూడి వారిది అందెవేసిన చేయి.

పదం : సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం పదం. అదొక త్రివేణీ సంగమం. పదం సాత్త్విక సంచారీ భావాభినయ ప్రధానమైంది. పదం అలతిపదాల అనల్పార్థ రచన కలది. పదంలో పల్లవి అనుపల్లవి, చరణ విభజన ఉంటుంది. పదంలో శృంగారం, భక్తి ప్రధాన రసాలుగా ఉంటాయి. పదానికి కాల ప్రమాణం విలంబకాలం.

శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు ఈ క్షేత్రయ్య పదాలకు చక్కని అభినయ రూపమిచ్చారు.

"క్షేత్రయ్య పదాలను అభినయించే పద్ధతి కూచిపూడిలోని బ్రహ్మశ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రిగారు ఒక పదానికి ఈ క్రింది అభినయ వివరణ వ్రాసి, దయతో పంపారు.

### మోహన – ఆది

1. శ్రమ హేళన వితర్కం ఔత్సుక్యం రీతులు ఒక్కసారికే యీలాగైతే –
   నోహో ఇదేమి రతిరా?

2. ఔత్సుక్యం 3
   మక్కువ దీర్చరా మా ముద్దుగోపాల

4. గ్లాని, దైన్యం, చపలత వితర్కం, దైన్యం
   సొక్కియున్న సిగపది యేమిర ॥ ఒక్క ॥

దైన్యం శ్రమ వితర్కం సొగసు శ్రమ వితర్కం
నెమ్మోగమున నీబడలిక లేమిర నీటుకాడ రొమ్ముదరే దేమిర?
ధృతి వితర్కం
కమ్మని వాతెర కందిన దేమిర
దైన్యం శ్రమ వితర్కం
కాళ్ళును చేతులు తడబడు టేమిర ॥ ఒక్క ॥
సూక్తి వితర్కం శ్రమ వితర్కం
కన్నుల నిదుర గమ్మదేమిర గళమున చెమటలు గారె దేమిర
గద్గద శ్రమ వితర్కం
తిన్నని పలుకులు బలుకవదేమిర?
జడత వితర్కం
తెలిసి తెలియకున్న? వదేమిర?
ఔత్సుక్యం హర్షం మోహము
ఇనపురి ముద్దుల మువ్వగోపాల! యేపున నను గలసీ నీవేళ
ఔత్సుక్యం
మనమున నిన్నే నమ్మితి జాల

విషాదము, గ్లాని, వితర్కం
మారు బల్కకున్నా వదియేల?
నాయిక సామాన్య అతృప్తి సురతాసక్తిగల ప్రౌఢ
హాస్యరసము

శ్రమ, ఔత్సుక్యము, చాపల్యము, గ్లాని, సుక్తి, జడత, దైన్యము, విషాదము, వితర్కము - ఈ తొమ్మిది భావాలు పదమంతటా అభినయించాలి. హర్షం, ధృతి, హేళన, రతులు, మోహము, అనునవిగాక, విభావ, అనుభావ సాత్త్విక భావాలు సందర్భంగా ప్రదర్శించవలెనని భరతాచార్య మతం, ఇంకను సమయోచితం.

వినవద్దురా అనేచోట ......

సామము - ఆలింగన చుంబనాదులు యిచ్చుట
దానము - అత్తరు, పన్నీరు, ఫలహారము, చందన తాంబూలాదు లిచ్చుట
భేదము - దండన, దూషణము, నిందాస్తుతులు చేయాలి
నన్నేలరా అనే చోట ........

ఆత్మస్తుతి - పరనిందలు సలుపవలె.

1. నేను నీకు సరిపడిన వయసుదానను
2. కామతంత్రములు తెలిసిన దానను
3. సన్నుతాంగిని
4. ఆత్మస్తుతి, పరనిందలు లేని దానిని
5. అష్టభోగములు, అష్టఐశ్వర్యములు కలదానిని
6. నీవే ప్రాణముగా తలచు దానిని
7. న్యాయమార్గములో వుండు దానిని
8. చర్యలు తెలిసి కూడా సహించు దానిని
9. తనువు, మనువు నీకర్పించుదానిని
10. నన్నేలుకొని నీ సిగ్గు కాపాడుకో
11. ప్రమాణం చేయి
12. ఇవే నీకు నా అంత్య ప్రణతులు

గద్దించి మోము ఎర్రజేసేవు అనేచోట ............

1. కోపగించుట
2. పెదిమ విరుపు
3. పెదిమలు పంటితో నొక్కుట
4. పండ్లు కొరుకుట
5. ముక్కు దిమ్మలు ఉబ్బించుట
6. ముక్కుపై వేలు వేసుకొనుట
7. కనుబొమలు ముడివేయుట
8. కళ్ళు పెద్దవి చేయుట

## సంభోగ శృంగారము

### 1. 'ఒక్కసారికే' అనే చోట

1. గజ
2. ధేనువు
3. కుక్కుటము
4. వృశ్చికము
5. హింస
6. నాగసారము
7. గండభేరుండము
8. చక్రవాకము
9. ధనువు
10. పద్మాసనం

### 2. మువ్వగోపాల దగ్గర

1. గోవర్ధనధారి
2. వనమాలాధారి
3. కాళింగమర్దన
4. కంసమర్దన
5. వటపత్రశాయి
6. శేషశాయి
7. లక్ష్మీ వల్లభుడు
8. వేణునాదము
9. కుచేల రక్షణ
10. గజ రక్షణ

### 3. 'ముక్కువ' దగ్గర

1. ఉపచారము
2. పాలు
3. ఫలహారము
4. గంధము
5. తాంబూలము
6. అత్తరు
7. పన్నీరు

### 4. సొగసు అనేచోట

1. ఆలింగనములు
2. చుంబనములు
3. కళలు
4. కచాకర్షణ
5. కుచాకర్షణ
6. పంచముళ్లు

8. పుష్పము

9. శయ్య

10. అలంకారము

"వీటిని సమయోచితముగా కన్పరచవలెను"[1]

శ్రీ సి.ఆర్. ఆచార్యులుగారు పదాభినయ మకుటము - కూచిపూడి నాట్యము' అను శీర్షిక కింద పదాభినయమును సోదాహరణముగా ఇలా తెలుపుతున్నారు.

**"పదము - సురటిరాగము - ఆదితాళము"**

చేష్టలు : ఈర్ష్య, అసూయలు, నిట్టూర్పులు, యాచిగించుట.
అవమానించుట, బెదరించుట, నిందించుట, నిరాశ, దుఃఖమునొందుట, ఆవేదన
శ్రమము, హేళనగా నవ్వుట, తగవులాడుట.

పదం : "దాని బోధ వినవద్దురా!
నన్ను బాయ న్యాయమా!
అది నీకు ప్రియమా నన్నేలరా
బృహదీశ్వరా!
వద్ద చేరి ముద్దు బెట్ట వచ్చితే
గద్దించి మోము ఎరుపు జేసేవేమిరా
అదేర! భళిభళిరా! ఔరౌర! ఇదేమిరా! పోపోరా!

దాని బోధ అనుచోట ......

1. ఈడు తగనిది
2. వాడిన ముఖము కలది
3. నిదుర కన్నులది
4. పండ్లూడి పోయినది
5. చెప్పిదవడలు కలది
6. వక్షస్థలము లేనిది
7. బలసిన నడుములు కలది
8. మందులమారిది

---

1. క్షేత్రయ్య పదములు : పీఠిక : విస్సా అప్పారావు.

9. నీతి లేనిది

10. దొండ వలపులది

11. మాంత్రికురాలు

12. సహాయము లేనిది

వినవద్దురా అనుచోట ........

1. చేయి విసురుట
2. ఏవగించుట
3. విసుగుకొనుట
4. నిట్టూర్పు నిగుడ్చుట
5. ముఖము ఎర్రబారుట
6. కోపగించుట
7. దూషణముగ వాల్లాడుట.

రారార పోపోర అనుచోట......

1. ఆశ్చర్యముగ చూచుట
2. సూచిముఖ హస్తము చూపుట
3. పతాకము నల్లాడించుట
4. ఇక్కడ కాదు పొమ్మనుట
5. పొరపాటు పని చేయవద్దనుట
6. కసురుకొనుట
7. అవమానము బయట పెట్టుదుననుట
8. ఒట్టు వేయించుకొనుట
9. భయము అసహ్యము కలుగజేయుట.

బృహదీశ్వరా అనుచోట......

1. పులి చర్మధారి
2. కైలాస వాసి
3. జగదోద్ధారకుడు
4. అర్ధనారీశ్వరుడు
5. వృషభ వాహనుడు
6. ఫాల నేత్రుడు

7. గరళ కంఠుడు

8. గంగా జటధారీ

9. చంద్రశేఖరుడు

10. పినాకపాణి

11. త్రిశూల డమరుకధారి

12. బృహదీశ్వరుడు

13. పురుషోత్తముడు

14. ఆది దైవము

15. భూమండలమునకు ఈశ్వరుడు.

అని ఒక పదమునకు అనేక రీతులుగ అభినయించు మహత్తరమగు నాట్య విధానము ఒక్క కూచిపూడి నాటకములోనే గాని ప్రపంచము నందలి ఏ ఇతర నాట్య సంప్రదాయములలోను లేదు!"[1]

## అష్టపదులు

పద్మావతీ చరణ చారణ చక్రవర్తి యైన జయదేవుని గీత గోవిందంలోని అష్టపదులను శృంగార భక్తి ప్రపూరితాలుగ కూచిపూడి భాగవతులభినయింతురు. సువర్ణానికి తావిలాంటిది జయదేవుని సంగీత సాహిత్యాలకు కూచిపూడి వారి అభినయం. ఇది సహృదయ హృదయారవిందాలకు విందువంటిది.

**అష్టపది :** అష్టపది అనగా ఎనిమిది పాదాలు కలది. అష్టపది నృత్యానికి లక్ష్యమైంది. అష్టపదిగానాన్నే ధ్రువాగానమనుట కద్దు.

### ఘూర్జరిరాగం – ఏకతాళం

రతిసుఖ సారే – గత మభిసారే – మదన మనోహర వేశం
నకుర నితంబిని – గమన విళంబన మనుసరతం హృదయేశం
ధీర సమీరేయమునా తీరె – వసతివనే వనమాలీ
గోపీపీన పయోధర మర్దన చంచల కరయుగశాలీ 1

1. పదాభినయ మకుటము – కూచిపూడి నాట్యము – నాట్యకళ 1966 ఏప్రిల్ (శ్రీ సి. ఆర్. ఆచార్య).

నామ సమేతం కృత సంకేతం వాదయతే మృదువేణుం
బహుమనుతే ననుతే తను సంగత పవన చలితమపిరేణుం
ధీన సమీరే .... .... యుగశాలీ 2

పతతీ విచలతి పత్రే శంకితభావ మపయానం
రచయతి శయనం సచకిత నయనం పశ్యతి తవ పంధానం
ధీర సమీరే .... ..... యుగశాలీ 3

ముఖర మధీరంత్యజ మంజీరం రిపుమివ కేళిషులోలం
చలసఖి కుంజం సమితిర పుంజం శీలయ నీలనిచోళం
ధీరసమీరే .... .... యుగశాలీ 4

ఉరసి మురారే రుపహితహారే ఘన ఇవ తరలబలాకే
తటిదివపీతే! కతివిపరీతే రాజసి సుకృత పిపాకే
ధీర సమీరే .... ...... యుగశాలీ 5

హరిరభిమానీ రజనిరిదానీ విషయమపియాతి విరామం
కురుమమ వచనం సత్వర రచనం పూరయమధురిపుకామం
ధీర సమీరే ..... ..... యుగశాలీ 6

హరిరభిమానీ రజనిరి దానీ మియమపియాతి విరామం
కురుమమ వచనం సత్వర రచనం పూరయమధురిపు కామం
ధీర సమీరే ...... ..... యుగశాలీ 7

శ్రీ జయదేవ కృత హరిసేవే భణతి పరమరమణీయమ్
ప్రముదిత హృదయం హరిమతి సదయం నమత సుకృత కమనీయమ్
ధీరసమీరే ..... ...... యగశాలీ 8

చెలికత్తె యించుక ప్రసాదోన్ముఖరాలై రాధనువేగంగా శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్లమని తొందర పెడుతోంది. ఈ అష్టపదిలో జయదేవుడు శ్రీకృష్ణుని గోపి కుచమర్దనునిగ, వేణుగాన లోలునిగను చూపిస్తూ నర్తకులు చెలికత్తియగా, రాధగా శ్రీకృష్ణునిగా రూపారోపణ చేసికొని రాధ అభిసారిక నాయిక అనే విషయం పండిత పామరజనానికి తెలిసేట్లు తమ అభినయ నైపుణ్యంతో సామాజికుల హృదయాలను దోచుకుంటారు.

జయదేవుని గీతగోవిందంలోని అష్టపదులు కూచిపూడి అభినయ కళను ఇనుమడింపచేస్తూన్నాయనుట నిస్సందేహం.

## తరంగాలు

యతినారాయణ తీర్ధ విరచిత కృష్ణలీలా తరంగిణిలోని తరంగాల్ని వ్యస్తంగ సమస్తంగ కూచిపూడివారు ప్రదర్శింతురు

## తరంగం

తరంగం అనగా నృత్త ప్రధానమై నృత్య ద్వితీయమై. శృంగార భక్తి ప్రపూరితాలై మధ్యమ, దృతకాల ప్రమాణం కలిగినవై ఆ పాత మధురమైన సంగీతం ఆలోచనామృతమైన సాహిత్యం అను రెండు జీవ నదులు రస సముద్రమున సంగమించి తరంగ రూపాన్ని సంతరించుకొనిన రచనను తరంగం అంటారు.

యతి శ్రీ నారాయణ తీర్థులవారి తరంగాలతో కూచిపూడి భాగవతుల కళోద్యమానికి మరింత బలం చేకూరింది. కండపట్టింది. అంతేకాదు. ఇతడు (నారాయణతీర్థులు) కూచిపూడిలోనే రచన ఆరంభించినా రాజాశ్రయంకోసం తంజావూరు వెళ్ళినట్లు డా. శ్రీ యస్. గంగప్ప తమ 'క్షేత్రయ్య పదసాహిత్యం'లో పేర్కొన్నారు. దీనినిబట్టి కూచిపూడి భాగవతులు తరంగాభినయాన్ని యతి నారాయణతీర్థుల నుండి ముఖఃతః నేర్చుకొని ఉంటారు. అందువలననే కాబోలు కూచిపూడి భాగవతుల తరంగాభినయమొక కళాఖండంగ కన్పిస్తుంది. వీరెన్నో తరంగాలనభినయిస్తారు. అందు ప్రస్తుతం ప్రసిద్ధమైన 'బాలగోపాల' తరంగం అని వ్యవహరింపబడే దానిని ఉటంకిస్తాను.

శ్లో॥ "యజ్ఞపత్న్యస్తమీశానం లీలాగోపాల విగ్రహమ్
ప్రసాదయంతియం వేదాస్తాత్పర్యేణామనంతితే!"[1]

తా॥ "లీలచే గోపాలబాల రూపాన్ని ధరించి యున్నయా పరమేశ్వరు నా భార్యలు మరి మగి వేడుకొనుచున్నారు. ప్రమాణములలో నుత్తమములగు వేదములుకూడ గోపాలకృష్ణుని గూర్చియే కదా చెప్పుచున్నవి."[1]

ఈ శ్లోకంలో 'గోపాల విగ్రహమ్' అనుచోట శ్రీకృష్ణపరమాత్మను

1. గోపుల కాపరిగ 2. వేణునాదలోలునిగ
3. కాళింది మర్దనునిగ 4. నెమలిపింఛ ధారునిగ
5. శ్రీ మహావిష్ణువుగ అభినయించి తరువాత తరంగాభినయానికి సాగుతారు.

---

1. శ్రీకృష్ణలీలా తరఙ్గిణి - పుట - యతి నారాయణతీర్థులు.
1. శ్రీకృష్ణలీలా తరఙ్గిణి - పుట - యతి నారాయణతీర్థులు.

## మోహనరాగము – అటతాళము

ప॥ బాలగోపాల మాముద్ధర – కృష్ణపరమ కళ్యాణ గుణాకర

అ॥ ప॥ నీరదనీల కళేబర – కృష్ణ – నిరుపమ కౌస్తుభకంధర

చరణం 1 నందనందన భక్త చందన – సురబృంద రచిత బహువందన

మందస్మిత సుందరానన – కోటి మదన సుందర జగన్మోహన

ఇందిరామందిరా భక్త – సుందర హృదయారవింద

భృంగ భక్తి మకరంద – నందిత గోపికా బృంద

తాంతాహతతైదత్తదాం – తక్కతోధిమ్మిణాంగిణతొధిమ్మి రే

తక్కతోధిమ్మి ధిమికిట తోధిమ్మి రే – తక్కతాదిగిణాంగ

గిణత్తోంగ దృగుడుత – దృగుడుతత్తోంగ

తొదిమిళొంగ గిణత్తోంగ దృగుడుత

ధిమికిట తదిగిణతోం – బాల గోపాల

2. "యజ్ఞాదికర్మ ఫలప్రద – కృష్ణ యదుకుల జాత సుఖప్రద

యజ్ఞ సంరక్షణ దీక్షిత – కృష్ణయతిజనముక్తిద సువ్రత

తాతెయ్య తెహిదత్తతాం కిటతక

తక్కిణం కిణ్ణం తరికిట – తరికిటధిమి

.... ..... ..... .....

జయ జయ జయ – ఝుంతరి కిటతక

తత్తోంగిటతొంగ

చింతితజన చింతామణిగణ – సంతత సుఖ సంతానప్రద

మందర ధర మంజుళ మౌక్తిక – వందితజన నందాత్మజవర

బృందారక బృందారక గణ – వందిత పదవసుదేవాత్మజ

జయ జయ జయ ఝుంతరి కిటతక

తతొంగిట తొంగ కిటధిమి దినహత ధిమి తాతాతాం"[1]

ఈ తరంగాన్ని సామాన్యంగా మొదటి చరణం వరకే అభినయించటం కద్దు "బాల గోపాల" ..... యనుచోట

1. శ్రీకృష్ణలీలా తరంగిణి – పుట – యతి నారాయణతీర్థులు.

1. బాలగోపాలుని ఊయలలో ఊపుట

2. పాలుత్రాగు పసిబాలుడుగ

3. పూతన సంహారునిగ

4. గోపీ వస్త్రాపహరుణునిగ

5. క్రీడాలోలునిగ

దాగుడు మూతలు, గోలీలు, గాలిపటం ఇత్యాది క్రీడాకారునిగ అభినయిస్తారు. అంతేకాదు. ఆటలాడిన తరువాత ఆ కొన్ని బాలకృష్ణుని నవనీతచోరునిగ చూపుదురు.

"ఇందిరా మందిరాభక్త సుందర హృదయారవింద..."

ఇట ముందు ప్రతిపదార్థాభినయం చేస్తారు. తరువాత నర్తకులు నాట్యయోగాన్ని ప్రదర్శిస్తారు.

శ్లో॥ "పుంఖానుపుంఖా విషయేక్షణతత్పరోపి
బ్రహ్మావలోకన ధియం నజహాతియోగి
సంగీత తాళలయవాద్య వశంగతాపి
మౌళిస్థకుంభ పరిరక్షణ ధీర్నటీవ" [1]

భారతీయులకి శృంగారాభిలాష, నృత్యకళాకౌశలం ఎంతగా ఉందో ఆర్షవిజ్ఞాన దృష్టికూడ అంతే ఉంది. కాబట్టే ఈ శ్లోకంలో నర్తకి సంగీత తాళలయ వాద్య వశంగ తాపియై, మౌళిస్థకుంభ పరిరక్షణచేసి ఉత్కృష్టతను కళాకౌశలాన్ని ప్రదర్శిస్తుంది. కావుననే ఈ నర్తకివలె పుంఖానుపుంఖ విషయేక్షణతత్పరుడైన, యోగి బ్రహ్మావలోకనం కోసం స్థిరచిత్తుడైనాడని నర్తకితో సామ్యం చెప్పినాడు.

ఆధ్యాత్మిక విద్యకు ఆలవాలమైన భారతావనికిది ఒక పరమోదాహరణం. ఇక్కడ ఇంకో విశేషముంది. పూర్ణకుంభం సంపూర్ణత్వానికి శుభానికి సూచకం. ఇక్కడి నృత్యం ప్రముఖ స్థానం వహించుటచే ఆ కళకుగల నిండుదనాన్ని శుభాన్ని స్ఫురింపజేస్తోంది. ఆ పూర్ణకుంభం మౌళిస్థమగుట వేరొక విశేషం. మస్తకాన్ని ఉత్తమాంగంగ విజ్ఞులు భావిస్తారు. ఆ పూర్ణకుంభం మౌళిస్థమగుట అనగా పరంజ్యోతిమస్తక మధ్యస్తంగా ఉంటుంది. ఈ విషయంలో మహాకవి కాళిదాసు.

---

*1. నాట్యశాస్త్రము - పుట : 870 శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు (గుప్తభావ ప్రకాశికాసహితము).*

"కపాలనేత్రాంతర లబ్ధమార్గై

ర్జ్యోతిః ప్రరోహైరుదితైః।[1]

అని శివతపః ప్రకారవర్ణనలో ఆ పరమేశ్వరుడు కపాల మార్గంలో జ్యోతిని సందర్శించాడని వర్ణించాడు. ఆ విధంగా ఆధ్యాత్మ విద్యా పరమావధి నృత్య కళలో కూడ ఉందని ఇంతకు పూర్వం ఉదహరించిన శ్లోకం అంతరార్థం.

శిరస్సున పూర్ణకుంభం, పాదాలక్రింద పళ్లెంపై నృత్యం. పళ్లెం నుండి పాదాలు చెదరక సంగీత తాళలయలలోని హొయలు చూపుచు గతులు తప్పక నర్తించుచు శిరస్సుపైని పూర్ణకుంభాన్ని పరిరక్షించుకొనుచు నాట్యయోగాన్ని అభినయిస్తారు. ఇది ఒక అవధానం. ఒక యోగ ప్రదర్శనం. ఇది నర్తకుని కళాకౌశలానికి నికషోపలం. ఈ యోగం విజయవంతముగ పూర్తికాగానే ఉత్కంఠతతో తిలకించు సామాజికుల కరతాళధ్వనులు మిన్నుముడుతాయి. 'సెహబాస్' అనని సహృదయుడే ఉండడు. ఈ యోగ విద్యను శ్రీ చింతా వెంకటరామయ్యగారు శ్రీ వేదాంతం రాఘవయ్యగారికి నేర్పి కూచిపూడి నాట్యంలో నిక్షిప్తంచేశారు.

## జతిస్వరం

జతి, స్వరాల సమ్మేళనం జతిస్వరం. పల్లవి చిట్ట స్వరాలు కలిగి పల్లవిలో సాహిత్యానికి బదులు జతులను కలిగి బింబ ప్రతిబింబాలవలె జతిస్వరాలు ఒకదాని నొకటి అనుసరిస్తాయి. జతిస్వరం నృత్తప్రధాన అంశం. 'నృత్తం తాళలయాశ్రితమ్' అనుభరతోక్తికి లక్ష్యభూతమైంది జతిస్వరం.

కూచిపూడి భాగవతుల నృత్య ప్రదర్శనలో జతిస్వరం సర్వసామాన్యంగా ఉంటుంది.

### అఠాణారాగం - ఆదితాళం

తా .... రి. ఝుం ... తక .... ణాం... తరి. తా. కుం.... ద...రి...

దాం.... ధణాత... ఝణు... తఝుంత ఝాంతకుందరిత

తదిగిణత ।తా.....॥

1. ఝుంత ఝంతకిణ - తారి ఝుంతరిత

తఝుంతరిత - ధణఝణుత

---

1. కుమారసంభవం : సర్గ - 3, శ్లోకం : 45 మహా కవి కాళిదాసు.

తకుందరిత - తఝుంతరిత

ధణత ఝణుత తకుందరి

తాం .... రిదం - ధణత దదిగిణత ॥ తా.... ॥

2. దా. పా. మపా । దనిసనిపదాప । దనిసరి । సమరిస

నిరిసరి । పదనిస । పదమప । రిమసరి । సపమద ।

పసనిరి । సమరిస । నిరిసని । తకిట । దదిగిణత ॥ తా.... ॥

3. సాసని పదాప । దాపమగామప । మాదా । తరి. త. ధణత

మపగమపమా! ధప మరిస । తగణ । జగణ । ధప । సనిరిస

జగకిణాంతరిత । దనిసరి । సని । పదాంధణత । గమపమ

ధప । తరిధణత । పరిసమరి । తాకుందరికుందరిత ।

నిసరి సమరిసని । తకిట తదిగిణత । తకిట తదిగిణత

తకిట తదిగిణత ॥ తా ..... ॥

ఈ జతిస్వరంలో ఆంగికాభినయం పుష్కలంగా ఉంటుంది. భ్రూ, దృష్టి భేదాలుంటాయి. లయల హొయలులతో సామాజికుల్ని సంతోషపెడుతుంది.

## జతికట్టు

జతులు పల్లవియందు రాగ సహితాలై వీణ, ఛందోగమకాల్ని కలిగి మృదంగ నిస్వనాలచే లయల హొయలులను సుస్పష్టం చేసేది జతికట్టు. స్వర నిరవకాశమైంది జతికట్టు.

### మధ్యమావతిరాగం - ఆదితాళం

తాం ... ధణతా కిటతక ధీం ... ధీమీతా .... తకుం. దరి

దణ ... కిణ ... ఝుణు... ధణ కిణ ఝుణు తఝుం ॥ తాం ॥

జతి : తాహత ఝుంతరితా.. తఝుంతరితా

తనుంతరితా ! ద - ది - గి - ణ - త

ద. ది. గి. ణ. త..... దదిగిణత ॥ తాం ॥

2. జతి : తత్తోం తకతోం తతరిత కిట ఝుణు ।

తో. ధి. త ఝుంతతో ॥ 2 సార్లు

తత్తోం తకతోం తతరిత కిటఝుణు 2 సార్లు

తఝుంతతో తదీద్దితో।

దిన్నాకిటతకతై

దిన్నా కిటతకతై

దిన్నా కిటతక ॥ తాం ।

3. జతి : తాం తత ఝుణుత గదిది తతఝుణు। 2 సార్లు

తగదిది తత్తఝుణుతోం - ( 3 సార్లు ) ॥ తాం ।

4. జతి : తాక్కిటతక । తాక్కిటతక । తాక్కిటతక । తా ।

తత్తక్కిటతక । తత్తక్కిటత । తత్తకిటతక । తై

తాక్కిటతక తా। తత్తకిటతకతై ।

తకదినతోం - ( 3 సార్లు ) ॥ తా ।

5. జతి : తాం. ధిత్తకిటతాక ఝుణుత

దదిగిణత - ( 3 సార్లు ) ॥ తాం ।

6. జతి : తక్కిటతక, తరికిటతహదీ

తకిటతక, తరికటతక ।

తద్దీ తక్కిటతక తరికిటతకతోం తతోం ।

తక్కిటతాక తరికిట తక । తోం - తత్తోం

తక్కిటతక తరికిటతక దదీంగిణత - ( 3 సార్లు )

తకఝుణు తఝుణు । తక ఝుణు తఝుణు

తాక తదింగిణతోం ॥ తాం ।

## "కిత్తాంతే కౌత్తముచ్యతే"

## కౌత్తం

కూచిపూడి భాగవతుల నృత్యాంశాలలో కౌత్తం ఒక విశేష ప్రక్రియ. ఇవి చూపరులకు ముచ్చట గొల్పుతూ ఆహ్లాదాన్ని కల్గిస్తాయి.

కౌత్తం మాత్రా చందస్సును కలిగి జతులు సాహిత్యం సమ్మేళనమై ముక్కలు, ముక్కలుగ విరామాల్ని కలిగి రాగవిరహితులై ఉండేది కౌత్తం.

"డికుందరి, టెకుందరి, ఉమయాత్రయముఖ

టెకకు, టెకకు, టెక, అంబ కలాంబా

ఝెక ఝెకుందరి! ఝెక ఝెకుందరి! ఝెకుందరి
కిణ్ణాం! కిటతక! రేతక, రికుకు, రికుకుతక
హేళమికత్త వినాయక తాళం తోళ్లూరి నాళం
తెళు, తొళు, మనవి, తొళ్లుం మనవి
తక్కిట కిటతక, ధిక్కిట కిటతక
తొంగిట కిటతక, నంగిట కిటతక
తాకు. ధీకు. తక్కిట
తొంగుడు కిటతకడే.... ణ.
తంఫిక్కిటతక ధిక్కిత్తోం ।

## స్వరపల్లవులు

స్వర ప్రధానంగా పల్లవిని స్వరాక్షరంతో సాహిత్యాన్ని పల్లవి విభాగాన్ని కలిగి ఉండేవి స్వరపల్లవులు.

కూచిపూడివారి నృత్య ప్రదర్శనంలో స్వరపల్లవుల స్థానం స్వల్పం. ఇందు స్వరాలకు నృత్తమేర్పరచి దానిద్వారా తమ పాండిత్యాన్ని ప్రకర్షిస్తారు. ఈ స్వరపల్లవులకు వసంతోదయం వసంతరాగ స్వరపల్లవి.

### వసంతరాగం – ఆదితాళం

సా... నీ ... దని ... సనీదమ... దానిసా ... నిసరిసాని దమదని

1. సా... నీ ... దామగరి... గామా... దామదాని... దానిసారి
దనిసారి। సానిదమ। గామదాని। సరినిసాగామదని ।సా।

2. సనిసరీసని । దనిసనీదమ । గమదమాగరి ।
సని సగామదని ।సా।

3. దానిసారి, దనిసారి మదనిసరి। గారిసరీసని
రీసని దమదని ।సా।

4. గా... మగరిగమా। దమాగమగా। సనీదమగా
రిసనిదమగా। దనిదదమగా। నిదని సమగా । సగా మగా నిగమదని ।సా।

5. సా... నిరిసని దనిసని దమగా గమదమ దనిసరిసని
సగామసరిసని సగారి సనిదని సారిసానిదమ గగామదనిసరి ।సా।

జావళీలు :

భావాశ్రయమై నృత్య ప్రధానాలైన శృంగార రససుధాకలశాలు జావళీలు. పేరుకు జావళీ అయినా, విలంబ, మధ్యమకాల ప్రమాణం కలిగి ఉంటాయి. కైశికీ వృత్తికి లక్ష్యభూతమైంది జావళి. రసజ్ఞ హృదయాలను దోచుకోవటంలో వశిగల అంశం జావళి.

రూపానురూపానికి మంచి అంగసౌష్టవంకల కూచిపూడి నర్తకులు జావళీలనభినయింతురు.

### కళ్యాణి రాగం – మిశ్రచాపుతాళం

ప॥ తత్తరపడనేల తాళు తాళురసామి అత్తింటి కోడలర ॥ తత్తర ॥

అ॥ ప ॥ క్రొత్తగనే వచ్చి కొన్ని నాళ్లాయర
పొత్తుగడియమరచి పోరు మా వారు
చిత్తమున కోపముంచకుర చీకటి వేళగాదుర
అత్తగారింట లేకున్నపుడైన రావైతివిర సామి ॥ తత్తర ॥

చ ॥ మక్కువ చెక్కిలినొక్క రాకురసామి
నొక్కువెక్కడ దాతుర
అక్కడ నున్నది నదిగో నాడు బిడ్డర
యిక్కఢలెటీగి పైబడురసామి ॥ తత్తర ॥
నిక్కముగా నీకెదక్కితిర
రేపు మాపటికిరా పోరా
పక్కని పంచాదిగది వెలుపలి
తలుపు మూయకుందుదుర ॥ తత్తర ॥
కౌగిటికిది వేళ గాదుర
నీకే కక్కుర్తి పనియేలర
బాగు బాగని రెవికపట్టి
న గోళ్లచే లాగిన పగిలె
యేమని బొంకుదుర సామి
కాగలదురనీకోరిన కార్యమది
యొకజాము లోపల

రాగదర మాపటికి మాలోగిలికి

పడమటి కిటికి దారిని ॥ తత్తర ॥

వల్లగాదుర తోట్ల వల్లూరి వేణు

గోపాల బాల తగదు తగదురా

చల్లని పన్నీరు జల్లి అత్తరుదేహమెల్ల

బూయవశమా వాసనలు సల్లలిత

దాసురాముని కృతి - కుల్లసిల్లితిరా మదిమన

మంతనము లెవరు జూచిన-అల్లరికి మూలముర సామి ॥తత్తర॥

కైశికీవృత్తిలో ద్రాక్షాపాకంజాలు వారేట్లు వ్రాసిన శ్రీ దాసు శ్రీరాములుగారు అత్యంత అభివందనీయులు. ఇది తోట్లవల్లూరు వేణుగోపాలస్వామికి అంకితమైన జావళీ.

దీనిని కూచిపూడి నాటక పితామహ శ్రీ చింతా వెంకట రామయ్యగారు శ్రీ పసుమర్తి కృష్ణమూర్తిగారికి నేర్పి ప్రదర్శించి ఖ్యాతిగాంచారు. పసుమర్తి కృష్ణమూర్తిగారీ జావళీని ఆంధ్రదేశమంతటా అభినయించి కీర్తిపొందారు.

## "గేయేపాఠేచ మధురమ్"

## కీర్తన

గాన ప్రధానమైంది కీర్తన. నృత్యం ద్వితీయమైంది కీర్తన. విలంబకాల ప్రమాణాన్ని కల్గి ఉండేది కీర్తన. గుణనుతిని కలిగిఉండేది కీర్తన.

### "రాగం - ధన్యాసి - ఆదితాళం"

ప॥ నమశ్శివాయతే నమోభవాయ

అ॥ ప॥ సమానాధిక రహితాయ శాంతాయ స్వప్రకాశాయ

ప్రమోద పూర్ణాయ భక్తౌఘ పాలనాయ ॥ నమ ॥

గర్వీత దానవలోక ఖండితాయ శ్రీరజిత

పర్వతాగ్ర నిలయాయ పావనాయ ॥ నమ ॥

సర్వలోక పాపపుంజ నిర్వాపణాయ శర్వాయ ॥ నమ ॥

దర్వీకర భూషణాయ సర్వోత్తమాంగాయ [1] ॥ నమ ॥

1. అధ్యాత్మ రామాయణ కీర్తనలు - శ్రీ మునిపల్లె సుబ్రహ్మణ్య కవి.

మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనను కూచిపూడి భాగవతులు సంప్రదాయంగా కీర్తనకు నర్తనం చేయుట పరిపాటి.

అంతేకాదు, అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, ప్రభృతి వాగ్గేయకారుల కీర్తనలకు నాట్యం చేయుట పరిపాటి.

## శ్లోకాభినయమ్

ప్రతిపద అర్థం అభినయ పూర్వకంగా ప్రదర్శింపబడే దాన్ని శ్లోకాభినయమంటారు.

కూచిపూడి వారి శ్లోకాభినయం విశిష్టమైంది. వీరు అభినయ దర్పణం, నాట్య శాస్త్రం; కృష్ణ లీలాతరంగిణి, శ్రీకృష్ణ, రామకర్ణామృతాలు, పుష్ప బాణ విలాసాలలోని శ్లోకాలు సామాన్యంగా అభినయిస్తాడు.

శ్లో ॥ ఆంగికం భువనంయస్య వాచికం సర్మవాఙ్మయమ్ ।
ఆహార్యం చంద్రతారాదితం వందే సాత్త్వికం శివం ॥ 1

శ్లో ॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవోమహేశ్వరః ।
గురు స్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో ॥ సభాకల్పతరుర్భాతి వేదశాఖోపశోభితః ।
శాస్త్రపుష్ప సమాకీర్ణం విద్వద్భ్రమర సంయుతః ॥ 2

ఈ శ్లోకాలను నాట్య ప్రదర్శన ముందుగ అభినయించి సామాజికులను ప్రయోగాభిముఖులను చేసుకుంటారు.

ఈ విధంగా పైనపేర్కొనిన గ్రంధాలలోని శ్లోకాలను సమయోచితంగా వ్యస్థంగా సమస్థంగా ప్రదర్శిస్తారు.

**తిల్లానాలు :** కూచిపూడి నాట్య సంప్రదాయంలో తిల్లానాలు మనోజ్ఞమైనవి. మనోహరమైనవి. ఉత్తేజకరాలైనవి.

---

1. నాట్యశాస్త్రం (గుప్తభావ ప్రకాశికా సహితం) పుట : శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు.
2. అభినయదర్పణం - నందికేశ్వరుడు.

మృదంగాక్షరాల్ని సంగీతంతో అనగా రాగంలో సమ్మేళనంచేసి కడకు సాహిత్యాన్ని, చిట్టస్వరాల్ని కలిగిఉండే రచనను తిల్లానా అంటారు. కొన్ని తావుల్లో చిట్టస్వరం లేకపోవచ్చు. ఇది ద్రుతకాల ప్రమాణాన్ని కలిగి ఉంటుంది. సామాన్యంగా పల్లవి అనుపల్లవులకు జతులు అంతర్లీనంగాను బహిర్గతంగాను ఉండును.

## రాగం – శహన – తాళం – ఆది

వినన్‌గనన్ మనంబునం బరగధల - బలమని నువినాగ ॥ వినన్ ॥
ధనంబు సాధనంబునీవని-యనుదినంబు పావనుండనైమెలగుచు [1]
॥ వినన్ ॥

శ్రీ శేషనగరాట్స్యదనా వదనా - నిర్జిత తుహినకిరణ
యీశుడవని వాసిగ నెఱనమ్మితి - గాసిని బడజేయకునీదాసు నికడ
డాసితిని జేసితిని సేవలు నిత్యరూప సత్యాధిపతరాన ॥ వినన్ ॥
దాం దానే తిత్తిల్లానా దిరి దిరిదాం
దానేతిత్తిల్లానా దిరిదిరిదాం
నా దిరి దిరి తొందిరి దిరియాదిరి
తిత్తిల్లానా దిరిదిరిలానా
ధీంతకిట తాం తకిట ఝుణు
తిత్తిలాన తిల్లానా తిలానా ॥ దాం ॥

1. ప్రహ్లాద యక్షగానము - పుట : వేదాల తిరునారాయణాచార్యులు.

## కూచిపూడి యక్షగానాల పట్టిక

1. ఉషాపరిణయం - చిదంబరాఖ్యుడు
2. గయ నాటకం - వల్లభనేని రామకృష్ణకవి
3. గొల్ల కలాపం - భాగవతుల రామయ్య
4. ప్రహ్లాద - వేదాల తిరునారాయణాచార్యులు
5. భామాకలాపం - సిద్ధేంద్రయోగి
6. రామ నాటకం - తిరునగురు అనంత దాసాఖ్యుడు
7. రామ లీలా నాటకం - నాగినేని వేంకట కవి
8. రుక్మాంగద చరిత్ర - ఏనుగులూరి పాపరాజు
9. రుక్మిణీ పరిణయమం - గుదిమెళ్ళ తిరుమల నరసింహాచార్యులు
10. విరాట పర్వం - నాటకాలంకారం - వెంకయ్య
11. విప్రనారాయణ - నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు
12. శశిరేఖా పరిణయం - వల్లభనేని చౌదరయ్య
13. సత్యహరిశ్చంద్రీయం - ని. తే. పెరుమాళయ్య

## కూచిపూడి నృత్య నాటకాల పట్టిక

1. కుమార సంభవం
2. చండాలిక
3. విప్రనారాయణ
4. శాకుంతలం
5. శ్రీకృష్ణ పారిజాతం
6. శ్రీనివాస కళ్యాణం
7. హర విలాసం
8. క్షీర సాగర మథనం

## తమిళనాడులోని తంజావూరునందలి మేలత్తూరు యక్షగానాల పట్టిక

**యక్షగాన కర్త మేలట్టూరు వేంకట రామశాస్త్రి**

1. అసత్సంగ రాజు నాటకము
2. ఉషా పరిణయము
3. కంస వధ
4. జగల్లీలా నాటకము
5. ప్రహ్లాద చరిత్ర
6. మార్కండేయ చరిత్ర
7. రుక్మాంగద చరిత్ర
8. రుక్మిణీ కళ్యాణం
9. శివరాత్రి నాటకము
10. సత్సంగ రాజు నాటకము
11. సీతా కళ్యాణము
12. హరిశ్చంద్ర

## కన్నడ యక్షగానాల పట్టిక

1. గదా యుద్ధ
2. దాన శూర కర్ణ
3. పంచవటి
4. వాలి సుగ్రీవ కాళిగ
5. శల్య పర్వ
6. సుధన్వార్జున


## పూజా నృత్యాలు

1. జయము జయము
2. నా హృదయ పీఠికలో
3. బ్రహ్మాంజలి


# శబ్దాలు

1. అదిరా చాల మదించి
2. కృష్ణ శబ్దం
3. గిరి సమధీర
4. ఝుణుతాం
5. తత్తరేరే రేకిణాంతరి
6. దశావతారాల
7 (అ). ధాకిట కిటఝుం
7 (ఆ). నీ అంద చందంబు
8. పరి పరి విదముల
9. ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం
10. ఫాలనేత్రుని పాదపద్మము
11. మండూక శబ్దం
12. రామాయణ పట్టాభిషేక శబ్దం
13. రారా! దామెర తిమ్మేంద్ర కుమార
14. వగ వగగా సాము్మలు
15. సారె సారెకు పరశురాముని
16. క్షీరాబ్ధి శయనురే


# భాగవతులవారి వంశ వృక్షం (1)




# భాగవతులవారి వంశ వృక్షం (2)




# భాగవతులవారి వంశ వృక్షం (3)





# భాగవతులవారి వంశ వృక్షం (4)




# భాగవతులవారి వంశ వృక్షం (5)




# భాగవతులవారి వంశ వృక్షం (6)




# భాగవతులవారి వంశ వృక్షం (7)




# చింతావారి వంశవృక్షం


లక్ష్మీనరసింహం
శివరామయ్య
వేంకటరత్నం
రాధాకృష్ణ మూర్తి
భాస్కరశర్మ
రాధాకృష్ణ
భాస్కర్
వేంకటరమణ
వేంకటరామయ్య
శివరామయ్య
రామమూర్తి
కృష్ణమూర్తి
రామనాధం
వెంకటేశ్వరశర్మ
రామనాధం
సత్యనారాయణమూర్తి
సీతారామాంజనేయులు
నారాయణమూర్తి
నారాయణమూర్తి
ఆదినారాయణ
రాధాకృష్ణ మూర్తి
వేంకట రత్నం
సీతారామాంజ నేయులు
శ్రీమన్నారాయణ
వేంకట వరప్రసాద్
ఆదినారా యణశర్మ
లాల్


# పసుమర్తి వారి వంశవృక్షం (1)




# హరి వారి వంశవృక్షం


శ్రీరాములు
రామనాధం
లక్ష్మీనారాయణ
మాధవయ్య
వెంకటాచలపతి
మాధవయ్య
పున్నయ్య
వేంకటాచలపతి
వేంకటరత్నం
శ్రీనివాసరావు
రామమూర్తి


# పసుమర్తి వారి వంశవృక్షం–2




# పసుమర్తి వారి వంశవృక్షం-3




# పసుమర్తి వారి వంశవృక్షం-4




# తాడేపల్లివారి వంశవృక్షం




## మహంకాళివారి వంశవృక్షం–1





## మహంకాళివారి వంశవృక్షం–2



# మహంకాళివారి వంశవృక్షం–3



## బొక్కావారి వంశవృక్షం



## యేలేశ్వరపువారి వంశవృక్షం–1

- సీతారాముడు
  - వేంకట సుబ్బయ్య
    - రామకృష్ణయ్య
    - కనక దుర్గయ్య
      - సీతారామంజనేయులు
        - వాసుదేవ శాస్త్రి
        - జానకి రామయ్య
        - జగన్మోహన లక్ష్మీనరసింహం
        - కనక దుర్గా ప్రసాద్

## యేలేశ్వరపువారి వంశవృక్షం–2

- శివరామయ్య
  - కుటుంబయ్య
    - ఆంజనేయులు

## యేలేశ్వరపువారి వంశవృక్షం-3

- నాగప్ప
  - వెంకటేశ్వర్లు
  - పున్నయ్య
  - ఆంజనేయులు
  - నారాయణమూర్తి


## వెంపటివారి వంశవృక్షం

- వెంకటనారాయణ
  - వెంకట కృష్ణయ్య
    - చలమయ్య
      - సత్యనారాయణ (చినసత్యం)
        - రవిశంకర్


- సుబ్బారావు
  - శ్రీరామమూర్తి
    - హనుమంతరావు
  - కృష్ణమూర్తి
  - సత్యనారాయణ (పెద సత్యం)

- కోదండ రామయ్య
  - వేంకట నారాయణ
    - కోదండ రామయ్య
      - వేంకట నారాయణ


## వేదాంతంవారి వంశవృక్షం–2




# వేదాంతంవారి వంశవృక్షం-1




## వేదాంతంవారి వంశవృక్షం–3




## వేదాంతంవారి వంశవృక్షం-4





## వేదాంతంవారి వంశవృక్షం-5



## వేదాంతంవారి వంశవృక్షం-6




## జోస్యులవారి వంశవృక్షం



# అనుబంధం

## క్షేత్రయ్య పదాలు

1. అత్తా వారూరికి
2. అలిగితే భాగ్యమాయె
3. ఇంత తెలిసియుండి ఈ గుణమేలరా
4. ఇందెందు వచ్చితివి
5. ఇంతమోహ మేలరా
6. ఎన్నటికో నా కొమ్మను జూచేది
7. ఎవ్వడే ఓ భామ
8. చల్లనాయె నా మనసు
9. మంచి దినము నేడే
10. మగువ తన కేళికా మందిరము వెడలె
11. రమ్మనవే సమ్ముఖాన
12. రారా మాయింటికి
13. రేపే వత్తువుగాని పోరా
14. శ్రీపతి సుతుబారి

## జయదేవుని అష్టపదులు

1. చందన చర్చిత
2. చారుసీలే ప్రియే
3. ధీర సమీరే
4. ప్రళయ పయోధి జలే
5. రాధికా! కృష్ణా రాధికా
6. సంచరదధర

## నారాయణ తీర్థులవారి తరంగాలు

1. అవలోకయత శ్రీగోవిందం
2. కలయ యశోదే
3. కృష్ణం కలయ సఖి

## ఊత్తుకాడు వెంకట సుబ్బయ్య తరంగాలు



## జతి స్వరాలు / స్వర జతులు



## కౌత్తాలు



## జావళీలు

## కీర్తనలు

### అధ్యాత్మ రామాయణ కీర్తనలు



### సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు



### త్యాగయ్య కీర్తనలు

## అన్నమాచార్య కీర్తనలు



## రామదాసు కీర్తనలు



## ఊత్తుకాడు వెంకట సుబ్బయ్య కీర్తనలు

## శ్లోకాలు

1. అభినయ దర్పణం
2. కృష్ణ కర్ణామృతం
3. కృష్ణ లీలా తరంగిణి
4. గీత గోవిందం
5. నాట్య శాస్త్రం
6. నారాయణీయం
7. రామ కర్ణామృతం

## తిల్లానాలు

1. కదన కుతూహలం
2. కానడ
3. కేదరాగౌళ
4. ఫరజ్ రాగం
5. బృందావన సారంగి
6. శంకరా భరణం
7. హంసానంది
8. హిందోళ

## అష్టకాలు

1. గణపతి అష్టకం
2. శివాష్టకం

## స్తోత్రాలు

1. అష్టలక్ష్మి స్తోత్రం
2. మహేశ్వరి స్తోత్రం

## తాండవాలు

1. ఆనంద తాండవ మాడె
2. శివుడు తాండవ మాడెను జగదంబ సహితముగ

## దరువులు

### భామా కలాపం

1. ఎందు బోతివి
2. నీ కెందుకూ కోపమే
3. నీల వేణిరా నీవు
4. నేనేమి సేతు
5. భామనే సత్యభామనే
6. మదనా
7. రాయ బారము పోయి
8. లేఖ శ్రీమద్రత్నాకర పుత్రికా
9. శకునాలు
10. సిగ్గాయె నోయమ్మ

### గొల్ల కలాపం

1. గొల్లభామ వచ్చెను
2. మా చల్ల గొనరయ్య

### ఉషా పరిణయం

1. అనంగుడు ఘనంబటంచు
2. వెడలె బాణుని వరసుతా

### విప్రనారాయణ

1. కొలువైతివా రంగశాయి
2. వెడలిరి యొయ్యారులు

### ఉపజీవికా గ్రంథమాల

| | గ్రంథనామము | | గ్రంథకర్త పేరు |
|---|---|---|---|
| 1. | అధ్యాత్మ రామాయణము | : | మునిపల్లె సుబ్రహ్మణ్య కవి |
| 2. | అభినయ దర్పణము | : | నందికేశ్వరుడు |
| 3. | అభినయ దర్పణం (అనువాదం) | : | శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు |

4. ఆంధ్ర నాటక రంగ చరిత్ర : మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

5. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర : డా॥ యస్వీ. జోగారావు

6. ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర : డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు

7. ఆంధ్రా డ్రమెటిక్ ఆర్ట్సు : శిష్ట్లా రామకృష్ణశాస్త్రి

8. ఆంధ్రుల నాట్యకళ : నటరాజ రామకృష్ణ

9. ఆంధ్రుల చరిత్ర : నేలటూరి వెంకటరమణయ్య

10. ఆముక్తమాల్యద : శ్రీకృష్ణ దేవరాయలు

11. ఆలయ నృత్యములు : నటరాజ రామకృష్ణ

12. ఇతిహాస పరిశోధకమాల : కొడాలి లక్ష్మీనారాయణ

13. ఏకవీర : విశ్వనాధ సత్యనారాయణ

14. కవిజనాశ్రయం : మల్లియరేచన

15. కావ్యాలంకార సంగ్రహం : మూర్తికవి

16. క్రీడాభిరామం : శ్రీనాధుడు

17. కుమారసంభవం : కాళిదాసు

18. కూచిపూడి - ఆరాధనా నృత్యములు : సి. ఆర్. ఆచార్య

19. కూచిపూడి భాగవతులు : చింతలపాటి లక్ష్మీనరసింహశాస్త్రి

20. కూచిపూడి నాట్యకళ ఉత్సవ సంచిక
: ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

21(ఎ) కూచిపూడివారి భామాకలాపం : వేదాంతం పార్వతీశం

21(బి) కూచిపూడి ప్రహ్లాద నాటకం : వేదాంతం పార్వతీశం

22. కృష్ణదేవరాయలు : కిళాంబి రాఘవాచార్యులు

23. కృష్ణా స్రవంతి : దీవి నరసింహాచార్యులు

24. కైఫీయత్తులు : మెకంజి

25. గాధాసప్తశతి : హాలుడు

26. గీత గోవిందం : జయదేవుడు

27. గౌతమ వ్యాసములు : పింగళి లక్ష్మీకాంతం

28. జావళీలు : దాసు శ్రీరాములు

29. జావళీలు : శీనయ్య

30. జావళీలు : ధర్మపురి

31. జావళీలు : పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్

32. తంజాపూరాంధ్ర నాయక చరిత్ర
: కురుగంటి సీతారామశాస్త్రి

33. తెలుగు నాటక వికాసము : పోణంగి శ్రీరామ అప్పారావు

34. దశ రూపకములు : ధనుంజయుడు

35. దశవిధరాగ కుసుమమంజరి: ఆదిభట్ట నారాయణదాసు

36. దక్షిణదేశ నాట్యచరిత్ర : నటరాజ రామకృష్ణ

37. దక్షిణదేశ నాట్యచరిత్ర : బి. సీతారామారావు

38. దాక్షిణాత్యుల నాటి చరిత్ర
(అముద్రితము) : అయ్యంకి తాండవకృష్ణ

39. దేవరకోట సీమ సర్వస్వం : గొర్రెపాటి వేంకటనరసయ్య

40. నన్నయ యుగం (శాసనములు) : దివాకర్ల వేంకటావధాని

41. నాట్య శాస్త్రము : భరతుడు

42. నా యెఱుక : ఆదిభట్ట నారాయణదాసు

43. నృత్త రత్నావళి : జాయప సేనాని

44. పండితారాధ్య చరిత్ర : పాల్కురికి సోమనాథుడు

45. పల్నాటి వీరచరిత్ర : శ్రీనాథుడు

46. పారిజాతము : మాతృభూతకవి

47(ఎ). ప్రాచీనాంధ్ర నగరములు : ఆదిరాజు వీరభద్రరావు

47(బి). ప్రతాప రుద్రీయం : విద్యానాథ మహోపాధ్యాయుడు

48. బసవ పురాణము : పాల్కురికి సోమనాథుడు

49. భరతరస ప్రకరణము : నీడామంగల తిరువేంకటాచార్యులు

50. భాగవతుల కూచిపూడి : వేదాంతం పార్వతీశం

51. భారతము : వ్యాసుడు

52. భావ ప్రకాశనము : శారదా తనయుడు

53. మధుర కవితలు : వేటూరి ప్రభాకర శాస్త్రి

54. మాలపల్లి : ఉన్నవ లక్ష్మీనారాయణ

55. మీగడ తరకలు : వేటూరి ప్రభాకరశాస్త్రి
56. మువ్వ గోపాల : కాటూరి వేంకటేశ్వరరావు
57. మేలు బంతి : ఆదిభట్ల నారాయణదాసు
58. యక్షగానము : డా॥ యస్వీ జోగారావు
59. రఘువంశము : కాళిదాసు
60. రసమంజరి : భానుసూరి
61. రహస్యం : మల్లాది రామకృష్ణశాస్త్రి
62. రాజావాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు
: కొడాలి లక్ష్మీనారాయణ
63. వాగ్గేయకారులు - పదకృతి సాహిత్యం
: పుట్టపర్తి నారాయణాచార్యులు
64. వ్యాసమాల : దివాకర్ల రామమూర్తి
65. విజ్ఞాన సర్వస్వము - తెలుగు సంస్కృతి
: ఖండవల్లి లక్ష్మీరంజనం
66. విజయ నగర చరిత్ర : నేలటూరి వేంకట రమణయ్య
67. వీరకంకణము : బులుసు వేంకట రమణయ్య
68. వేయిపడగలు : విశ్వనాథ సత్యనారాయణ
69. శబ్దరత్నాకరము : బహుజనపల్లి సీతారామాచార్యులు
70. శాంస్క్రీటు డ్రామా : ఎ. బి. కీతు
71. శాకుంతలము : కాళిదాసు
72. శాతవాహన సంచిక : మారేమండ రామారావు
73. శ్రీకృష్ణ కర్ణామృతము : లీలాశుకుడు
74. శ్రీకృష్ణ లీలాతరంగిణి : నారాయణతీర్థులు
75. శ్రీ నారాయణతీర్థ యతీంద్ర సద్గురుస్వామి
: పుచ్చా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి
76. శ్రీరామ కర్ణామృతము :
77. సంగీత రత్నాకరము : శారంగదేవుడు
78. సమగ్రాంధ్ర సాహిత్యము : ఆరుద్ర

79. సారస్వత నీరాజనము : డా॥ యస్వీ. జోగారావు (సంపాదకుడు)
80. సాహిత్య దర్పణము : విశ్వనాథ కవిరాజు
81. సిద్ధేంద్రయోగి కృతభామాకలాపం
: శ్రీ మహాకాళి లక్ష్మీనరసింహం (పరిష్కర్త)
82. సుభద్రా కళ్యాణం : తిమ్మక్క
83. సూర్యదేవర రాజన్యచరిత్ర : కొడాలి లక్ష్మీనారాయణ
84. సూర్యాంధ్ర నిఘంటువు :
85. హిందూదేశ కథాసంగ్రహము: వేంకట లక్ష్మణరావు
86. క్షేత్రయ్య పదములు : గిడుగు సీతాపతి
87. క్షేత్రయ్య పదములు : చిలుకూరి పాపయ్య శాస్త్రి
88. క్షేత్రయ్య పదములు : బొక్కా కుమారస్వామి
89. క్షేత్రయ్య పదములు : నటరాజ రామకృష్ణ
90. క్షేత్రయ్య పదములు : విస్సా అప్పారావు
91. క్షేత్రయ్య పదసాహిత్యం : డా॥ ఎస్. గంగప్ప
92. క్షేత్రయ్య పదాలు : శ్రీనివాస చక్రవర్తి

## ఆంగ్ల గ్రంథములు

1. Further Sources of Vijayangara History : Nilakanta Sastry
2. History of Vijayanagara Empire : N. Venkataramanaiah
3. Krishna Pushkara Souvenir : Ayyanki Tandava Krishna
4. Kuchipudi Classical Dance : M. A. Naidu
5. Sanskrit Drama : A. B. Keat
6. Indian Classical Dances : Kapila Vatsayani

## వ్యాస సూచి

1. యక్షగానము-కూచిపూడి భాగవతులు : శ్రీ అయ్యంకి తాండవకృష్ణ
విశ్వావసు సంవత్సరం
2. కూచిపూడి భాగవతులు : శ్రీ అయ్యంకి తాండవకృష్ణ
వృషభనామ సంవత్సరం

3. కూచిపూడి నాట్య సదస్సు ఉత్సవ సంచిక
: Kuchipudi School of Dancing
Prof. V. Appa Rao, Feb. 1959
4. Dance Art in Andhra Pradesh : -do-
5. నేటి నాట్యములు : పుచ్చా వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఫిబ్రవరి 1959
6. ఆంధ్ర దేశములో దేవదాసీల ఆరాధనా కేళికా నృత్యములు : నటరాజ రామకృష్ణ, ఫిబ్రవరి 1959
7. Bhamakalapam of Kuchipudi : Salva Krishna Murthy & Mutnuri Sangamesam
8. కూచిపూడి నాట్యకళ : సి. వి. వి. ఆర్. ప్రసాద్, ఫిబ్రవరి 1959
9. కూచిపూడి నాట్యగోష్ఠి : భాగవతుల రామకోటయ్య, ఫిబ్రవరి 1959
10. కూచిపూడి భరతనాట్య విశిష్టత: లంకా సూర్యనారాయణశాస్త్రి, ఫిబ్రవరి 1959
11. ఆంధ్రదేశము, నృత్య సంప్రదాయములు - కూచిపూడి నృత్య విశిష్టత : పి. యస్. ఆర్. అప్పారావు, ఫిబ్రవరి 1959
12. పదాభినయ మకుటము - కూచిపూడి నాట్యము
: సి. ఆర్. ఆచార్య, ఏప్రిల్ 1966
13. కూచిపూడి నాట్య సంప్రదాయములు
: శ్రీమతి సుమతీ కౌశల్, జూన్ 1966
14. కూచిపూడి నాట్యము చారీ భేదములు
: సి. ఆర్. ఆచార్య, జూన్ 1966
15. ఆంధ్రుల నాట్యకళ : గుడిమెట్ల కృష్ణ, జూన్ 1966
16. అధ్యక్షోపన్యాసం : చింతా కృష్ణమూర్తి, జూన్ 1966
17. భారతీయ నృత్య భేదములు : యల్లాప్రగడ వెంకట నారాయణ శర్మ, జులై 1966

18. దామెర తిమ్మేంద్ర కుమారా : నటరాజ రామకృష్ణ, ఆగస్టు 1966

19. యక్షగానాలలో సంగీతం : వింజమూరి లక్ష్మి, సెప్టెంబరు 1966

20. కూచిపూడి నాట్యకళ : బందా కనకలింగేశ్వరరావు, అక్టోబరు 1966

21. ఆంధ్రుల నాట్యకళ : సి. ఆర్. ఆచార్య, అక్టోబరు 1966

22. నర్తనరీతులు : నటరాజ రామకృష్ణ, అక్టోబరు 1966

23. సిద్ధేంద్రకృత భామాకలాపం : బందా కనకలింగేశ్వరరావు, నవంబరు 1966

24. ప్రతాప రామస్వామి పరాక్ సలాం : నటరాజ రామకృష్ణ, నవంబరు 1966

25. కూచిపూడి భాగవత కళ పాఠ్యక్రమము : నటరాజ రామకృష్ణ, నవంబరు 1966

26. క్షేత్రయ్య : నటరాజ రామకృష్ణ, డిశంబరు 1967

27. ఆంధ్ర, గుజరాత్ రాష్ట్రములు - నాట్య సమీకరణ : సి. ఆర్. ఆచార్య, జనవరి 1968

28. భామా కలాపము : నటరాజ రామకృష్ణ, జూన్ 1968

29. శ్రీ కృష్ణ కర్ణామృతం - కూచిపూడి : భాగవతుల లక్ష్మీనరసింహం, సెప్టెంబరు 1969.

30. గడ్డిపాడు - పగటి వేషధారులు : మఖ, జూలై 1970

31. క్షేత్రయ్య పదములు - అభినయము సాత్విక ప్రధానము : నటరాజ రామకృష్ణ, అక్టోబరు 1970

32. వివిధ భారతీయ నృత్యరీతుల విశిష్టత - : వేదాంతం రాఘవయ్య, నవంబరు / డిశంబరు 1970

33. భామాకలాపము - నృత్య రూపకము : భాగవతుల లక్ష్మీనరసింహం, జూలై 1972

34. తూర్పు భాగవత సదస్సు ప్రత్యేక సంచిక : ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ : సెప్టెంబరు 1973

35. తెలుగనాడు కూచిపూడి నాట్యము : నటరాజ రామకృష్ణ, జూన్ 1974

36. కూచిపూడి భాగవతులు : సాళ్వ కృష్ణమూర్తి, ముట్నూరి సంగమేశం, జులై 1936

37. కూచిపూడి వారి రంగము : దివాకర్ల రామమూర్తి, సెప్టెంబరు 1937

38. నృత్తము - నృత్యము - నాట్యము : దివాకర్ల వేంకటావధాని, ఏప్రిల్ 1944

39. నాట్యకళ : అయ్యంకి తాండవకృష్ణ, మే 1945

40. మేలట్టూరు భాగవతమేళ నాటకములు : యస్వీ. జోగారావు, సెప్టెంబరు 1955

41. నాట్యము దక్షిణదేశము : తుమ్మలపల్లి సీతారామారావు, డిశంబరు 1956

42. సిద్ధేంద్రయోగి : శ్రీ పోణంగి శ్రీరామఅప్పారావు, జనవరి 1960

43. సిద్ధేంద్రయోగి భామాకలాపం : శిష్ట్లా రామకృష్ణశాస్త్రి, ఫిబ్రవరి 1960

44. సిద్ధేంద్రయోగి పదునైదవ శతాబ్దివాడే : శిష్ట్లా రామకృష్ణశాస్త్రి, మార్చి 1960

45. నాట్యము సిద్ధేంద్రయోగి : అయ్యంకి తాండవకృష్ణ, మార్చి 1960

46. భామాకలాపము శ్రీగదితమే : సాళ్వ కృష్ణమూర్తి, ముట్నూరి సంగమేశం, జూన్ 1961

47. ఆంధ్రులు నాట్యకళా సమీక్ష : నటరాజ రామకృష్ణ, సెప్టెంబరు 1960

48. సంస్కృతి - కూచిపూడి నాట్యసంప్రదాయం : విస్సా అప్పారావు, ఏప్రిల్ 1965

# కూచిపూడి నాట్య విశిష్టత

## ముగింపు

కూచిపూడి నాట్య విశిష్టతను విశదీకరించటానికి

1. కూచిపూడి నాట్య చరిత్రపుటలు
2. కూచిపూడి పరిసర కళాపీఠాలు
3. కూచిపూడి నాట్య పరిణామం
4. కూచిపూడి నాట్య విశిష్టత

భామాకలాపం - భరత శాస్త్రం

దక్షిణ భారతం - కూచిపూడి యక్షగానం

కూచిపూడి వ్యస్థనృత్యాంశాలు

లేక

ఏకపాత్ర కేళికలు

అను శీర్షికల నెన్నుకున్నాను.

తొలి శీర్షికలో కూచిపూడి నాట్యం ప్రాచీనతను తెల్పుటకుగల చారిత్రక ఆధారములనిచ్చాను. ఈ కూచిపూడి నాట్యానికి నాటి నుండి నేటివరకు అజరామరత్వాని కలుగజేస్తూ ప్రచారం చేస్తున్న కూచిపూడి భాగవతుల వంశవృక్షాలనిచ్చాను. రెండవ శీర్షికలో కూచిపూడియే గాక దానిచుట్టు ప్రక్కలగల గ్రామాలు ఎలా కళాపీఠాలైనాయో వాటికి కూచిపూడికిగల అవినాభావ సంబంధాన్ని వివరించాను. తరువాత శీర్షికలో కూచిపూడి నాట్యపరిణామాన్నిచ్చాను. ఇక అసలు విషయమైన కూచిపూడి నాట్య విశిష్టతను తెల్పుటకు కూచిపూడి వారి సిద్దేంద్రుని భామాకలాపంలో భరత శాస్త్రాన్ని సోదాహరణంగా వివరించాను. తరువాత దక్షిణ భారతం కూచిపూడి యక్షగానం అనుశీర్షికలో దక్షిణ భారత యక్షగాన భాషలు, ప్రాచీనాంధ్ర సాహిత్యంలో యక్షగానం ఊసు, దక్షిణ భారత యక్షగానాలలో ఏది ప్రాచీనమైనదను విషయం; ప్రయోగంలో ఏది ప్రాచీనమైనదను విషయం, దక్షిణ భారత యక్షగానం - వీధిల వివరణ ఆంధ్రయక్షగాన ఆవిర్భావం, కూచిపూడి యక్షగాన పూర్వరంగం; ఆంధ్ర

యక్షగాన వాఙ్మయ శిల్పానికి శ్రీకారం చుట్టినది సిద్ధేంద్రుడా? అను సంశయ నివృత్తి ః కూచిపూడి యక్షగాన ప్రయోగ సరణి, కూచిపూడి యక్షగాన సంప్రదాయ సంగీతం, కూచిపూడి యక్షగాన సంప్రదాయక పాత్రలు, కూచిపూడి భాగవతుల కతిపయ సంప్రదాయాలు, కూచిపూడి యక్షగాన ఛందోవైవిధ్యం, కూచిపూడి యక్షగానం చతుర్విధాభినయాలు; కూచిపూడి వ్యష్ఠ నృత్యాంశాలు – లేక ఏకపాత్ర కేళికలు – వీనిలో శబ్దాభినయం, పదాభినయం; అష్టపదులు, తరంగాలు – ఈతరంగాభినయలో కూచిపూడి వారి నాట్య యోగ విద్య, జతి స్వరం, జతికట్టు, కౌత్తం, స్వర పల్లవులు, జావళీలు, కీర్తనలు, శ్లోకాభినయం, తిల్లానాలు – వీనిని కూచిపూడి నాట్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వచించి అభినయించు విధానాన్ని స్థాలీపులాక న్యాయంగా వివరించి కూచిపూడి నాట్య విశిష్టతను విశద పరచుటకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాను. ఈ వ్యష్ఠ నృత్యాంశాల శీర్షికలలో ప్రతి శీర్షికలో ఏఏ అంశాలు ప్రదర్శిస్తారో అనుబంధంలో యిచ్చాను.

కూచిపూడి నాట్య విశిష్టత అనే పరిశోధన విషయం ఒక పి.హెచ్.డి. డిగ్రీకి సమర్పించదగిన పరిశోధన వ్యాసాంశం. ఈ పరిశోధన వ్యాసరచనకు పూర్వరంగం సుమారొక వంద ఉపజీవికా గ్రంథాలను సుమారు అర్ధశతం వ్యాసాలను సేకరించి చదివి ఈ పరిశోధన వ్యాసానికి న్యాయం చేకూర్చుటకు ప్రయత్నించాను. అయినా కాలాభావం, స్థలా భావం రెండూచోటు చేసుకోవటంతో ఇంకా సేకరించిన, చదివిన కొన్ని విషయాలను వ్యాస నిబంధం చేయలేక పోతున్నందువలకు చింతిస్తున్నాను. నాయీ అసహాయతను సహృదయులు అర్థం చేసికొనుటకు అభ్యర్థిస్తున్నాను.


ఏది యేమైనా కూచిపూడి భాగవతులు తమ విశిష్టమైన; చాక్షుష క్రతువు లాంటి తమ నాట్య ప్రయోగాలతో ఏనాటినుండో నేటి వరకు సామాజికులను చైతన్య చకచ్చకితులను గావిస్తున్నారు. వారి నాట్య ప్రయోగాలు సద్యోహృద్యమై, సహృదయ నైవేద్యమై ప్రపంచంలోని రసజ్ఞులను ఆనంద సాగర ఉత్తుంగ తరంగాలలో ఓలలాడిస్తున్నాయి.

-ooo-



జగదభ్యుదయ పరంపరాభివృద్ధిగా అంటూ
కూచిపూడి సంప్రదాయ సూత్రధారుని వేషంలో
భరత కళాప్రపూర్ణ
శ్రీ చింతా కృష్ణమూర్తి


కూచిపూడి


DH.R.K.Sarma...






కూచిపూడి నాట్య విశిష్టత
రచన
డా॥ చింతా రామనాథం,
DH.R.K.Sarma...